ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
23-11-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 293, పేజీలు : 10+4 వెల : 6.50

**268కి పెరిగిన భూకంప మృతులు**

**ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం: 38 మంది మృతి**

5లో

## వేట కొడవళ్లకు రేంజర్ బలి

**గుత్తికోయల దాడిలో ఫారెస్ట్ ఆఫీసర్ శ్రీనివాసరావు మృతి**


ఫారెస్ట్ ఆఫీసర్ చలమల శ్రీనివాసరావు(ఫైల్)

- రక్తసిక్తమైన పోడు పోరు
- హతమారుస్తామని ఆరునెలల క్రితమే హెచ్చరికలు
- ఎఫ్ఆర్ఓపై దాడితో అప్రమత్తమైన పోలీసులు
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ వినీత్, డీఎస్పీ వెంకటేశ్వరబాబు
- పోలీసుల అదుపులో నిందితులు

**చంద్రుగొండ, నవంబరు 22, ప్రభాతవార్త:** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం వలస గొత్తికోయల వేట కొడవళ్ల వేటుకు ఫారెస్టు ఆఫీసర్ చలమల శ్రీనివాసరావు (45) మృతి చెందిన సంఘటన సంచలనం సృష్టించింది. చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామ పంచాయతీ శివారు అటవీ ప్రాంతంలో ఉన్న ఎర్రబోడు గ్రామంలో నివసిస్తున్న ఛత్తీసేగఢ్ రాష్ట్రం నుంచి వలస వచ్చిన గొత్తికోయల అడవిలో నివాస గృహాలు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్లాంటేషన్‌లో గొత్తికోయలు పశువులను మేపుతున్నారన్న సమాచారం మేరకు రోజు మాదిరిగానే విధి నిర్వహణలో పోకలగూడెం పరిధిలో అడవిలో లేబర్ పనులు చేస్తున్న వారిని పరిశీలిస్తున్న రేంజర్‌కు ≫2

### ఆఫీసర్ కుటుంబానికి 50 లక్షలు ఎక్స్‌గ్రేషియా

- కుటుంబ సభ్యునికి ప్రభుత్వ ఉద్యోగం
- అధికార లాంఛనాలతో అంత్యక్రియలు
- దోషులను కఠినంగా శిక్షిస్తాం: సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబరు 22:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో, గుత్తి కోయిల దాడిలో మరణించిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసరావు మరణం పట్ల ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు తీవ్ర దిగ్భ్రాంతిని,విచారాన్ని వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి సిఎం తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. దోషులకు కఠినంగా శిక్షలు పడేలా చట్టపరమైన చర్యలు తీసుకోవా లని డిజిపి మహేందర్‌రెడ్డిని సిఎం ఆదేశించారు. మరణించిన ఎఫ్ఆర్‌వో కుటుంబానికి ≫2

# మంత్రి మల్లారెడ్డిపై ఐటి గురి

**రూ. 4కోట్ల నగదు, బంగారం, కీలక పత్రాలు స్వాధీనం**


మంత్రి మల్లారెడ్డి


మంగళవారం మంత్రి నివాసంలోకి వెళుతున్న ఐటి అధికారులు

- మంత్రి, కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల నివాసాల్లో ఆదాయపన్ను శాఖ సోదాలు
- రంగంలోకి 50 బృందాలు, సిఆర్‌పిఎఫ్ బలగాల భద్రత
- తలుపులు పగులగొట్టే యత్నం, మంత్రి సెల్ ఫోన్ స్వాధీనం
- సోదాలు మరో రెండు రోజులు సాగే అవకాశం

**14 విద్యాసంస్థల ప్రధాన కార్యాలయాల్లో తనిఖీలు.. ఆదాయ వనరులపై ఆరా**



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబరు 22:** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు,బంధువులు,స్నేహితులు, వ్యాపార భాగస్వాముల ఇళ్లు,కార్యాలయాలపై ఆదాయ పన్ను శాఖ మంగళవారంనాడు విస్తృత సోదాలు చేపట్టింది. మొదటి రోజు 15 గంటల పాటు తనిఖీ చేశారు. ఇంకా రెండు రోజుల పాటు ఈ ప్రక్రియ కొనసాగనున్నట్లు సమాచారం. గత పదేళ్లుగా మల్లారెడ్డి కుటుంబం నిర్వహిస్తున్న ఇంజనీరింగ్,వైద్య,డెంటల్,ఇతర రియల్ ఎస్టేట్ వ్యాపారాలకు సంబంధించిన లావాదేవీలను అధికారులు పరిశీలిస్తున్నారు. 50 బృందాలుగా విడిపోయిన ఐటీ అధికారులు ఏక కాలంలో ఈ తెల్లవారు జాము నుంచి తనిఖీలుచేపట్టారు. మల్లారెడ్డి ఆర్థికంగా ధనవంతుడు కావటం, టిఆర్ఎస్‌లో కీలకనేతకూడా కావడంతో ఈదాడులు రాష్ట్రంలో సంచల ≫2

## 71వేలమందికి ఉద్యోగపత్రాలు

**రోజ్‌గార్ మేళాలో అందజేసిన ప్రధాని మోడీ**



**న్యూఢిల్లీ, నవంబరు 22:** దేశంలో డబుల్‌ఇంజన్‌ప్రభుత్వాల్లో ఉపాధి మేళాలు మరింతగా కొనసాగుతాయని, కేంద్రం లోను, రాష్ట్రంలోను ఒకే పార్టీ అధికారంలో ఉంటే భారీ ఎత్తున ఉద్యోగనియామకాలకు మరింత వీలు కలుగుతుం దని ప్రధానిమోడీ అన్నారు. మంగళవారం 71 వేల మంది యువతకు ఉద్యోగ నియామకపత్రాలను ఆయన అందచేసారు. ఇదే తరహా రోజ్‌గార్ మేళాలు ≫2

## జగ్గుస్వామి, తుషార్ కోసం 'లుకవుట్'

**ఫాంహౌస్ కేసులో మరిన్ని కీలక పరిణామాలు**

- గడువు కోరిన సంతోష్, విచారణకు రాని ముగ్గురిపై చర్యలకు హైకోర్టులో సిట్ పిటిషన్
- రామచంద్ర, సింహయాజి, నందకుమార్‌లను మరో వారం కస్టడీ కోరిన సిట్
- గోల్‌మాల్‌తో తనకు సంబంధం లేదన్న శ్రీనివాస్

**హైదరాబాద్, నవంబర్ 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయంగా దుమారం రేపిన మొయినాబాద్ ఫాం హౌస్ కుట్ర కేసులో మంగళవారం నాడు మరిన్ని కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ కేసులో సిట్ పోలీసుల నుంచి నోటీసులు అందుకున్న కర్నాటకకు చెందిన బిజెపి సీనియర్ నాయకుడు బిఎల్ సంతోష్, కేరళకు చెందిన వైద్యుడు జగ్గు స్వామి, తుషార్‌లు రెండవ రోజు విచారణకు కూడా హాజరు కాలేదు. వీరిపై చర్యలు తీసుకునేందుకువీలుగా ఉత్తర్వులు ఇవ్వాలని సిట్ అధికా రులు హైకోర్టును ఆశ్రయించగా దీనిపై విచారణ బుధవారానికి వాయిదా పడింది. మరోవైపు సిట్ విచారణకు హాజరయ్యేందుకు తనకు కొంత గడువు కావాలని సంతోష్ పోలీ సు అధికారులను కోరారు. ఈ మేరకు ఆయనతరపు న్యాయవాది సిట్ అధికారులను మంగళవారం నాడు కలి శారు. ఇంకోవైపు ఈకేసులో అరెస్టయిన రామచంద్ర భారతి, సింహయా జులు, నందకుమార్‌లను మరో వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని సిట్ అధికారులు ఎసిబి కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా దీనిపై విచారణ బు ధవారానికి వాయిదా పడింది. ఈ కేసులో వరుసగా రెండు రోజుల పాటు విచారణకు వచ్చిన న్యాయవాది శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ ఫాం హౌస్ కుట్ర కేసులో తనకు ఎలాంటి సంబంధం లేదని న్యాయవాది శ్రీనివాస్ తెలిపారు.

రాష్ట్రంలో సంచలనం రేపిన టిఆర్ఎస్ ఎంఎల్ఎల కొనుగోలు కేసు వ్యవహారంపై సిట్ విచారణ మరిన్ని రోజుల పాటు కొనసాగే వీలుంది. ఈకేసులో అరెస్టయిన రామచంద్ర భారతి, సింహయాజులు, నంద కుమార్‌లు ఇచ్చిన సమాచారం ఆధారంగా బిజెపి సీనియర్ నాయకుడు బిఎల్ సంతోష్ కేరళకు చెందిన వైద్యుడు జగ్గుస్వామి, తుషార్‌తో పాటు కరీంనగర్‌కు చెందిన న్యాయవాది శ్రీనివాస్‌లకు సిట్ అధికారులు తాఖీదులు జారీ చేయడం తెలిసిందే. వీరిని సోమవారం నాడు విచారణకు రావాలని కోరగా ఇందులో న్యాయవాది శ్రీనివాస్ మాత్రమే విచారణకు వచ్చారు. శ్రీనివాస్‌ను సోమవారం నాడు ఎనిమిది గంటల పాటు విచారించిన సిట్ అధికారులు మంగళ వారం నాడు మరో ఏడు గంటల పాటు విచారించి అనేక అంశాలపై సమాధానాలు రాబట్టారు. ఇందులో ముఖ్యంగా సింహయాజులతో వున్న పరిచయాలు, ఇతర విష యాలపై సిట్ అధికారులు శ్రీనివాస్‌ను ప్రశ్నించినట్లు తెలిసింది. దీంతో పాటు బిజెపి నాయకులతో ఏమైనా పరిచయాలు వున్నాయా...? వుంటే ఎలాంటి పరిచయాలు...? అనే కోణంలో కూడా శ్రీనివాస్‌ను ప్రశ్నించినట్లు సమాచారం. నంద కుమార్‌తో వున్న పరిచ ≫2



కాంగ్రెస్‌కు

## శశిధర్ రెడ్డి రాజీనామా

**రెండు రోజుల్లో బిజెపిలోకి**

**హైదరాబాద్ (తార్నాక) నవంబర్ 22 ప్రభాత వార్త:** కాంగ్రెస్ సీనియర్ నేత మాజీ మంత్రి మర్రి శశిధర్‌రెడ్డి ఆపార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఆయన మంగళ వారం తార్నాకలోని ఆయననివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ తన రాజీనామాకు సంభందించి పూర్తి వివరాలతో సోనియా గాంధీకి లేఖ రాస్తు న్నట్లు చెప్పారు. ఇటీవల తాను బిజెపి అగ్రనా యకుడు అమిత్ షాను కలిసినట్లు చెప్పారు. తాను త్వరలో బిజెపిలోకి వెళ్లుతున్నట్లు స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డి వల్ల పార్టీ పరిస్థితి రోజు రోజుకు దిగజారిపోతుందని అందుకే తాను రాజీనామా చేస్తున్నానని పేర్కొ ≫2

## ధాన్యానికి దిక్కేది?



- కొనుగోళ్లకు రైతులు ఎదురు చూపులు
- సమస్యల్లో కొనుగోలు కేంద్రాలు
- అమ్మేందుకు అన్నదాతలు తంటాలు

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** తెలంగాణలో తాము పండించిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు అన్నదాతలు పడరాని పాట్లు పడుతున్నారు. ఇంటిల్లిపాది కష్టించి పండించిన ధాన్యాన్ని అమ్మేందుకు సైతం కష్టాలు తప్పడం లేదు. మరోపక్క వర్షాలు కురిసే అవకాశం ఉందన్న హెచ్చరికలతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో లారీలు, టార్పాలిన్లు, గోనె సంచుల కొరత, భారీగా తరుగు తీసుకోవడం వంటిపట్టి పీడిస్తున్నాయి. ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ఏర్పాటు చేసిన కేంద్రాలు రైతుల పట్ల ఉదాశీన వైఖరి అవలంబిస్తున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి తగినట్లుగా వాతావరణ సమస్యలు, విధానపరమైన లోపాలు, కనీస సౌకర్యాల కల్పనలో వైఫల్యం వెరసి రైతుల పాలిట శాపాలుగా మారుతున్నాయి. ధాన్యాన్ని తీసుకొచ్చి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు కాయాల్సిన దుర్భర పరిస్థితులు ఎదురవుతున్నాయి. రోజుల తరబడి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కళ్లు కాయలు కాచేలా ఎదురు చూడాల్సి వస్తోందని పలువురు రైతులు వాపోతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొక్కజొన్న, పత్తి, కంది, మినుము, శెనగ తదితర పంటలు ప్రతీ రోజూ వేలాది బస్తాలు చొప్పున రైతులు వివిధ ప్రాంతాల్లోని వ్యవసాయ మార్కెట్లకు తీసుకొచ్చి వాటిని విక్రయిస్తున్నారు. అయితే ధాన్యం కొనుగోలు విషయంలో మాత్రం పరిస్థితి భిన్నంగా తయారైంది. ≫2

**ఆర్టెమిస్ తొలి చిత్రం: జాబిల్లి చాటున నీలి పుడమి**

గంటకు 5,102 మైళ్ల వేగంతో ప్రయాణిస్తున్న ఓరియన్ క్యాప్సూల్ 5లో

## రాష్ట్రంలో గుర్తింపులేని జూ॥ కాలేజీలు 550!

- అయినా సాగుతున్న అడ్మిషన్లు
- ఏవీ చర్యలంటున్న విద్యార్థి సంఘాలు
- 27తో ముగియనున్న ఇంటర్ ప్రవేశాలు

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే 550 ప్రైవేటు జూనియర్ కాలేజీలకు గుర్తింపు లేదు. గుర్తింపు లేకున్నా ఆయా కాలేజీలు ఇంటర్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లు తీసుకున్నాయి. విద్యార్థులకు పాఠాలను సైతం బోధిస్తున్నాయి. వాటిలో కొన్ని కాలేజీలు రెసిడెన్షియల్ విధానంలో క్లాసులను కొనసాగిస్తున్నాయి. రాష్ట్రంలో గుర్తింపు లేకుండా కొనసాగుతున్న ప్రైవేటు జూనియర్ కాలేజీలపై ఇంటర్ బోర్డు అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. విద్యా సంవత్సరం ప్రారంభమై 6 నెలలు కావస్తున్నా ఇప్పటికీ ఎందుకు గుర్తింపు ఇవ్వలేదని.. గుర్తింపులేని కాలేజీల వివరాలను బోర్డు అధికారులు ఎందుకు ప్రకటించడం లేదని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రంలోని ప్రైవేటు జూనియర్ కాలేజీలు ప్రతి ఏడాది కూడా ఇంటర్ బోర్డు అనుబంధ గుర్తింపును తీసుకోవల్సి ఉంటుంది. అందులో భాగంగా ఈ ఏడాది 2022-23 విద్యా సంవత్సరంలో ఇంటర్ బోర్డు గుర్తింపు కోసం 1575 కాలేజీలు దరఖాస్తు చేసుకున్నాయి.



వాటిలో మంగళవారం సాయంత్రం వరకు 1025 కాలేజీలకు మాత్రమే ఇంటర్ బోర్డు గుర్తింపును ఇచ్చినట్టు తన వైబ్‌సైట్‌లో పొందుపర్చింది. మరో 550 కాలేజీ లకు ఇంటర్ బోర్డు ఇప్పటి వరకు గుర్తింపును ఇవ్వలేదు. వీటిలో సుమారు 432 కాలేజీలు మిక్స్‌డ్ అక్యూపెన్సీతో కొనసాగుతున్నాయి. వాటికి ఇంటర్‌బోర్డు గుర్తింపు ఇవ్వలేదు. మరో 118 ప్రైవేటు జూనియర్ కాలేజీలకు వివిధ కారణాలతో ఇంటర్ బోర్డు, ≫2




మంగళవారం న్యూఢిల్లీలో జరిగిన స్టీల్ కాంక్లేవ్‌లో కేంద్రమంత్రి పీయూష్ గోయల్ పాల్గొన్న దృశ్యం

# తుషార్ కోసం 'లుకవుట్'

≫యాలు, వ్యాపార లావాదేవీల గురించి కూడా శ్రీనివాస్‌ను సిట్ అధికా రులు ప్రశ్నించినట్లు తెలిసింది. అవసరం అయితే మరోసారి విచారణకు రావాల్సి వుంటుందని సిట్ అధికారులు శ్రీనివాస్‌ను కోరినట్లు తెలిసింది. శ్రీనివాస్ విచారణ ఇ లావుంటే ఫాం హౌస్ కుట్ర కేసులో విచారణకు హాజరు కాని జగ్గుస్వామి, తుషార్‌ల కోసం సిట్ అధికారులు లుకవుట్ నోటీసులు జారీచేశారు. వీరిద్దరు విదేశాలకు పారిపోయే ఆస్కారం వుందని సమాచారం అందడంతో ఈ లుకవుట్ నోటీసులను అన్ని విమానాశ్రయాలకు, ఓడ రేవులకు జారీ చేశారు. వీరిద్దరికి లుకవుట్ నోటీసులు జారీచేయడంతో పాటు విచారణకు హాజరు కాని జగ్గుస్వామి, తుషార్, సంతోష్‌లపై చర్యలు తీసుకునేందుకు అనుమతించాలని, ఈ విషయంలో స్పష్టమైన ఉత్తర్వులను ఇవ్వాలని సిట్ అధికారులు హైకోర్టులో మంగళవారం పిటిషన్ దాఖలు చేశారు. సిఆర్‌పి 41 (ఎ) నోటీసులకు స్పందించని వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకునే అధికారం దర్యాప్తు సంస్థలకు వుందని సిట్ అధికారులు కోర్టుకు తెలిపారు. దీనిపై విచారణను హైకోర్టు బుధవారానికి వాయిదా వేయడంతో పాటు సిట్ నుంచి తాఖీదులు అం దుకున్న ముగ్గురు నిందితులు వెంటనే విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. ఇదే సమయంలో బిఎల్ సంతోష్‌కు సిట్ అధికారులు ఇచ్చిన నోటీసులను అందజేసిన ట్లు ఢిల్లీ పోలీసులు కూడా హైకోర్టుకు విన్నవించారు. కాగా ఇదేకేసులో సిట్‌విచారణకు హాజరయ్యేందుకు తనకు కొంత గడువు కావాలని బిఎల్ సంతోష్ సిట్ అధి కారులను కోరారు. తాను గుజరాత్ ఎన్నికల ప్రచారంలో వున్నందున ఇప్పటికిప్పుడు విచారణకు రాలేనని ఆయన తెలిపారు. ఇదే విషయమై ఆయన తరపు న్యాయవాది సిట్ అధికారులను కలిసి వివరాలు వెల్లడించారని సమాచారం. కాగా ఫాం హౌస్ కుట్ర కేసులో అరెస్టయిన రామచంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్‌లను మరింతగా విచారించేందుకు మరో వారంరోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని సిట్ అధికారులు ఎసిబి కోర్టులో మంగళవారం పిటిషన్ దాఖలు చేశారు.సిట్ అధికారుల పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ఎసిబి కోర్టు దీనిపై విచారణను బుధవారానికి వాయిదా వేసింది. ఇదే కేసులో నిందితుల తరపున కూడా ఎసిబి కోర్టులో పిటిషన్ దాఖలయ్యింది. సిట్ అధికారులు కోరినట్లు తమ క్లయింట్లను కస్టడీకి ఇవ్వరాదని, అసలు ఈ కేసే బోగస్‌దిగా నిందితుల తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. తమ క్లయింట్లపై నమోదైన కేసును కొట్టివేయాలని రామచంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్‌ల తరపున హైకోర్టులో దాఖలైన పిటిషన్ బుధవారానికి వాయిదా పడింది.

**ముగిసిన శ్రీనివాస్ విచారణ...తనకు ఏ పార్టీతో సంబంధం లేదని వెల్లడి**

ఇదిలావుండగా సిట్ విచారణకు హాజరైన తరువాత మంగళవారం రాత్రి బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ వద్ద మీడియాతో మాట్లాడిన న్యాయవాది శ్రీనివాస్ ఈ కేసుతో తనకు ఎలాంటి సంబంధం లేదని వెల్లడించారు. పీఠాధిపతి సింహయాజులుకు విమాన టికెట్ బుక్ చేసినందుకే తనను విచారణకు పిలిచారని, అంతకు మించి మరో కారణం ఏమీ లేదని ఆయన తెలిపారు. ఫాం హౌస్ కుట్ర కేసుతో తనకు ఎలాంటి సంబంధం లేదని, అసలు తనకు ఏ రాజకీయ పార్టీతోనూ సంబంధాలు లేదని ఆయనచెప్పారు. తాను బిజెపి కార్యకర్తగా కొందరుచెబుతుండడం అవాస్తవమని, తనకు బిజెపితోసహా ఏ రాజకీయ పార్టీతోనూ పరిచయాలు కానీ సంబం ధాలు కానీ లేవని ఆయన తెలిపారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌తో కూడా తనకు పరిచయం లేదని ఆయన చెప్పారు.

# మల్లారెడ్డిపై ఐటి గురి

≫నంగా మారాయి. మంత్రి మల్లారెడ్డికి చెందిన ఇళ్లు,కార్యాలయాలపై ఆదాయ పన్ను శాఖ అధికారులు ఈ ఉదయం నుంచి సోదాలు చేపట్టారు. ఆయనతో పాటు ఇద్దరు కుమారులు, సోదరుడు, అల్లుడు, ఆయన వియ్యంకుడు, స్నేహితులు, మల్లారెడ్డితో పాటు కలిసి వ్యాపారాలు సాగిస్తున్న వారందరి ఇళ్లు,కార్యాలయాలపై ఏక కాలంలో ఈ సోదాలు చేపట్టారు. 50 బృందాలుగా విడిపోయిన ఐటి అధికారులు మంత్రి కుమారులు మహేందర్‌రెడ్డి, భద్రారెడ్డి, అల్లుడు మర్రి రాజశేఖర్‌రెడ్డి,వియ్యంకుడు మర్రి లక్ష్మారెడ్డి నివాసంతో పాటు బోయినపల్లి ప్రాంతంలోని మంత్రి సోదరుడు గోపాల్‌రెడ్డి ఇంట్లో ఐటీ సోదాలు చేపట్టింది. మేడ్చల్ జిల్లా గుండ్లపోచంపల్లిలోని మల్లారెడ్డి పెద్దకుమారుడు మహేందర్‌రెడ్డి నివాసం, కొంపల్లిలోని చిన్న కుమారుడు భద్రారెడ్డి నివాసంలో సోదాలు కొనసాగాయి.

మైసమ్మగూడలోని మల్లారెడ్డి యూనివర్సిటీతో పాటు కండ్లకోయలోని సిఎంఆర్ ఇంజనీరింగ్ కాలేజీలోనూ అధికారులు సోదాలు జరిపారు. సూరారంలోని మల్లారెడ్డి ఆసుపత్రి, నారాయణ ఆసుపత్రి, మల్లారెడ్డి మెడికల్ కాలేజీ,మల్లారెడ్డి డెంటల్ కాలేజీలో దస్త్రాలు,కంప్యూటర్లు పరిశీలించారు. మల్లారెడ్డి విశ్వవిద్యాలయానికి పెద్ద కుమారుడు మహేందర్‌రెడ్డి డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. మల్లారెడ్డి మెడికల్,డెంటల్ కాలేజీలతో పాటు ఆసుపత్రులకు మల్లారెడ్డి చిన్న కుమారుడు భద్రారెడ్డి డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు.

మల్లారెడ్డికి చెందిన సంస్థల డైరెక్టర్లు,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ల ఇళ్లలోనూ మంగళవారంనాడు ఐటీ సోదాలు జరిగాయి. 14 విద్యాసంస్థల ప్రధాన కార్యాలయాల్లో ఐటీ తనిఖీల్లో లభించిన కీలక పత్రాలు స్వాధీనం చేసుకుని వాటిని విశ్లేషిస్తున్నారు.

దాదాపుగా 50 చోట్ల సాగుతున్న ఈ తనిఖీల్లో దస్త్రాలన్నింటినీ పరిశీలించారు. మంత్రి,ఆయన కుటుంబ సభ్యులకు సంబంధించిన ఆస్తులు, ఆదాయ వనరులు, పన్ను చెల్లింపులకు సంబంధించిన వివరాలను తీసుకున్నారు. ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయన్న అభియోగాలతో పాటు పన్ను చెల్లింపుల్లో తేడాలు ఉన్నట్టు తమ దృష్టికి రావటంతో ఈ సోదాలు చేస్తున్నట్లు ఆదాయపు పన్ను శాఖ వర్గాలు చెబుతున్నాయి. పది సంవత్సరాల ఐటీ రిటర్న్లు చెల్లింపుల గురించి అధికారులు ఆరా తీస్తున్నారని సమాచారం. సోదాల నేపథ్యంలో మంత్రి ఆయన కుటుంబ సభ్యులు,బంధువుల ఇళ్లు,కార్యాలయాల వద్ద కేంద్ర బలగాలు సిఆర్‌పిఎఫ్ పటిష్ట భద్రతను ఏర్పాటు చేసింది.

ఇతరులను ఎవ్వరినీ సోదాలు జరుగుతున్న ప్రాంతాలకు అనుమతించటం లేదు. మల్లారెడ్డి కాలేజీలకు సంబంధించి ఆర్థిక లావాదేవీలు క్రాంతి బ్యాంక్ ద్వారా జరిగేవని, వాటి వివరాలను సైతం రాబట్టాలని ఛైర్మన్ రాజేశ్వర్‌రావు ఇంట్లో కూడా ఐటీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. సుచిత్రలోని బీమా ఫ్రైడ్ అర్బన్ లైఫ్ అపార్ట్‌మెంట్‌లో మల్లారెడ్డి సమీప బంధువు త్రిసూల్‌రెడ్డి ఇంట్లో ఐటీ సోదాలు నిర్వహించారు. కొంపల్లిలోని బొబ్బిలి ఎంపైర్ అపార్మెంట్స్ నివాసం ఉంటున్న సంతోష్‌రెడ్డి మల్లారెడ్డికి అత్యంత సన్నిహితుడిగా పేరుంది. ఆయన నివాసంలో సైతం ఐటీ సోదాలు చేపట్టారు.

ఉదయం 6 గంటల నుంచి ఐటీ అధికారులు ఇంట్లోకి వెళ్లేందుకు ప్రయత్నించగా, మధ్యాహ్నం తలుపులను పగలగొట్టే ప్రయత్నం చేయడంతో సంతోష్‌రెడ్డి కుటుంబ సభ్యులు ఇంటి తలుపులు తెరిచారు. తర్వాత అధికారులు సోదాలు ప్రారంభించారు.

**మల్లారెడ్డి నివాసం వద్ద టిఆర్‌ఎస్ కార్యకర్తల ఆందోళన,కార్యకర్తలకు అభివాదం చేసిన మంత్రి**

మల్లారెడ్డికి చెందిన సంస్థల డైరెక్టర్లు,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ల ఇళ్లలోనూ ఐటీ సోదాలు జరిగాయి. ఇప్పటి వరకు తనిఖీల్లో నాలుగు కోట్ల నగదు, బంగారం, కీలకపత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. మంత్రి సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.

స్వాధీనం చేసుకున్న కీలకపత్రాలను విశ్లేస్తున్నారు. పది సంవత్సరాల ఐటీ రిటర్న్లు చెల్లింపుల గురించి అధికారులు ఆరా తీస్తున్నట్లు సమాచారం. సోదాల నేపథ్యంలో మంత్రి ఆయన కుటుంబ సభ్యులు, బంధువుల ఇళ్లు,కార్యాలయాల వద్ద కేంద్ర బలగాలతో భద్రతను ఏర్పాటు చేశారు. ఇతరుల సోదాలు జరుగుతున్న ప్రాంతాలకు అనుమతించటం లేదు.

మరోవైపు ఐటీ సోదాల విషయం తెలుసుకున్న టిఆర్‌ఎస్ కార్యకర్తలు మంత్రి మల్లారెడ్డి ఇంటి వద్దకు భారీగా చేరుకున్నారు. ఐటీ సోదాలను వ్యతిరేకిస్తూ,బిజెపికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మరోవైపు ఐటీ అధికారులు తనిఖీలు జరుగుతుండగా ఇంట్లో నుంచి బయటకు వచ్చిన మంత్రి మల్లారెడ్డి అభిమానులకు,మీడియాకు అభివాదం చేసి వెళ్లిపోయారు.



మంగళవారం కాంబోడియాలో ఆస్ట్రేలియా రక్షణ మంత్రి రిచర్డ్ మార్లెస్‌తో భేటీ అయిన భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్

# రేంజర్ బలి

≫ బెండాలపాడు పరిధిలో వాచర్ భూక్యా రాములు పాలనంటేషన్‌లో పశువులు మేపుతున్నారన్న విషయాన్ని తెలిపాడు. దీంతో ఎఫ్‌ఆర్‌వో శ్రీనివాసరావు సెక్షన్ ఆఫీసర్ రామారావుతో బైక్‌పై వెళ్లి బెండాలపాడు ప్లాంటేషన్‌కు చేరుకున్నారు., వెంటనే పశువులను వెళ్లగొట్టాలని చెప్పడంతో వాచర్ రాములు సెక్షన్ ఆఫీసర్ రామారావులు పశువులను బయటికి తోలుతున్న క్రమంలో శ్రీనివాసరావు పశువులను చిత్రీకరిస్తున్న క్రమంలో అక్కడే ఉన్న ఇద్దరు గొత్తికోయలు వీడియోలు తీస్తున్నారంటూ శ్రీనివాసరావుపై కర్రతో దాడి చేయగా కిందపడ్డ శ్రీనివాసరావుపై వేటకొడవలితో విచక్షణా రహితంగా నరకడంతో ముఖంపై నుదుటిపై మెడ తెగడంతో అక్కడే శ్రీనివాసరావు కుప్పకూలిపోయాడు. ఆయన వెంట వెళ్లిన సెక్షన్ ఆఫీసర్ రామారావు అక్కడ నుంచి ప్రాణభయంతో పారిపోయి జరిగిన సంఘటనను పోలీసులకు అటు ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన ఘటనా స్థలానికి అధికారులు చేరుకున్నారు. రక్తపు మడుగులో కొన ఊపిరితో ఉన్న శ్రీనివాసరావును స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్న క్రమంలో డీఎస్పీ వెంకటేశ్వరబాబు, సీఐ వసంతకుమార్,స్థానిక ఎస్సై విజయలక్ష్మీ, శ్రీనివాసరావుపై దాడి వివరాలు తెలుసుకొని వెంటనే ఘటన జరిగిన ప్రదేశానికి చేరుకున్నారు. ఇదిలా ఉండగా శ్రీనివాసరావుకు మెరుగైన వైద్యం కోసం అంబులెన్సులో ఖమ్మం తరలించగా పరీక్షించిన వైద్యులు శ్రీనివాసరావు మృతి చెందినట్లు చెప్పారు. మండలంలో జరిగిన ఘటనపై జిల్లా ఎస్పీ వినీత్ చంద్రుగొండ చేరుకొని హత్య జరిగిన వివరాలు తెలుసుకొని ఎస్పీ వినీత్ కూడా ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.

# రాజీనామా

≫ నన్నారు. ఆయన నాయకత్వంలో పార్టీ అస్తిత్వం కోల్పోయిందన్నారు. టీఆర్‌ఎస్ ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను కాంగ్రెస్ ఎండగట్టడంలో పూర్తిగా విఫల మైందని, ప్రతి పక్ష పాత్ర పోషించడంలో ఆ పార్టీ పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. తెలంగాణ ప్రజల కోసం పనిచేయడంలో పార్టీ పూర్తిగా విఫలమైందన్నారు. టీఆర్‌ఎస్ కాంగ్రెస్ మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నట్లు ఉందని ఎద్దేవ చేశారు. పార్టీలో హోంగార్డుగా ఉండలేక బయటకు వెళ్లుతున్నానని చెప్పారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పిసిసి అధ్యక్షుడుగా ఉన్నప్పుడు ప్రతి ఎన్నికల్లో ఓడిపోతూవచ్చామని అయినా ఆయనను ఆరేళ్లపాటు కొనసాగించారన్నారు. పార్టీ కోసం కష్టపడే వారిని పట్టించుకోక పోవడం వల్లే తాను బయటకు వెళ్లాల్సి వస్తుందన్నారు. మునుగోడు, హుజురాబాద్,దుబ్బాక అన్ని ఎన్నికల్లోను కాంగ్రెస్ ఓడిపోతూవస్తుంద న్నారు. టిఆర్‌ఎస్‌ను ఎదుర్కొనే పరిస్థితిలో కాంగ్రెస్ లేదని టిఆర్‌ఎస్‌కు ప్రత్యామ్నాయం బిజెపియే అన్నారు. ఈ నెల 25లేదా 26వ తేదీలో బిజెపిలో చేరుతున్నట్లు చెప్పారు.

## వారం - వర్జ్యం

23-11-2022 బుధవారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, కార్తిక మాసం, కృష్ణ పక్షం, కార్తి అనూరాధ

అమావాస్య తె.04-26; విశాఖ రా.10-00

వర్జ్యం రా.01-50 ల 03-22

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

# ధాన్యానికి దిక్కేది?

≫ధాన్యం అమ్ముకోవాలంటే రోజుల తరబడి ఎదురు చూడాల్సిందేనని పలువురు ఆరోపిస్తున్నారు. లారీలు, గోనె సంచులు, టార్పాలిన్ల కొరతతో రోజుల తరబడి ధాన్యాం కొనుగోళ్ల ఆలస్యం కావడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లారీలు, గోనె సంచులు, టార్పాలిన్ల కొరత ఉన్నట్లయితే వాటిని రైతులకు చెప్పకుండా ధాన్యంలో తేమ శాతం ఎక్కువగా ఉందని వాటిని ఎండలో ఆరబోసి తీసుకురావాలని చెప్పి పంపించేస్తున్నట్లు రైతులు చెబుతున్నారు. తూకం వేసినా లారీలో లోడింగ్ చేసి రైస్ మిల్లులకు ధాన్యం సరఫరా అయ్యేంత వరకూ రైతులు వాటి వెంట ఉండాలని, అక్కడ మరోసారి తూకం వేశాకే రశీదు ఇస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో రోడ్ల మీద, కల్లాలోనూ, మార్కెట్ల వద్ద ఉన్న ధాన్యం తడిసి పోయే ప్రమాదం ఉందంటున్నారు. ఈనేపథ్యంలో రైతులు ధాన్యాన్నిఅమ్ముకోవడం తలకు మించిన భారంగా పరిణమించింది.

# 71వేలమందికి ఉద్యోగపత్రాలు

≫ఎన్‌డిఎ పాలిత రాష్ట్రాల్లోను, కేంద్ర పాలితప్రాంతాల్లో ఒకపర్యాయం నిర్వహించామని, నిరుద్యోగ యువతకు ఎంతో మేలు కలుగుతున్నదన్నారు. డబుల్ ఇంజన్‌ప్రభుత్వం నినాదం బిజెపికి అనేక అసెంబ్లీ ఎన్నికల్లో ఒక నినాదంగా మారింది. ఇటీవలే ముగిసిన హిమాచల్‌ప్రదేశ్‌లోను, ప్రస్తుతం కొనసాగుతున్న గుజరాత్‌లోకూడా డబుల్‌ఇంజన్‌నినాదం ఎక్కువ మారుమోగింది. విడియోకాన్ఫరెన్సింగ్‌ద్వారా 71,056 మందికి నియామకపత్రాలు అందచేసారు. దేశవ్యాప్తంగా మొత్తం 45 ప్రాంతాల్లో నియామకపత్రాలను అందచేస్తున్నట్లుప్రధానిమోడీ వివరించారు. గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్‌లలో ఎన్నికలున్నందున ఆరాష్ట్రాలు మినహా ఇతరప్రాంతాల్లో నియామకపత్రాలు అందచేసామన్నారు. గడచిన నెలరోజుల్లోనే మహారాష్ట్ర, గుజరాత్‌లలో వేలాదిగా నియమాకపత్రాలు అందచేసాయి కొన్నిరోజులముందు ఉత్తరప్రదేశ్‌ప్రభుత్వ కూండా అనేకమంది యువతకు నియామకపత్రాలు అందచేసింది. జమ్ముకాశ్మీర్, లడక్, అండమాన్‌నికోబార్‌దీవులు, లక్షద్వీప్, దాద్రానాగర్‌హవేలి, డామన్ డయ్యూ, చండీఘర్ వంటిప్రాంతాల్లోకూడా రోజ్‌గార్ మేళాలు నిర్వహించి వారికి నియామకపత్రాలు అందించామని ప్రధానిమోడీ తెలిపారు. 24,28 తేదీల్లో గోవా త్రిపుర రాష్ట్రాల్లోను రోజ్‌గార్‌మేళాలునిర్వహిస్తారనిఅన్నారు. దేశానికిబలం యువతేనని వారి ప్రతిభను వినియోగించుకునేందుకు, జాతినిర్మాణంలో యువతపాత్రను పెంచేందుకు ప్రభుత్వం నిరంతరం కృషిచేస్తుంద న్నారు.

# జూ॥ కాలేజీలు 550!

≫జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారులు(డీఐఈవో) గుర్తింపును పెండింగ్‌లో పెట్టారు. రాష్ట్రంలో 405 ప్రభుత్వ జూనియర్ కాలేజీలు గుర్తింపుకు దరఖాస్తు చేసుకోగా 405 కాలేజీలకు ఇంటర్ బోర్డు గుర్తింపును ఇచ్చింది. గవర్నమెంట్ సెక్టార్‌లో దాదాపు 1200 కాలేజీలు గుర్తింపు కోసం దరఖాస్తు చేసుకోగా.. వాటిన్నింటికీ కూడా ఇంటర్ బోర్డు గుర్తింపును ఇచ్చింది. రాష్ట్రంలోని గుర్తింపులేని ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో సుమారు లక్ష మందికిపైగా విద్యార్థులు ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నారు.

అడ్మిషన్లు తీసుకున్నప్పటికీ ఆయా కాలేజీలకు గుర్తింపు లేకపోవడంతో వాటిల్లో చేరిన విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. అయితే రాష్ట్రంలో గుర్తింపు కోసం ఇంటర్ బోర్డుకు దరఖాస్తు చేసుకున్న కాలేజీలకు చివరి నిమిషంలో గుర్తింపును ఇస్తున్న వైనం గత 4, 5 సంవత్సరాలుగా కొనసాగుతోంది. ఈ ఏడాది ఇంటర్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం బోర్డు అధికారులు పలు దఫాలుగా అవకాశం కల్పించారు. చివరి అవకాశంగా ఈ నెల 21 నుంచి 27 వరకు చివరి అవకాశం కల్పిస్తున్నట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ ప్రకటించారు. ఇదే చివరి అవకాశమని ప్రకటనలో స్పష్టం చేశారు. అయితే ఇప్పటి వరకు ఇంటర్ బోర్డు గుర్తింపు ఇవ్వని కాలేజీలకు ఎప్పటి వరకు గుర్తింపును ఇస్తారని బోర్డు ఉన్నతాధికారిని వార్త ప్రతినిధి సంప్రదించగా అందుకు ఉన్నతాధికారి స్పందించలేదు. ఇప్పటికే విద్యా సంవత్సరం ప్రారంభమై 6 నెలలు కావస్తుండటం.. అలాగే గుర్తింపురాని కాలేజీల్లో చదివే విద్యార్థులను ప్రైవేటుగా రాపిస్తారనే ప్రచారం జరుగుతుండటంతో.. ఆయా కాలేజీల్లో చేరిన విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

# 50 లక్షలు ఎక్స్‌గ్రేషియా

≫50లక్షల ఎక్స్‌గ్రేషియాను సిఎం ప్రకటించారు. దాడిలో మరణించిన శ్రీనివాసరావు డ్యూటీలో ఉంటే ఏ విధంగానైతే నిబంధనల ప్రకారం జీతభత్యాలు అందుతాయో అవే నిబంధనల ప్రకారం ఆయన కుటుంబానికి పూర్తి వేతనాన్ని అందించాలని, రిటైర్‌మెంట్ వయస్సు వరకు వారి కుటుంబ సభ్యులకు ఈ వేతనం అందచేసేలా చర్యలు తీసుకోవాలని సిఎం అధికారులను ఆదేశించారు. కారుణ్య నియామకం కింద కుటుంబ సభ్యుల్లో అర్హులైన వారికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని సిఎం ఆదేశించారు. ఎఫ్‌ఆర్‌వో పార్థీవ దేహానికి ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని,ఇందుకు సంబందించిన ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్‌ను సిఎం ఆదేశించారు. అటవీశాఖ మంత్రి అల్లోల్ల ఇంద్రకరణ్‌రెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌లు ఎఫ్‌ఆర్‌వో అంత్యక్రియల్లో పాల్గొని సంబంధిత ఏర్పాట్లు దగ్గరుండి చూసుకోవాలని సిఎం కెసిఆర్ ఆదేశించారు. విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై దాడులను ఏమాత్రం సహించబోమని సిఎం స్పష్టం చేశారు. దోషులను కఠినంగా శిక్షిస్తామన్నారు. ప్రభుత్వోద్యోగులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎలాంటి జంకు లేకుండా తమ విధిని నిర్తర్వించాలని, ఈ సందర్భంగా సిఎం కెసిఆర్ భరోసా ఇచ్చారు.

## వార్తాఫలం

**మేషం:** సామాన్యంగా ఉంటుంది. స్త్రీలకు స్థిరాస్తులు కలిసి వస్తాయి.

**వృషభం:** సంతానాభివృద్ధి బాగుంటుంది. శుభ వార్తలు వింటారు. వాహన యోగం.

**మిథునం:** తాహతుకు మించిన రుణాలు చేస్తారు. వ్యాపారులకు సామాన్యం.

**కర్కాటకం:** శుభ కార్యాలకు హాజరవుతారు. కుటుంబ బాధ్యతలు అధికం.

**సింహం:** ధార్మిక చింతన అలవడుతుంది. ధర్మ రక్షణకై పాటు పడతారు.

**కన్య:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. ఆకస్మిక ధన యోగం.

**తుల:** వివాదాలు సమసిపోతాయి. స్థిరాస్తి కొనాలన్న ఆలోచన ఫలిస్తుంది.

**వృశ్చికం:** శత్రువులు మిత్రులవుతారు. చిరకాల కోరిక తీరుతుంది. గృహ యోగం.


**ధనుస్సు:** ఉత్సాహంగా గడుస్తుంది. సన్నిహితుల సహకారం లభిస్తుంది.

**మకరం:** సాహితీ సభల్లో పాల్గొంటారు. భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**కుంభం:** కుటుంబంలో మనస్పర్థలు. ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి.

**మీనం:** ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది. హోల్ సేల్ వ్యాపారులకు లాభం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 64.36 కోట్లు

మరణాలు-66.28 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 294

మరణాలు - 5

**తెలంగాణలో**

తాజా కేసులు- 14

మృతులు -0

**SINGAM KUIL GREEN TUESDAY**
DrawDate on:22/11/22

DAY - SINGAM SERIES Dr No:162
1st Prize Rs.100000/- 524393
2nd Prize Rs.7000/- 93165
3rd Prize Rs.3500/-
05900 17317 17686 27629 37410
42365 63393 67253 75701 76637
4th Prize Rs.200/-
1396 1666 2877 5994 6036 6455 7441
7783 8804 9546
5th Prize Rs.100/-
1537 2078 2735 4764 5314 6540 8246
8892 9342 9882
6th Prize Rs.50/-
0074 1778 3176 4881 6028 7397 9401
0125 1893 3178 4919 6109 7502 9443
0257 2209 3256 5156 6190 7824 9459
0271 2445 3262 5207 6340 7955 9527
0378 2496 3267 5429 6369 8240 9652
0389 2534 3412 5436 6462 8264 9675
0951 2649 3750 5511 6463 8350 9716
1091 2831 3792 5560 6651 8418 9777
1221 2905 3866 5651 6865 8581 9789
1249 2960 3868 5743 7198 8662 9805
1290 2965 4279 5790 7241 8769
1382 3026 4374 5873 7308 8807
1386 3081 4458 5882 7373 8989
1400 3112 4472 5895 7377 9072
1530 3134 4514 5966 7388 9303

DAY - KUIL SERIES Dr No:162
1st Prize Rs.100000/- 178728
2nd Prize Rs.7000/- 10203
3rd Prize Rs.3500/-
09461 14690 26738 38173 44249
44685 56551 66099 73938 95896
4th Prize Rs.200/-
0041 0227 0394 3690 3914 5087 6743
6874 7280 8857
5th Prize Rs.100/-
0214 1906 2527 5202 5998 8394 8429
9171 9873 9982
6th Prize Rs.50/-
0126 1556 2974 4651 5952 7565 8727
0146 1674 3223 4665 6082 7677 8818
0147 1694 3240 4679 6243 7735 8842
0179 1724 3545 5016 6380 7761 9042
0786 1751 3663 5056 6554 7880 9175
0792 1938 3726 5283 6849 7923 9567
1005 1946 3749 5322 6853 7985 9576
1044 1960 3883 5543 6888 8106 9721
1089 2004 4093 5560 6904 8227 9854
1095 2036 4477 5561 7175 8253 9954
1138 2130 4512 5576 7339 8278
1166 2246 4545 5626 7381 8408
1349 2432 4575 5721 7396 8480
1483 2497 4580 5759 7479 8630
1533 2959 4586 5777 7489 8651

**ROSA DEER SUPER TUESDAY**
DrawDate on:22/11/22

DAY - ROSA SERIES Dr No:162
1st Prize Rs.100000/- 656461
2nd Prize Rs.7000/- 45301
3rd Prize Rs.3500/-
05681 11689 19372 28814 52068
67494 68353 86454 89379 99969
4th Prize Rs.200/-
3195 4499 4895 5006 5187 5446 5856
8440 8538 9072
5th Prize Rs.100/-
0200 0598 0844 1132 1871 5501 5906
6572 8509 9509
6th Prize Rs.50/-
0074 2432 3249 5084 6188 8100 9485
0116 2487 3408 5147 6243 8140 9563
0241 2559 3483 5309 6397 8182 9589
0267 2588 3629 5339 6637 8203 9678
0371 2606 3638 5390 6643 8306 9721
0662 2621 3688 5493 6651 8508 9817
0699 2850 3865 5516 6693 8686 9821
0781 2855 4083 5598 7187 8747 9868
1370 2898 4111 5615 7267 8894 9926
1668 2917 4208 5628 7500 9190 9962
1952 2922 4294 5802 7518 9297
2172 2989 4305 5920 7633 9310
2263 3008 4375 6027 7989 9394
2335 3124 4610 6112 8004 9421
2431 3217 4770 6126 8085 9452

DAY - DEER SERIES Dr No:162
1st Prize Rs.100000/- 734629
2nd Prize Rs.7000/- 92176
3rd Prize Rs.3500/-
01775 03238 13413 31180 41441
68517 69219 74014 87547 91264
4th Prize Rs.200/-
0064 0831 1055 2404 3492 5253 7061
8640 9781 9816
5th Prize Rs.100/-
0592 1502 3285 4067 4966 6030 6299
8003 8065 8575
6th Prize Rs.50/-
0029 1745 3158 4100 5546 7362 8945
0201 1900 3246 4186 5869 7528 9007
0332 1902 3249 4239 5942 7570 9018
0415 1918 3254 4242 6069 7662 9080
0447 1967 3283 4377 6164 7668 9214
0643 1997 3312 4392 6410 7692 9268
0785 2380 3395 4403 6621 7738 9318
0858 2596 3536 4479 6690 7910 9473
0885 2738 3556 4543 6711 8064 9921
0929 2801 3591 4751 6754 8079 9950
0945 2815 3643 4924 6835 8173
1420 2826 3849 4952 6979 8520
1532 2863 3863 5165 7151 8716
1562 3117 3908 5359 7212 8829
1601 3148 4035 5545 7356 8841

**THANGAM VAIRAM CHANCE TUESDAY**
DrawDate on:22/11/22

DAY - THANGAM SERIES Dr No:162
1st Prize Rs.100000/- 278945
2nd Prize Rs.7000/- 62130
3rd Prize Rs.3500/-
08453 14196 21263 29143 59557
59798 62183 74503 85675 95080
4th Prize Rs.200/-
0206 0997 3895 5755 5881 5955 8614
8742 8845 9963
5th Prize Rs.100/-
0227 1955 2147 2613 3283 3508 5034
5044 5330 5959
6th Prize Rs.50/-
0195 1715 3056 4234 5773 7152 8935
0248 2102 3070 4273 5836 7261 9153
0271 2286 3115 4382 5847 7345 9181
0495 2323 3142 4439 5854 7710 9324
0584 2354 3165 4567 5933 7773 9351
0607 2419 3196 4637 5989 7799 9546
0649 2484 3255 4663 6118 7824 9565
0668 2584 3320 4672 6192 7861 9633
0700 2604 3417 4989 6270 8063 9692
0747 2693 3676 5240 6327 8162 9978
0976 2718 3700 5280 6450 8189
1130 2744 3782 5348 6498 8482
1279 2765 3827 5381 6647 8564
1500 2983 4092 5562 6820 8720
1673 3054 4124 5740 7054 8814

DAY - VAIRAM SERIES Dr No:21
1st Prize Rs.50000/- 167526
2nd Prize Rs.7000/- 15675
3rd Prize Rs.3500/-
12007 33269 34479 45484 52724
62958 70237 81323 86376 99667
4th Prize Rs.200/-
0240 1529 2177 3662 3925 7237 7629
7732 9213 9307
5th Prize Rs.100/-
0775 4342 4520 4554 4655 4668 5476
6015 8004 9008
6th Prize Rs.50/-
0073 1641 2770 4169 6029 7100 9021
0097 1657 2784 4353 6070 7384 9079
0099 1765 2916 4449 6183 7607 9188
0136 2059 2923 4494 6215 7679 9448
0197 2137 2940 4733 6240 7797 9632
0355 2230 2972 4871 6274 7878 9635
0551 2275 3206 4899 6352 7888 9654
0628 2426 3429 4974 6358 8245 9771
0668 2525 3626 5071 6439 8261 9923
0881 2537 3641 5087 6444 8265 9933
1056 2594 3766 5138 6666 8267
1065 2596 3798 5403 6823 8540
1327 2614 3802 5460 6926 8810
1612 2637 3979 5624 7063 8881
1619 2681 4013 5631 7091 9011

**NALLANERAM MANI CHANCE TUESDAY**
DrawDate on:22/11/22

DAY - NALLANERAM SERIES Dr No:162
1st Prize Rs.50000/- 196583
2nd Prize Rs.7000/- 41346
3rd Prize Rs.3500/-
04506 10847 15309 17529 25783
29625 30275 43873 74128 95652
4th Prize Rs.200/-
0490 2547 3718 4159 5000 5960 6698
6784 7825 8411
5th Prize Rs.100/-
0949 1535 1818 1994 2174 2322 7600
9269 9383 9936
6th Prize Rs.50/-
0117 1787 2870 4362 5514 7353 9092
0217 1859 2925 4400 6171 7457 9109
0263 1864 3025 4615 6244 7807 9146
0299 1975 3201 4946 6326 7860 9366
0364 2018 3213 4959 6562 7950 9389
0444 2147 3349 5009 6572 7982 9727
0625 2273 3385 5147 6575 8040 9732
0728 2276 3497 5148 6585 8089 9831
0877 2388 3691 5196 6618 8506 9904
0885 2447 3769 5216 6865 8640 9948
0922 2488 3815 5244 6912 8804
1148 2587 3816 5253 6984 8827
1561 2619 4026 5304 6997 8865
1620 2718 4199 5417 7216 9034
1704 2771 4338 5475 7320 9078

DAY - MANI SERIES Dr No:21
1st Prize Rs.50000/- 588413
2nd Prize Rs.7000/- 41521
3rd Prize Rs.3500/-
04433 09746 10297 11231 27379
38541 43330 49438 73868 91752
4th Prize Rs.200/-
0325 1075 3015 3061 3202 5154 6457
7430 7690 9053
5th Prize Rs.100/-
1450 1581 2399 3036 4121 4946 5758
5776 7555 8198
6th Prize Rs.50/-
0074 1355 2735 4001 5720 7260 8954
0111 1387 2787 4159 5722 7305 9168
0183 1461 2901 4293 5797 7458 9394
0241 1503 3048 4420 5833 7561 9494
0282 1603 3165 4462 6328 7759 9540
0295 1927 3203 4510 6447 7891 9585
0383 2031 3377 4836 6519 7970 9691
0408 2072 3419 4930 6523 8019 9727
0507 2131 3441 5164 6530 8124 9737
0554 2290 3442 5211 6591 8321 9989
0589 2345 3470 5390 6619 8567
0789 2413 3607 5424 6627 8607
0841 2517 3814 5524 6641 8721
0995 2532 3849 5569 7082 8838
1004 2581 3898 5665 7184 8923

**KUMARAN VISHNU MOON TUESDAY**
DrawDate on:22/11/22

DAY - KUMARAN SERIES Dr No:162
1st Prize Rs.50000/- 823323
2nd Prize Rs.7000/- 33196
3rd Prize Rs.3500/-
05105 12210 25736 33540 55682
72906 80417 80828 81244 92583
4th Prize Rs.200/-
0387 2356 3018 3437 3895 4340 5746
5846 8148 9506
5th Prize Rs.100/-
0477 1002 1796 2450 3106 3336 4538
8888 8889 9487
6th Prize Rs.50/-
0141 1299 2494 4179 5286 7017 8672
0215 1374 2504 4376 5354 7055 8757
0221 1402 2526 4407 5616 7099 8821
0429 1463 2587 4495 5621 7213 8898
0479 1602 2911 4594 5864 7359 8961
0515 1801 3192 4675 6007 7392 9460
0598 1934 3266 4843 6073 7418 9497
0601 1980 3664 4863 6103 7468 9534
0620 1999 3678 4889 6219 7567 9542
0645 2080 3724 4918 6223 7724 9768
0696 2221 3767 4932 6289 7732
0974 2228 3794 5108 6387 7793
0981 2298 4125 5111 6585 7922
0989 2361 4126 5216 6625 8381
1005 2406 4141 5277 6789 8489

DAY - VISHNU SERIES Dr No:162
1st Prize Rs.50000/- 536757
2nd Prize Rs.7000/- 32536
3rd Prize Rs.3500/-
02603 27066 39335 47574 48066
52259 59600 71014 87621 90779
4th Prize Rs.200/-
1438 2820 3802 4155 4415 4828 5706
6465 7832 9350
5th Prize Rs.100/-
2153 4378 4519 4768 4930 4953 6005
6174 7646 9836
6th Prize Rs.50/-
0154 1689 3294 5073 6784 7775 9498
0159 1742 3429 5400 6814 7959 9589
0302 2245 3683 5421 6817 8180 9605
0375 2284 3850 5590 6922 8186 9669
0519 2328 3860 5844 6948 8224 9673
0659 2351 4041 5950 7016 8273 9690
0737 2440 4215 5958 7129 8478 9724
0849 2473 4228 6065 7159 8598 9753
0941 2479 4382 6125 7226 8603 9905
0972 2517 4409 6192 7286 8638 9989
1097 2622 4654 6423 7482 8714
1294 2790 4694 6624 7527 8893
1322 2806 4787 6630 7537 8898
1597 3174 4847 6674 7605 8987
1662 3217 5018 6780 7668 9238

**SWARNALAXMI LION CORAL TUESDAY**
DrawDate on:22/11/22

SWARNALAXMI SERIES Dr No:162
1st Prize Rs.50000/- 929528
2nd Prize Rs.7000/- 75339
3rd Prize Rs.3500/-
18506 29218 29725 31443 42104
53332 64838 75612 86909 97706
4th Prize Rs.200/-
0142 1292 1694 2583 5543 6353 7604
7698 8022 8991
5th Prize Rs.100/-
0854 1018 1259 1307 1745 3109 4738
6987 8465 9045
6th Prize Rs.50/-
0028 1460 2725 3838 5186 6929 8968
0176 1505 2758 4197 5362 7356 9089
0208 1602 2788 4252 5417 7484 9177
0229 1614 2803 4511 5432 7600 9192
0325 1675 2874 4599 5539 7608 9386
0532 1718 2963 4796 5544 7662 9430
0680 1786 3067 4891 5588 7774 9597
0785 1813 3076 4920 5902 8040 9755
0805 2035 3083 4928 6167 8119 9797
0882 2074 3300 4950 6183 8170 9816
0889 2186 3381 4981 6246 8182
1007 2285 3383 4999 6431 8305
1045 2314 3470 5019 6549 8655
1342 2347 3622 5027 6737 8765
1446 2716 3791 5087 6891 8766

DAY - LION SERIES Dr No:21
1st Prize Rs.50000/- 241103
2nd Prize Rs.7000/- 74148
3rd Prize Rs.3500/-
17413 28449 39305 41512 41852
52678 63643 74685 85795 96292
4th Prize Rs.200/-
0469 1625 2393 3750 5362 6485 6566
6950 7802 9142
5th Prize Rs.100/-
2061 2969 3122 4963 5686 5846 8113
8279 8313 8400
6th Prize Rs.50/-
0095 1587 3203 4423 5751 7696 9012
0153 1668 3261 4472 5870 7758 9196
0220 1853 3289 4770 5898 7777 9225
0243 2040 3364 4863 5914 7808 9403
0407 2052 3368 4874 5937 7846 9416
0416 2143 3475 5007 6059 7982 9680
0460 2148 3527 5090 6066 7985 9701
0551 2191 3705 5116 6286 8033 9762
0690 2217 4025 5201 6334 8198 9862
0835 2218 4057 5223 6579 8360 9886
0916 2295 4123 5293 7027 8493
0939 2552 4129 5313 7176 8615
1032 2629 4183 5354 7246 8618
1272 2865 4325 5433 7304 8732
1469 3202 4373 5649 7382 8838



## భారత్..అమెరికా సంబంధాల్లో 2023 అత్యంత కీలకం

### అమెరికా అధికార ప్రతినిధి జాన్‌ఫినర్

**వాషింగ్టన్, నవంబరు 22 :** భారత్.. అమెరికా సంబంధాల్లో 2022 ఓ భారీ అధ్యాయం కాగా, 2023 మరింత కీలకమని అమెరికా ప్రిన్సిపల్ డిప్యూటీ నేషనల్ అడ్వైజర్ జాన్ ఫినర్ అన్నారు. ప్రపంచంలో భారత్‌తో కలిసి నడిచే అవకాశం కోసం బైడెన్ కార్యవర్గం ఎంతో చూస్తోందని ఆయన అన్నారు. బాలీలో జరిగిన జి 20 సదస్సులో అందరూ ఏకాభిప్రాయానికి రావడంలో భారత ప్రధాని నరేంద్రమోదీ కీలకపాత్ర పోషించారని ఆయన గుర్తు చేశారు. ప్రపంచ ఆహారదాను ముందుకు తీసుకెళ్లడంలో భారాన్ని పంచుకునే భాగస్వాముల కోసం అమెరికా చూస్తుందనా..మోదీ వారంరోజులో అగ్రస్థానంలో నిలిచారని జాన్ ఫినర్ పేర్కొన్నారు. ఇరు దేశాల సంబంధాలను మోదీ, బైడెన్ ముందుకు తీసుకెళ్తున్నారని అమెరికాలోని భారత దౌత్యవేత్త తరణ్‌జీత్‌సింగ్ సంధు అన్నారు. ఇప్పటికే ఈ నేతలిద్దరూ 15సార్లు భేటీ అయ్యారని, తాజాగా గత వారం బాలీలో వారిద్దరూ భేటీ అయ్యారని సంధు గుర్తు చేశారు. ఫెస్టివల్ సీజన్ పేరిట నిర్వహించిన కార్యక్రమంలో ఇరు దేశాలకు చెందిన వందలాదిమంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కాలేజీ కాంట్రాక్ట్ లెక్చరర్ల పెండింగ్ వేతనాలు రూ. 21.88 కోట్లు మంజూరు

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్ల పెండింగ్ వేతనాలను మంజూరు చేస్తూ ఇంటర్ విద్య కమిషనర్ నవీన్ మిత్తల్ ప్రొసీడింగ్స్ జారీ చేశారు. గత ఏడాది 2021-22 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోని సుమారు 30 జిల్లాల్లో కాంట్రాక్ట్ లెక్చరర్లకు వేతనాలను సంబంధించిన బడ్జెట్ ల్యాప్స్ కావడంతో ఆయా జిల్లాల్లోని కాంట్రాక్ట్ లెక్చరర్లకు వేతనాలు అవ్వలేదు. దీంతో ల్యాప్స్ అయిన బడ్జెట్‌ను మంజూరు చేస్తూ ఇంటర్ విద్య కమిషనర్ నవీన్ మిత్తల్ మంగళవారం ప్రొసీడింగ్స్ జారీ చేశారు. ప్రొసీడింగ్స్ ఆధారంగా రాష్ట్రంలోని 30 జిల్లాలకు చెందిన జిల్లా ఇంటర్ విద్యాధికారులు(డీఐఈఓ) ల్యాప్స్ అయిన బడ్జెట్‌ను కాంట్రాక్ట్ లెక్చరర్లకు ఇచ్చేలా ఉత్తర్వులు జారీ చేశారు. 30 జిల్లాల్లోని కాంట్రాక్ట్ లెక్చరర్లకు రూ. 21,88,33,287 నిధులను విడుదల చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్ల పెండింగ్ వేతనాలను మంజూరు చేసినందుకు తెలంగాణ స్టేట్ గవర్నమెంట్ కాలేజెస్ కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్(టీఎస్‌జీసీసీఎల్ఏ-475) హర్షం వ్యక్తం చేసింది. రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డిలతోపాటు విద్యాశాఖ ఉన్నతాధికారులకు అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి సురేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ వి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సంగీత, రమాదేవి, తెలజారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## నేరచరిత ప్రజాప్రతినిధుల కేసు విచారణ వాయిదా

**న్యూఢిల్లీ, నవంబరు 22 :** నేరచరిత ఉన్న ప్రజాప్రతినిధుల కేసు విచారణను సుప్రీంకోర్టు వచ్చే మంగళవారానికి వాయిదా వేసింది. నేరచరిత ఉన్న వ్యక్తులను ఎన్నికల్లో దూరంగా ఉంచాలని, పోటీ చేయడానికి అనర్హులుగా ప్రకటించాలని సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైన విషయం తెలిసిందే.



ఈ కేసు విచారణను త్వరగా చేపట్టాలంటూ పిటిషనర్ కోరగా, ఇప్పటికే పలుమార్లు వాయిదా పడింది. గత విచారణలో రాష్ట్రాల్లో ఉన్న కేసుల జాబితాలు సమర్పించాలని, కేసుల తీవ్రత విషయంలో నివేదికలు రూపొందించాలని సుప్రీంకోర్టు మార్గదర్శకాలు జారీ చేసింది. అందుకు సంబంధించి రాష్ట్రాల నుంచి అందిన నివేదికలను అమికస్ క్యూరీ(కోర్టు సహాయకులు) సుప్రీంకోర్టుకు సమర్పించారు. ప్రస్తుతం పలు ముఖ్యమైన కేసుల విచారణ జరుగుతున్నందున రాజకీయ నేర చరితుల కేసు విచారణను వారం రోజులపాటు వాయిదా వేస్తున్నట్లు చీఫ్‌జస్టిస్ చంద్రచూడ్ తెలిపారు.

## పెన్షన్‌లను పునరుద్ధరణ చేయాలి

### ట్విట్టర్‌లో రేవంత్‌రెడ్డి


**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** లక్ష మంది అవ్వ, తాతల పెన్షన్‌కు కోత విధించడం క్షమించరాని నేరమని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. మాటలకోటలు దాటించడం, చేతలతో వాతలు పెట్టడం కేసీఆర్ నైజం అన్నారు. సిఎం జోక్యం చేసుకుని ఆ పెన్షన్‌లను పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు.

## హిందూత్వ, సావర్కర్ వంటి అంశాల్లో రాజీపడం

### దేశ ప్రయోజనాల కోసమే కాంగ్రెస్‌తో కూటమి

### శివసేన ఉద్ధవ్ వర్గం ఎంపి సంజయ్‌రౌత్

**ముంబయి, నవంబరు 22 :** తమ పార్టీకి కాంగ్రెస్‌తో పొత్తు ఉన్నప్పటికీ..అన్ని విషయాల్లో ఆ పార్టీతో ఏకీభవించలేమని శివసేన ఉద్ధవ్ ఠాక్రే వర్గం నేత, ఎంపి సంజయ్‌రౌత్ అన్నారు.



కూటమి అంటేనే రాజీపడటమని..అయితే, హిందూత్వ, వీర సావర్కర్‌లాంటి అంశాల్లో తాము ఎప్పటికీ రాజీ పడమని ఆయన స్పష్టం చేశారు. హిందూత్వ సిద్ధాంతకర్తగా పేరున్న వీడి సావర్కర్‌పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఇటీవల చేసిన విమర్శలను ఉద్ధవ్ వర్గం ఖండించిన విషయం తెలిసిందే.. 'బీజేపీతో మాకు విభేదాలు ఉన్నప్పటికీ సుదీర్ఘకాలం ఆ పార్టీతో పొత్తు పెట్టుకున్నాం. ఇప్పుడు మేం బీజేపీని వీడాం. కానీ, హిందూత్వ సిద్ధాంతాన్ని కాదు. ప్రతి అంశంలో ఏకీభవించాలని కాంగ్రెస్ పార్టీతో మేం ఎలాంటి ఒప్పందం చేసుకోలేదు. కొన్ని అంశాల్లో శివసేన ఎప్పటికీ రాజీ పడదు' అంటూ సంజయ్‌రౌత్ ఓ జాతీయ మీడియాకు వివరణ ఇచ్చారు. కాంగ్రెస్‌తో కొన్ని విభేదాలు ఉన్నప్పటికీ ఆ పార్టీతో తమ పార్టీ మైత్రి దేశ ప్రయోజనాల కోసమని రౌత్ అన్నారు. 'ప్రజాస్వామ్యం, ప్రజల స్వేచ్ఛ, రాజ్యాంగాన్ని రక్షించడం కోసం మేం మా విభేదాలను పక్కనపెట్టి దేశాన్ని కాపాడేందుకు చేతులు కలిపాం' అని రౌత్ అన్నారు. కాంగ్రెస్‌తో శివసేన మైత్రి సుదీర్ఘకాలం ఉంటుందా..? అన్న ప్రశ్నకు సమాధానమిచ్చేందుకు రౌత్ నిరాకరించారు.

## ఆ విమానాల్లో ఇరుముడి తీసుకెళ్లేందుకు

# అయ్యప్ప భక్తులకు అనుమతి



**న్యూఢిల్లీ, నవంబరు 22:** శబరిమలకు విమానాల్లో వెళ్లే అయ్యప్ప భక్తులకు ఊరట కలిగించే విషయం. అయ్యప్ప భక్తులు ఇకపై ఇరుముడిని విమాన క్యాబిన్‌లోనే తమ వెంట తీసుకువెళ్లవచ్చు. ఇందుకు బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ అనుమతించింది. ఎయిర్‌పోర్టులో అన్ని తనిఖీలు ముగిసిన తర్వాత ఇరుముడిని క్యాబిన్‌లోకి తీసుకెళ్లేందుకు అయ్యప్ప భక్తులకు అనుమతించాలని అన్ని విమానాశ్రయ భద్రతా సిబ్బందికి సర్క్యులర్ జారీ చేసింది. అయితే మండలం, మకరజ్యోతి దీక్షలు పూర్తయ్యే వరకు మాత్రమే ఈ వెసులుబాటు ఉంటుందని బిసిఎఎస్ స్పష్టం చేసింది. శబరిమల లోని అయ్యప్ప ఆలయాన్ని దేశ వ్యాప్తంగా ప్రతి యేడాది లక్షల మంది భక్తులు సందర్శిస్తుంటారు. ఈ క్రమంలో అయ్యప్పకు సమర్పించేందుకు పవిత్రమైన ఇరుముడిని దీక్షలో ఉన్న భక్తులు తీసుకెళతారు. అయితే ప్రస్తుత నిబంధనల ప్రకారం మండే స్వభావం ఉన్నందున కొబ్బరికాయలను క్యాబిన్ లగేజీలో తీసుకెళ్లేందుకు అనుమతిలేదు. భక్తుల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిగణలోని తీసుకుని వచ్చే యేడాది జనవరి 20 వరకు ఇరుముడిని తమతో పాటే క్యాబిన్‌లో తీసుకెళ్లేందుకు అయ్యప్ప భక్తులకు వెసులుబాటు కల్పిస్తున్నట్లు పౌర విమానయాన శాఖ భద్రతా విభాగం నిర్ణయం తీసుకుంది.

# ఎఫ్ఆర్ఓ ప్రాణం తీసిన గొత్తికోయలు

**చంద్రుగొండ, నవంబరు 22, ప్రభాతవార్త:** చంద్రుగొండ మండలంలోని మద్దుకూరు గ్రామం శివారు మంగళబోడు, బెండాలపాడు గ్రామ శివారు అటవీ ప్రాంతంలో ఉన్న ఎర్రబోడు గ్రామంలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుంచి వలస వచ్చిన గొత్తికోయలు గత కొన్ని సంవత్సరాల క్రితం అడవుల్లో గృహాలు ఏర్పాటు చేసుకొని అడవులు నరుకుతూ సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో గత మూడు సంవత్సరాల క్రితం చంద్రుగొండ రేంజర్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావు తనదైన శైలితో అడవులను నరుకుతున్న వారిని కట్టడి చేస్తూ వారు కొట్టిన భూమిస్వాధీన పర్చుకుంటూ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ప్లాంటేషన్ మొక్కలు నాటుతూ ఆ భూములను స్వాధీనం చేసుకుంటూ ఆక్రమణకు గురికాకుండా కాపాడుతున్న శ్రీనివాసరావుపై వలస గొత్తికోయలు కక్ష పెట్టుకున్నారు. దీనికి తోడు వారి కొన్ని సంఘాల వారు సహకారం తోడు అవడంతో వారికి బలం చేకూరింది. మీపై ఫారెస్టు అధికారులు దాడులు చేస్తే ప్రతిఘటించి మీరు భౌతిక దాడులు చేయండి అంటూ భరోసా ఇవ్వడంతో పోడు సాగు చేస్తున్న క్రమంలో ఫారెస్టు అధికారులకు వలస గొత్తికోయలకు పలుమార్లు కొట్లాటలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. రేంజర్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో వారిపై కేసులు పెట్టి వీరి వల్ల మా ఫారెస్టు అధికారులకు ప్రాణహాని ఉందని చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారుల వద్ద మొరపెట్టుకున్నట్లు సమాచారం.

ఇదే క్రమంలో ఈ ఏడాది జూన్ 26న గొత్తికోయ మహిళలపై ఫారెస్టు అధికారులు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దాడులు చేసినట్లు అప్పట్లో వార్తలు కెక్కిన శ్రీనివాసరావుపై వలస గొత్తికోయలు సవాల్ చేస్తూ నీ ప్రాణం తీయడం ఖాయం ఎన్నాళ్లకైనా నిన్ను సంపడం తప్పదు అంటూ సవాల్ చేసినట్లు సిబ్బంది పలువురు తెలిపారు.

**చెప్పిన విధంగానే హత్య చేశారు!**

గొత్తికోయలు అన్నట్లుగానే మంగళవారం సెక్షన్ ఆఫీసర్‌తో వెళ్లిన ఎఫ్ఆర్వో శ్రీనివాసరావుపై అక్కడే ఉన్న ఇద్దరు గొత్తికోయలు పాత కక్షలు మనసులో పెట్టుకొని వేటకొడవళ్లతో శ్రీనివాసరావుపై విచక్షణా రహితంగా నరకడంతో శ్రీనివాసరావు రక్తపు మడుగులో కొన ఊపిరితో కొట్టుకుంటున్నారు. వైద్యం కోసం శ్రీనివాసరావునుఖమ్మం తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డైరెక్టర్లు తెలిపారు. శ్రీనివాసరావుతో పాటు ఇదే శాఖలో పనిచేస్తున్న మరికొంత మంది అధికారులపై దాడి జరిగే అవకాశం ఉన్నట్లు వార్తలు వినబడుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి వలస గొత్తికోయలను ఛత్తీస్‌గఢ్‌రాష్ట్రం వెళ్లగొట్టాలని రేంజర్ శ్రీనివాసరావు చివరి కోరికను అధికారులు నెరవేరుస్తారో లేదో వేచి చూడాలి మరీ.

**మావోయిస్టుల టార్గెట్..**

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో పనిచేస్తున్న కాలంలో ఎఫ్ఆర్ఓ శ్రీనివాసరావు మావోయిస్టులకు టార్గెట్‌గా మారినట్లు తెలుస్తుంది. గతంలో శ్రీనివాసరావు కోసం దళాలు రాగా ఆ సమయంలో వాచర్ ఉండడంతో మావోయిస్టులు అతనికి దేహశుద్ధి చేసి వెళ్లినట్లు సమాచారం.

# ఫ్రాన్స్ అధ్యక్షుడి చెంప ఛెళ్లుమనిపించిన మహిళ

### పారిశ్రామిక సదస్సులో మాక్రాన్‌కు చేదు అనుభవం

**పారిస్, నవంబరు 22:** ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయేల్ మాక్రాన్‌కు మరోసారి చేదు అనుభవం ఎదురైంది. ఓ మహిళ ఆయన చెంపను ఛెళ్లుమనిపించింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆయన నడుస్తూ వెళుతుండగా ఆలివ్ గ్రీన్ టీ షర్ట్ ధరించిన మహిళ చెంపపై కొట్టింది. ఆ సమయంలో కొందరు మీడియా వ్యక్తులు కూడా అక్కడే ఉన్నారు. ఈ ఘటనతో అక్కడున్న వారంతా ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. మాక్రాన్ సెక్యూరిటీ సిబ్బంది వెంటనే ఆమెను పక్కకు లాగేశారు. న్యూయార్క్ టైమ్స్ కథనం ప్రకారం ఫ్రాన్స్‌లోని డ్రోమ్ రీజియన్ లోని టైన్ హెర్మిటేజ్‌టౌన్‌లో ఫుడ్, రెస్టారెంట్ ఇండస్ట్రీకి సంబంధించిన ఓ కార్యక్రమానికి అధ్యక్షుడు హాజరయ్యారు. కొవిడ్ నిబంధనలను మరింత సరళతరం చేసిన నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ క్రమంలో అక్కడ ఉన్న కొంతమంది వద్దకు మాక్రాన్ వెళ్లారు. ఇంతలో ఊహించని విధంగా మాక్రాన్ చెంపను అక్కడున్న ఒక మహిళ చెళ్లుమనిపించింది. అక్కడున్న ఓ వ్యక్తితో మాట్లాడేందుకు మాక్రాన్ ప్రయత్నిస్తున్న సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనలో సదరు మహిళతో పాటు మరో వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. గతంలో కూడా మాక్రాన్‌కు ఇలాంటి అనుభవమే ఎదురయింది.

# మాజీ ముఖ్యమంత్రి రోశయ్యకు నివాళులు

### ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న భట్టి, శ్రీధర్‌బాబు



**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** తమిళనాడు మాజీ గవర్నర్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆయన చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. మంగళవారం ఆయన నివాసంలో జరిగిన వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోశయ్య ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రి వర్యులుగా పదవి బాధ్యతలు నిర్వర్తించిన క్రమంలో తాను ప్రభుత్వ చీఫ్ విప్‌గా పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షుడిగా భావిస్తున్నానన్నారు. ఉమ్మడి పిసిసి అధ్యక్షుడిగా, చీఫ్ స్పోక్ పర్సన్‌గా అధిష్టాన్న అప్పగించిన బాధ్యతలు సమర్ధవంతంగా రాజకీయ విలువలతో పార్టీని నడిపించిన మహా నాయకుడు అని కొనియాడారు. ఈ సమయంలో తానుప్రదేశ్ కాంగ్రెస్ సెక్రటరీ రోశయ్య గారి దగ్గరగా కలిసి పనిచేశానని గుర్తుచేసుకున్నారు. స్వాతంత్ర సమయోధుల తొలితరం కాంగ్రెస్ నేతగా విలువలతో కూడి రాజకీయ చేసిన గొప్ప రాజకీయవేత్త రోశయ్య అన్నారు. రాజకీయాల్లో వ్యక్తిగత దూషణలు లేకుండా కేవలం సైద్దాంతికంగా మాత్రమే మాట్లాడి రోశయ్య రాజకీయాల్లో తనదైనా ప్రదర్శించారన్నారు. 18 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టి రికార్డు సృష్టించిన అపర చాణక్యుడన్నారు. మంత్రిగా అనేక శాఖలను నిర్వహించి ఆ పదవులకే వన్నె తెచ్చిన కృషివలుడన్నారు.

# రాష్ట్రంలో తాజా కేసులు -14

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 22:** రాష్ట్రంలో కరోనా పాజటివ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. మంగళవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 14 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,030 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 6154 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,80,70,108మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,36,803మంది కోలుకోగా (99.50శాతం) మంగళవారం 25 మంది కోలుకున్నారు, మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 116కు చేరింది. మంగళవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో10 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

# తెలంగాణలోని ప్రభుత్వ ఖాళీలకు వెంటనే నోఫికేషన్ ఇవ్వాలి

### యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** తెలంగాణలో ఉన్న ప్రభుత్వ ఖాళీలకు వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర కార్యదర్శులు హరీష్, సురేష్‌లతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా శివసేనారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ శాఖలలో ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, నీటి పారుదల, మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ఇలా చాలా శాఖలలో ఖాళీలు ఉన్నాయన్నారు. దేశ వ్యాప్తంగా 6.8శాతం నిరుద్యోగం ఉంటే, రాష్ట్రంలో 8.8 శాతం నిరుద్యోగం ఉందన్నారు. తెలంగాణ తెచ్చుకుంది ఎందుకు తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని అని నమ్మి పోరాటాలు చేశారన్నారు. కిరణ్‌కుమార్‌రెడ్డి హయాంలో గ్రూప్-1, గ్రూప్ -2 ఇస్తే మళ్లీ ఇప్పటి వరకు లేవు అన్నారు. ఎన్నికల తరువాత ఉద్యోగాలు అన్ని చెప్పిమోసం చేశారన్నారు. తెలంగాణ వచ్చి ఎనిమిది సంవత్సరాలు అవుతున్నా ఇంకా రెండు కోట్ల ఉద్యోగాలు ఖాళీగా ఉన్న నింప లేదన్నారు. ప్రతి రోజు నిరుద్యోగుల ఆత్మహత్యలు చూస్తున్నామని, కేంద్రంలో బిజెపి కూడా ఉద్యోగాల పేరుతో మోసం చేసిందన్నారు. భారత్ దేశం పౌరసత్వం వదులుకుని విదేశాలలో ఉద్యోగాలుచేస్తున్నారన్నారు. 2018 ఉప ఎన్నికల మేనిఫెస్టోలో నిరుద్యోగు భృతిఇస్తామని చెప్పి ఆరు సంవత్సరాలు అవుతున్నా ఒక్క రూపాయి ఇవ్వలేదన్నారు. ప్రతి నిరుద్యోగి లక్ష నలభై వేల రూపాయలు ప్రభుత్వం బాకీ ఉందన్నారు.

ఎన్నికలు అయిపోయాయి, ఇంకా ఎప్పుడు నోటిఫికేషన్ వేస్తారన్నారు. ఎందుకు విద్యార్థులను, నిరుద్యోగులను మోసం చేస్తుందన్నారు. ఇంటికి ఒక ఉద్యోగం అన్న టిఆర్ఎస్ ఎక్కడికిపోయిందన్నారు. తెలంగాణలో ఉన్న ప్రభుత్వం ఖాళీలు వెంటనే నోటిఫికేషన్ వేయాలన్నారు. లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామన్నారు. రూ.3016 రూపాయల నిరుద్యోగ భృతి టిఎస్ఎల్‌పిఆర్‌బికి దరఖాస్తు చేసుకున్న వాళ్లకు ఇవ్వాలన్నారు. లేకపోతే టిఆర్ఎస్ ప్రజా ప్రతినిధుల ఇండ్లు ముట్టడిస్తామని, బయట తిరగనివ్వం అన్నారు.

# హైదరాబాద్‌లో ఘనంగా టర్కిష్ మూవీ డేస్

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** మూవింగ్ ఇమేజెస్ ఫిల్మ్ క్లబ్, ఎల్‌వి ప్రసాద్ డిజిటల్ ల్యాబ్స్ సహకారంతో టర్కిష్ మూవీ డేస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌లో కాన్సులేట్ జనరల్ ఆఫ్ టర్కియే ఈ నెల 18, 19, 20 తేదీల్లో మూడు రోజుల పాటు ఈ కార్యక్రమం జరిగింది. ఇందులో ఓ మై గాడ్, ఓ మై గాడ్, బాస్ వాంటెడ్ హ్యాపీ ఎండ్, మీ భర్త ప్రకారం మాట్లాడండి అనే మూడు సినిమాలు వరుసగా మూడు రోజుల్లో ఆంగ్లంలో ప్రదర్శించబడ్డాయని మంగళవారం నిర్వహకులు ఒక ప్రకటనలో తెలిపారు. కాన్సుల్ జనరల్ ఒర్హాన్ యల్మాన్ ఓకాన్, ఐటీ, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్‌రంజన్, మూవింగ్ ఇమేజెస్ ఫిల్మ్ క్లబ్ అధ్యక్షుడు రమేష్ ప్రసాద్ వీటి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓకాన్ మాట్లాడుతూ దౌత్యవేత్తగా టర్కీ, భారతీయ ప్రజల మధ్య పరస్పర సంబంధాలను మరింత పెంచడం తన బాధ్యతగా చెప్పారు. ఈ రెండు దేశాల సంస్కృతులను గూర్చి ఒకరికొకరు పరిచయం చేసే నేపథ్యంలో సినిమా ఉపయోకరమైన సాధనమన్నారు. ఇంతర ప్రజల సంస్కృతుల గూర్చి మరింత ఎక్కువగా తెలుసుకునేందుకు సినిమాలు ఒక సాధనమని తెలిపారు. టర్కిష్ సినిమా రంగం మరింత ప్రసిద్ధి చెందిందని, ప్రపంచ వ్యాప్తంగా ఇవి ప్రసారం చేయబడుతున్నాయని పేర్కొన్నారు. భారతీయ ప్రజలకు కూడా టర్కిష్ సినిమాలను, సిరీస్‌లను చూడటానికి ఆసక్తి చూపుతారని వ్యాఖ్యానించారు. అతిథులను ఆనందింపచేసే ఫన్నీ సినిమాలు, టర్కియే అందాలు, టర్కిష్ ప్రజల రోజువారీ జీవితాన్ని ప్రతిబింబించే చలన చిత్రాలను ప్రదర్శించడం తమ ప్రధాన ప్రమాణాలని వెల్లడించారు. సినిమా ద్వారా టర్కీ సంస్కృతిని హైదరాబాద్‌కు తీసుకురావడం మంచి పరిణామమన్నారు. టర్కియే, తెలంగాణ మధ్య ఆర్థిక, వాణిజ్య, పెట్టుబడి సంబంధాలను మరింత పెంచడానికి, ఇస్తాంబుల్ నుండి హైదరాబాద్‌కు టర్కీ ఎయిర్‌లైన్స్ ప్రారంభిచడానికి కాన్సులేట్ పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు.

# 143 మంది విద్యుత్ అధికారులకు రివర్షన్

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** తెలంగాణలోని విద్యుత్ సంస్థల్లో అధికారులకు రివర్షన్లు ఇచ్చారు. వీరిలో సిఇల నుండి జీఎంల వరకూ 143 మంది అధికారుల పదోన్నతులు రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. వీరిలో జెన్‌కోలో సిఇలు 2, వివిధ విభాగాలకు చెందిన ఎస్ఇలు 21 మంది, డిఇలు 49 మంది, ఇఇలు 11 మంది, సీనియర్ కెమిస్ట్‌లు 3, పి అండ్ జికి చెందిన వారు 9 మంది, ఎఫ్ఎసిసిఎ, డివైసిసిఎలు 8 గురు మొత్తం 101 మంది ఉన్నారు. అలాగే ట్రాన్స్‌కోలో సిఇ ఒకరు, ఎస్ఇలు 7 గురు, డిఇలు 49 మంది మొత్తం 57 మంది, ఎన్పీడీసీఎల్‌లో 4గురు ఉన్నారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఎపి నుండి వచ్చిన ఉద్యోగులకు పదోన్నతులు కల్పించే విషయంలో తెలంగాణ ఉద్యోగులకు ఇచ్చిన పదోన్నతులను రద్దు చేసింది. తెలంగాణ జెన్‌కో, ట్రాన్స్‌కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్‌లో పనిచేస్తున్న ఉద్యోగులతో పాటుగా, ఆంధ్రప్రదేశ్ నుండి వచ్చిన ఉద్యోగులతో కలిపి కొత్తగా సీనియార్టీ జాబితాలను సిద్ధం చేశారు.

# వ్యవసాయ, రైతు సమస్యల పోరాటానికి కో ఆర్డినేటర్ల నియామకం

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** వ్యవసాయం, రైతు సమస్యలపై దశల వారీగా చేపడుతున్న ఉద్యమాల కోసం జిల్లాల వారీగా కో-ఆర్డినేటర్‌లను టిపిసిసి నియామం చేపట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా 32 జిల్లాలకు ఈ కోఆర్డినేటర్‌లను నియమిస్తూ టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ ఉత్తర్వులు జారీచేశారు. మాజీ మంత్రులు, సీనియర్ నేతలతో పాటు పలువురు ఈ కమిటీలో ఉన్నారు.

# సరిహద్దుల్లో చొరబాటుదారుడి కాల్చివేత

**శ్రీనగర్, నవంబరు 22:** అంతర్జాతీయ సరిహద్దు వెంబడి పాకిస్థాన్‌నుంచి భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించనున్న చొరబాటుదారుడు భద్రతా దళాల కాల్పుల్లో చనిపోయాడు. జమ్ము‌రామ్‌ఘర్ సెక్టార్లలో చొరబాటుదార్లకు



భద్రతాదళాలకు మధ్య సుదీర్ఘ వ్యవధిలో ఘర్షణలు చోటుచేసుకున్నాయి. సాం బా జిల్లాలో చొరబాట్లు ఎక్కువవుతున్న నేపథ్యంలో సరిహద్దు భద్రతాదళం సిబ్బం ది గస్తీని ముమ్మరం చేసారు. రెండురోజులకు ముందే రాజౌరి సెక్టార్‌లో ఒక చొరబాటుదారుడిని అరెస్టు చేయబోయిన సిబ్బందిపై కాల్పులు జరపడంతో ఎదురుకాల్పుల్లో పాక్‌కు చెందిన తీవ్రవాదే చనిపోయాడు. దీనితో సరిహద్దుల వెంబడి గస్తీని ముమ్మరంచేసారు. పంజాబ్, జమ్ముకాశ్మీర్‌సరిహద్దులను మరింతగా అప్రమత్తంచేస్తూ భద్రతాదలాలు గాలింపుచర్యలు ముమ్మరంచేసాయి.

# ఆప్ ఎమ్మెల్యేను చెప్పుతో కొట్టిన కార్యకర్తలు

● మున్సిపల్ టికెట్లు అమ్ముకున్నారని ధ్వజం

**న్యూఢిల్లీ, నవంబరు 22:** ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యేపై దాడి జరిగింది. ఆ పార్టీ కార్యకర్తలే ఆయనపై దాడిచేసి, పిడిగుద్దులు కురిపించారు. తప్పించుకుని పారిపోతుంటే వెంటపడి మరీ చెప్పుతో కొట్టారు. దాడి ఎందుకు జరిగిందనే విషయంపై ఆప్ వర్గాల నుంచి స్పష్టత లేదు. అయితే, ఢిల్లీలో జరగబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో ఆప్ తరఫున పోటీ చేయాలని భావిస్తున్న కార్యకర్తలే ఆయనపై దాడి చేసి, పిడిగుద్దులు కురిపించారు. తప్పించుకుని పారిపోతుంటే వెంటపడి మరీ చెప్పుతో కొట్టారు. దాడి ఎందుకు జరిగిందనే విషయంపై ఆప్ వర్గాల నుంచి స్పష్టత లేదు. అయితే ఢిల్లీలో జరగబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో ఆప్ తరఫున పోటీ చేయాలని భావిస్తున్న కార్యకర్తలే ఈ దాడికి పాల్పడ్డారని బిజెపి నేతలు ఆరోపిస్తున్నారు. ఆప్ నేతలు పార్టీ టికెట్లను అమ్మకానికి పెట్టారని, అది సహించలేకే మాటియాలా నియోజకవర్గం ఎమ్మెల్యే గులాబ్‌సింగ్‌ను కార్యకర్తలు కొట్టారని చెబుతున్నారు. ఆప్ ఎమ్మెల్యే గులాబ్‌సింగ్ యాదవ్ రాత్రి 8 గంటల సమయంలో శ్యామ్ విహార్‌లో పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఢిల్లీ సివిక్ పోల్స్‌లో పార్టీ టికెట్ల పంపకానికి సంబంధించి ఈ మీటింగ్‌లో చర్చ జరిగినట్లు సమాచారం. వాడివేడిగా సాగిన ఈ సమావేశం ఓ దశలో అదుపుతప్పింది. ఎమ్మెల్యే గులాబ్‌సింగ్‌ను కార్యకర్తలు నిలదీశారు. దీంతో అక్కడి నుంచి వెళ్లిపోయేందుకు గులాబ్‌సింగ్ ప్రయత్నించారు. అయితే కార్యకర్తలు ఆయనను అడ్డుకుని దాడి చేయడం మొదలుపెట్టారు. ఆయనపై పిడిగుద్దులు కురిపించారు. పారిపోతున్న గులాబ్‌సింగ్‌ను ఓ కార్యకర్త గల్లా పట్టుకుని మరీ చెప్పుతో కొట్టడం వీడియోలో కనిపించింది. సదరు కార్యకర్త పట్టు నుంచి విడిపించుకుని గులాబ్‌సింగ్ పారిపోయారు. కాగా ఈ దాడిపై ఆమ్ ఆద్మీ పార్టీ స్పందించలేదు. బిజెపి అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర ఈ వీడియోను ట్విట్టర్‌లో పెట్టి, ఆమ్ ఆద్మీ పార్టీపై విమర్శలు గుప్పించారు. నీతిమంతమైన రాజకీయాలు చేస్తామని చెప్పుకునే పార్టీలో అవినీతిని ఆ పార్టీ కార్యకర్తలే భరించడం లేదని వ్యాఖ్యానించారు. ఢిల్లీ కార్పొరేషన్ ఎన్నికల్లోనూ ఆమ్ ఆద్మీ పార్టీకి జనం ఇలాగే బుద్ధి చెబుతారని సంబిత్ పాత్రా జోస్యం చెప్పారు.

తెలంగాణ ప్రభుత్వం
శ్రీ సిద్ధేశ్వర స్వామి దేవాలయం, కొడవటూర్(గ్రా),బచ్చన్నపేట (మం),జనగాం జిల్లా.

Rc.No.01/టెండర్ ప్రకటన/SSST/2022, ఇ-ప్రాక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన తేది: 21.11.2022(1వ పిలుపు)

జనగామ్ జిల్లా, బచ్చన్నపేట (మం) కొడవటూర్ (గ్రా) శ్రీ సిద్ధేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో రూ.70.60 లక్షల మొత్తమునకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా (3 నం.) అభివృద్ధి పనులకు టెండర్ కోరబడుతున్నది. ఇంకా ఎక్కువ సమాచారానికి https://tender.telangana.gov.in దర్శించండి. బిడ్ డౌన్‌లోడింగ్ ప్రారంభం తేదీ: 22.11.2022. బిడ్ డౌన్‌లోడ్ ముగింపు తేదీ (దాఖలుకు): 06.12.2022.

సం/-. ఎగ్జిక్యూటివ్ అధికారి, సెల్‌నం.9948369761.

DIPR.No.9283-PP/CL/Advt/1/2022-23 తేదీ: 22.11.2022

వార్త

కొన్ని సందర్భాల్లో మౌనమే భయంకరమైన విమర్శ అవుతుంది.

-జాన్ లాసెటర్

-చార్లెస్ బక్స్‌టన్

# భయపెడుతున్న భూకంపాలు!


ప్రకృతి విలయాలకు కేంద్రంగా కొనసాగుతున్న ఇండోనేషియాను మరోసారి భూకంపం వణికించింది. రెండురోజుల్లోనే రెండుసార్లు సంభవించిన భూప్రకంపనలతో ప్రజలు వణికిపోయారు. అత్యంత జనసాంద్రత కలిగిన సింజయూర్‌ప్రాంతంలో సంభవించిన భూకంపం రిక్టర్‌స్కేలుపై తక్కువస్థాయిలోనే ఉన్నా ప్రాణనష్టం, ఆస్తినష్టాలు అపారంగా ఉన్నాయి. గతంలో జపాన్, ఇండోనేషియాల్లో తరచూ భూకంపాలు వస్తుండేవి. రానురాను జపాన్‌లో అవి తగ్గినా ఇండోనేషియాలో మాత్రం భూప్రకంపనలు పెరిగిపోతున్నాయి. 27 కోట్ల జనాభా కలిగిన ఇండోనేషియాలో భూకంపం వస్తేచాలు వారంతా భయపడిపోతారు. పసిఫిక్ రింగ్‌ఆఫ్‌ఫైర్‌గా పేరున్న ఈ ప్రాంతంలో ఎక్కువ అగ్నిపర్వతాలున్నాయి. అదే రింగ్‌ప్రాంతంలో ఇండోనేషియా ఉండటంవల్లనే ప్రకృతి వైపరీత్యాలు తరచూ సంభవించి ప్రాణ, ఆస్తినష్టాలను కలుగ చేస్తున్నాయి. ఇండోనేషియా మొత్తం భారీ అగ్ని పర్వతంపై ఉంటుందని సర్వేల్లో గతంలోనే వెల్లడి అయింది. భూమిలోపల ఉన్న టెక్టానిక్‌ప్లేట్ల రాపిడి కారణంగా సంభవించడం, అగ్నిపర్వతాలనుంచి వచ్చే అతితీవ్ర ఒత్తిడివల్ల భూఫలకాలు కదులుతుండటం వల్ల భూకంపాలు సంభవిస్తున్నట్లు భూగర్భసర్వే శాస్త్రజ్ఞులు చెపుతున్నారు. అందువల్లనే తరచూ ఇండోనేషియాలో భూకంపాలు సంభవిస్తున్నట్లు వారి కథనంగా ఉంది. తాజాగాజరిగిన భూకంపం అత్యంత జనసాంద్రత కలిగిన ప్రధాన ద్వీపం జావాలో సంభవించింది. సియాంజూర్ ప్రాంతంలో భూమికి పదికిలోమీటర్ల లోతున సంభవించిన భూకంపం ప్రజల్లో ప్రకంపనలు సృష్టించింది. లెక్కలు తేలనివిధంగా మృతుల సంఖ్య పెరుగుతూ పోతోంది. ఇప్పటివరకూ 268 మంది చనిపోయారని, వెయ్యిమందికి పైగా గాయపడినట్లు కథనాలు వెలువడుతున్నాయి. విద్యుత్‌సరఫరా లేకపోవడం, ఆసుపత్రుల్లో అసౌకర్యాలతో కొట్టుమిట్టాడుతుండటంతో కొన్ని చోట్ల ఆసుపత్రి వెలుపలే బాధితులకు చికిత్సలు అందిస్తున్నారు. ప్రకృతి విలయాల రక్షణ బృందాలు తవ్వి శోధిస్తున్నకొద్దీ అక్కడ మృతదేహాలు బయటపడుతున్నాయి. ఈ పట్టణంలో భూప్రకంపనల ధాటికి భవనాలు శిథిలం కావడంతోమరణాలు, క్షతగాత్రుల సంఖ్య ఎక్కువగా ఉంది. సియాంజూర్‌కు వంద కిలోమీటర్ల దూరంలోని రాజధాని జకార్తాలో కూడా ఈ ప్రభావం కనిపించింది. అక్కడసైతం అపార్టుమెంట్లు, కార్యాలయాలు కూడా కంపించాయి. ప్రాణభయంతో ప్రజలు, ఉద్యోగులు వీధుల్లోకి పరుగులుతీసారు. ఈ ఏడాది ఫిబ్రవరినెలలోనే పశ్చిమ సుమత్రా ప్రాదేశిక ప్రాంతంలో 6.2 తీవ్రతతో వచ్చిన భూకంపంలో 25 మందిచనిపోయారు. 460 మందిచనిపోయారు. గత ఏడాది జనవరిలో సులవేసిద్వీపంలో వచ్చిన భూకంపం ధాటికి 100మందికిపైగా చనిపోయారు. తాజాగా సంభవించిన భూకంపం తర్వాతకూడా 1.8నుంచి నాలుగు పాయింట్ల తీవ్రతతో 25సార్లుప్రకంపనలు సంభవించాయి. ధ్వంసమైన ఇళ్లనుంచి నిరాశ్రయులైన 13వేలమందిని సురక్షితప్రాంతాలకు తరలించారు. సిజేదిల్‌గ్రామంలోకూడా శిథిలాలకింద ఇప్పటికీ కొందరు చిక్కుకున్నారు. ఇదిలా ఉంటే భూకంపం భయాలు మరువకముందే సాల్మన్‌దీవుల్లో తాజాగా భూకంపం సంభవించింది. రిక్టర్‌స్కేలుపై 7 పాయింట్ల తీవ్రతతో నమోదయిందని సీస్మిక్‌సర్వే విభాగం అధికారులు తెలిపారు. రాజధాని హోనైరికి ఆగ్నేయంగా సుమారు 56 కిలోమీటర్ల దూరంలో 13 కిలోమీటర్ల లోతున భూకంపం కేంద్రీకృతం అయిందని అమెరికా భూగర్భసర్వేవిభాగంప్రకటించింది. పసిఫిక్‌రింగ్‌ఆఫ్‌ఫైర్‌గా పిలుస్తున్న ఇండోనేషియాలో భూకంపాల చరిత్ర ఎక్కువే. సులవేసి, సుమత్రా, పశ్చిమ న్యూగుయినా, మలక్కా, జావా, వార్టన్ బేసిన్, పపువా, ఉత్తర మలుకు ప్రాంతాల్లోనే ఎక్కువ సంభవించాయి. ఎక్కువశాతం భూకంపాలన్నీ కూడా ద్వీపకల్పాలు అత్యంత జనావాస ప్రాంతాల్లోనే సంభవించాయి. హిందూమహాసముద్రంలో సంభవించిన సునామితోనే 2.5 లక్షలమంది చనిపోయిన సంగతి తెలిసిందే. ఈసునామి ప్రభావం ఆనాడు ఇరుగుపొరుగు ప్రపంచదేశాలపై తీవ్రస్థాయిలో చూపించింది. ప్రస్తుత భూకంపం లో స్కూలు విద్యార్థులు భవనాలు శిథిలం అయి చిక్కుకుపోయారు. మృతుల్లో చిన్నారులు కూడా అధికంగా ఉన్నట్లు తేలింది. ఓవైపు విద్యుత్‌సరఫరా లేకపోవడం, ఆసుపత్రుల్లో అవసరమైన వనరులు కొరవడటంతో బాధితులు అల్లాడిపోతున్నారు. అంబులెన్సులు సకాలంలో చేరలేకపోవడంతో అందుబాటులో ఉన్న పికప్ ట్రక్కులు, బైక్‌లపై కూడా ఆసుపత్రులకు తరలించారు. పార్కింగ్ ప్రాంతాలు దవాఖానాలుగా మారిపోయాయి. ఈ ప్రాంతంలో ఇస్లామిక్ బోర్డింగ్ స్కూళ్లు, మసీదులు ఎక్కువ ఉంటాయి. ఇక్కడ పగటిపూట తరగతులు పూర్తయ్యాక అదనపు తరగతులకోసం విద్యార్థులు స్కూళ్లలోనే ఉండిపోయారు. ఈసమయంలో భూకంపం రావడం, పాఠశాల భవంతులు కూలి పోవడంతో ఎక్కువమంది చిన్నారులు విగతజీవులుగా మారిపోయారు. సముద్రగర్భంలోను, భూగర్భంలోను ఏర్పడుతున్న టెక్టానిక్ ప్లేట్ల కదలికల కారణంతోనే ఈ భూకంపాలు సంభవిస్తున్నాయి. ఇండోనేసియా వంటి దేశాలు పసిఫిక్‌రింగ్‌ఆఫ్ ఫైర్‌లో ఉండటంతో ఈభూకంపాలు మరింతగా ఎదుర్కొంటున్నాయి. ఈ ఏడాదిలోనే మూడుసార్లు ప్రకృతి వైపరీత్యాలు సంభవించాయి. వీటిని అరికట్టే సామర్థ్యం, పరిజ్ఞానంవైపు అడుగులు వేయలేకపోయినా ఈ వైపరీత్యాల ధాటికి తట్టుకునే విధంగా ప్రజలను సన్నద్ధంచేయడం ఒక్కటే ఇపుడు పాలకుల ముందున్న తక్షణ కర్తవ్యం అని చెప్పకతప్పదు.

మోక్షం అంటే నిష్క్రియలో స్వేచ్ఛ కాదు. క్రియాశీలతలో స్వేచ్ఛ కలిగి ఉండడమే మోక్షం.



స్వామి చిన్మయానంద

మనిషిలో అంతర్గత పోరాటం ఆరంభమైనదంటే ఆ మనిషి ఎంతో కొంత విలువైనవాడే.



రాబర్ట్ బ్రౌనింగ్

## ప్రజావాక్కు

### ప్రజాధనం వృథా!

రాష్ట్ర హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం కోర్టు ధిక్కరణ వ్యాజ్యాలు నాలుగు వేలకు పైగా చేరుకున్నట్లు పత్రికల్లో వార్తలు వస్తున్నాయి. అంటే కోర్టు తీర్పు ఇచ్చినా బాధితులకు న్యాయం జరగడంలేదన్నది స్పష్టమవుతున్నది. మరోవైపు బాధ్యులైన అధికారులు విధులు పక్కనబెట్టి కోర్టు విచారణకు వస్తున్నారు. ఈ విధంగా వారి కాలమంతా వృథా అవటంతో ప్రజల సమస్యలకు పరిష్కారం లేకుండా పోతున్నది. ప్రజలు అసలు కోర్టును ఆశ్రయించాల్సినపరిస్థితి ఎందుకువస్తుంది.కోర్టు తీర్పు ఇచ్చినా, తీర్పు అమలు జరగనప్పుడు న్యాయవ్యవస్థ ఉనికి ప్రశ్నార్థకం అవుతుంది?ఆశ్చర్యకరంగా రాష్ట్రంలో ఏ మేధావి ఈ దుస్థితిపై పెదవి విప్పడం లేదు. ఇది మరో దౌర్భాగ్య పరిస్థితిగా భావించాలి. ఇలాంటి వ్యాజ్యాల్లో కనీసం కోర్టు ఖర్చులను బాధ్యులైన అధికారుల నుంచి రాబట్టాలి.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### స్పష్టత ఆవశ్యకం

పవన్‌కళ్యాణ్ ప్రభుత్వం వ్యతిరేకఓటు చీలనీయమంటున్నారు. అదే సందర్భంలో రోడ్‌మ్యాప్ అన్నారు. ప్రధానిని కలిశారు. ఏమి మాట్లాడుకున్నారో తెలియాలి. మరోవైపు జగన్‌మోహన్ రెడ్డి మా బంధం బలీయమైనదని ప్రధాని సమక్షంలోనే తేల్చి చెప్పారు. ఇప్పుడు బిజెపితో కొనసాగాలా లేక ఇతర ప్రజాస్వామ్య శక్తులతో కలిసి ప్రభుత్వంపై పోరాడాలా అన్నది పవన్ కోర్టులోఉంది. వారు సరైన నిర్ణయం తీసుకుంటే వారికి మంచి భవిష్యత్తు ఉంటుంది. ఏబలం లేని బిజెపితో కలిసి ముందుకు పోతానంటే అదివారి ఇష్టం.బిజెపి స్వరానికి,జనసేన స్వరానికి తేడా కనపడుతున్నది. నాదెండ్ల మనోహర్ ఒకటి చెప్తుంటే సోమువీర్రాజుఅందుకు భిన్నమైనసంకేతాలు ఇస్తున్నారు. ఎన్నికలు ఎప్పుడైనారావచ్చు. ఇప్పుడు అన్ని వైపుల నుంచి స్పష్టత వస్తే ఆయా పార్టీలశ్రేణులు వారివారి కార్యక్రమాలతో ముందుకు పోతారు. ఇప్పుడు బంతి జనసేన కోర్టులోనే ఉంది..

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### కార్యాలయాల ఏర్పాటు ఎప్పుడు?

రాష్ట్రంలోని కోస్తాప్రాంతం ప్రజల సౌలభ్యం కొరకువిజయవాడ, విశాఖపట్నంలో లోకాయుక్త జోనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర లోకాయుక్త రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరి సంవత్సరకాలంగడిచిపోయింది.అయినా ప్రభుత్వంవైపు నుంచి ఎటువంటి స్పందనలేదు.మూడు రాజధానులు,పాలన వికేంద్రీకరణతోనే అభివృద్ధి సాధ్యం అంటున్న పాలకులు లోకాయుక్త జోనల్ కార్యాలయాలను వెంటనే ఏర్పాటు చేయాలి.

-కె.రామ్మోహన్‌రావు, విజయవాడ

### టిపిసిసి పేరు మార్చాలి

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంఏర్పడి దాదాపు పదేళ్ల పూర్తవుతున్నా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ 'ప్రదేశ్ కాంగ్రెస్' అన్న పేరుతోనే కొనసాగడం విడ్డూరంగా ఉంది.2012లో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన అనంతరం రాష్ట్రంమొత్తం తెలంగాణ స్టేట్ (టిఎస్) పేరు మాత్రమే కనిపించాలని అన్నిప్రభుత్వ, ప్రైవేట్ విభాగాలకు ఆదేశాలు జారీ చేశారు. ఆర్టీసీ పేరుతోపాటు, రాష్ట్రంలోని అన్ని వాహనాలు నెంబర్లుకూడా తక్షణం టిఎస్ కోడ్‌లోకి మారిపోయాయి.రాజకీయపార్టీలు, స్వచ్ఛందసంస్థలు కూడా తెలంగాణ స్టేట్ పేరుతోనే కొత్త నామకరణం చేసుకున్నాయి. అయినప్పటికీ జాతీయ కాంగ్రెస్ పార్టీ మాత్రం తెలంగాణ కాంగ్రెస్ విభాగానికి తెలంగాణ రాష్ట్రకాంగ్రెస్ కమిటీ అని కాకుండా తెలంగాణ ప్రదేశ్‌కాంగ్రెస్ కమిటీ పేరుతోనే రాష్ట్ర పార్టీని కొనసాగించడంసరికాదు. ఇప్పటికైనా తెలంగాణ కాంగ్రెస్‌సీనియర్ నేతలు ఆలోచించి టిపిసీసీ పేరుని టిఎస్‌సిసి పేరుగా మార్చాలి.

- పసునూరి శ్రీనివాస్, మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

### ప్రజలు బుద్ధిచెప్పారు

మునుగోడులో గెలుపుకోసం బిజెపి తీవ్రంగా ప్రయత్నించింది. కేంద్ర మంత్రులు రాష్ట్ర నాయకులు నెలరోజుల నుంచి మునుగోడులో తిష్టవేసుకూర్చున్నారు. లెక్కలేనన్ని బహిరంగ సభల్లో పాల్గొని ప్రసంగించారు. ఇంటింటికి తిరిగి ప్రచారం చేసారు. ఇంతేకాక విచ్చలవిడిగా డబ్బులు, మద్యం, మాంసం పంపిణీ చేశారు. ఇన్నిచేసినా ఉప ఎన్నికలో బిజెపి గెలవలేకపోయింది. ఆ పార్టీ అభ్యర్థి రెండో స్థానం మాత్రం దక్కించుకోగలిగారు. రాజగోపాల్‌రెడ్డి మునుగోడులో గల పేరు ప్రతిష్టలు అక్కడి ప్రజలకు ఆయనపై గల ప్రేమాభిమానాలే అందుకు కారణం. ఉప ఎన్నికను బిజెపి అనవసరంగా తెచ్చిపెట్టింది. అందుకు తగ్గ మూల్యం చెల్లించుకుంది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### మధ్యాహ్నభోజన నాణ్యత పెరగాలి

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నభోజన పథకం అమల్లో పలుఅవకతవకలు జరుగుతున్నట్లు విజిలెన్స్ తనిఖీల్లో వెల్లడయింది. భోజనం నాసిరకంగా ఉండటంతో చాలా మంది విద్యార్థులు ఇంటినుంచిభోజనం తీసుకువస్తున్నట్లు గుర్తించారు. సమస్యకు మరోకోణం ధరలు పెరిగినా ప్రభుత్వం నిర్వాహకులకు ఆ మేరకు పెంచకపోవడం, సకాలంలో బిల్లులు చెల్లించకపోవడం ప్రధాన కారణాలు. వాస్తవ పరిస్థితి ఇలాఉంటే ప్రభుత్వంజగనన్న గోరుముద్దలు,విద్యారంగంలో విప్లవాత్మక మార్పులంటూ కోట్ల రూపాయలతో ప్రకటనలు ఇవ్వడం సిగ్గుచేటు.

-జి.భారతీదేవి, ఏలూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఫలితాలు అన్ని పార్టీలకు మును(పటి)గోడే

**మునుగోడులో ఉప ఎన్నికలకు ముందు టిఆర్ఎస్ ఒక్కమారే గెలిస్తే,వామపక్షాలకు ఐదుసార్లు గెలిచిన చరిత్ర ఉంది. ఈవిజయాలను పరిగణనలోకి తీసుకొని ఇక్కడ వామపక్షాలే పోటీకి సిద్ధమై, కెసిఆర్ మద్దతు కోరుంటే మునుగోడు ఉపఎన్నిక చరిత్ర మరోలా ఉండేది. బిజెపి బలపకుండా ఉండడానికి టిఆర్ఎస్‌కు మద్దతిచ్చినట్లు వారు సమర్థించుకుంటారు. అయితే ఇంతకాలం కెసిఆర్ ప్రభుత్వంపై వారు చేసిన విమర్శలన్నీ ఒప్పుఅవుతాయా? టిఆర్ఎస్‌తో ఉంటూనే ప్రజాసమస్యలపై నిలదీస్తామంటారు. టిఆర్ఎస్‌తో జతకట్టినప్పటి నుండి వారు రాష్ట్రప్రభుత్వ వైఫల్యాలపై కంటే కేంద్రప్రభుత్వ వైఫల్యాలనే ఎత్తిచూపిస్తున్నారనేది బహిరంగ రహస్యం.వచ్చే సాధారణ ఎన్నికల్లో కూడా టిఆర్ఎస్ వామపక్షాల మధ్య అవగాహన ఉంటుందనే వార్తలొస్తున్నాయి. అప్పుడు మళ్లీ ఈ వామపక్షాలు కొన్ని స్థానాలకే పరిమితమవడం ఖాయం.**

ఐ.వి. మురళీకృష్ణ శర్మ

దేశంలోనే అత్యంత ఖరీదైన మునుగోడు ఉప ఎన్నికల హడావుడి ముగియడంతో ఇప్పుడురాష్ట్రంలో భవిష్యత్ రాజకీయాలపై చర్చలు మొదలయ్యాయి. మునుగోడు ఎన్నికల ఫలితాల ప్రభావంతో రాబోయేకాలంలో రాష్ట్ర రాజకీయాలు ఎలా ఉండబోతున్నాయనే ఆసక్తికరమైన చర్చప్రారంభమైంది. టిఆర్ఎస్, కాంగ్రెస్, వామపక్షాలకు మునుగోడు బలమైన నియోజకవర్గం. 2018 సాధారణ ఎన్నికల్లో 12వేల ఓట్లు మాత్రమే సాధించి బిజెపి బలం నామమాత్రమే అయినా ఆ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి వ్యక్తిగతంగా పట్టుఉంది. 2014లో 38వేల ఓట్లమెజార్టీ సాధించిన కూసుకుంట ప్రభాకర్‌రెడ్డి ఇప్పుడు కెసిఆర్ మొదలుకొని మంత్రులు, పార్టీ రాష్ట్రయంత్రాంగం అంతా అస్త్రశస్త్రాలతో అదరగొట్టినా పదివేల మెజార్టీతో గట్టెక్కారు.బిజెపి రాష్ట్ర రాజకీయాల్లో బలోపేతం కావడానికి మునుగోడును ఒక ప్రయోగశాలగా చేసింది. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న రాజగోపాల్‌రెడ్డి ఓటమి చెందినా మరోవైపు రాష్ట్రంలో టిఆర్ఎస్‌కు మేమే ప్రత్యామ్నాయంగా ఆవిర్భవిస్తున్నాం అనే సందేశాన్ని మాత్రం బిజెపిఇవ్వగలిగింది. మునుగోడులో ఎంతో ఘనచరిత్ర ఉన్న కాంగ్రెస్ డిపాజిట్ కోల్పోవడం ఆ పార్టీకి కోలుకోలేని దెబ్బ. టిఆర్ఎస్ మునుగోడు ఉప ఎన్నికలను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఎన్నికల షెడ్యూల్‌కు ముందే ఓటర్లను ఆకట్టుకునేందుకు వరాలు గుప్పించింది. మద్యం, డబ్బు పంపిణీ విచ్చలవిడిగా పంచిందనే ఆరోపణలు ఈ పార్టీపై వచ్చాయి. మద్యానికి సంబంధించి స్వయానా మంత్రి మల్లారెడ్డి ఉన్న వీడియోలు సంచలనంగా మారాయి. టిఆర్ఎస్ అధికారాన్ని కూడా అనుకూలంగా మల్చుకుందనే వార్తలు రోజూ చూశాం. చివరికి ఎన్నికలరోజు కూడా ఓటు వేయని గ్రామస్తులకు అభివృద్ధి పనులకు సంబంధించి స్వయానా కెటిఆర్ ఫోనులో హామీ ఇచ్చిన ఘటనలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ విధంగా అర్థ, అంగ బలాన్ని టిఆర్ఎస్ పార్టీ దుర్వినియోగం చేసిందని ఆరోపణలు వచ్చాయి. వామపక్షాలకు సుమారుపాతిక వేల వరకు ఓటు బ్యాంకుండడంతో కెసిఆర్ ముందుచూపుతో వారితో జతకట్టారు. ఈ పరిణామాల మధ్య టిఆర్ఎస్ భారీ మెజార్టీతో విజయం సాధిస్తుందనే అంచనాలు ఏర్పడ్డా ఎన్నికల ఫలితాలు మాత్రం టిఆర్ఎస్ ఊహించిన స్థాయిలో లేవనే చెప్పవచ్చు. గ్రామీణస్థాయిలో కూడా టిఆర్ఎస్‌కు బిజెపి సవాలు విసిరింది. ఈ ఫలితం ప్రభావం ఆ పార్టీపై వచ్చే సాధారణ ఎన్నికల్లో తప్పకుండా ఉంటుంది. రెండుసార్లు రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్‌పై ప్రభుత్వ వ్యతిరేకత ప్రారంభమైందనడానికి ఈ ఫలితాలు నిదర్శనం. ఒక ఎన్నికపై ఇంత దృష్టిపెట్టిన ఆ పార్టీ వచ్చే సాధారణ ఎన్నికల్లో అన్ని నియోజకవర్గాలపై ఈ విధంగా కేంద్రీకరించడం సాధ్యం కాదు. 2018 ఎన్నికల తర్వాత ఇతర పార్టీల నుండి ఎమ్మెల్యేలు టిఆర్ఎస్‌లో చేరడంతో ఆయా నియోజకవర్గాల్లో అప్పుడు ఓడిపోయిన టిఆర్ఎస్ అభ్యర్థుల అసంతృప్తి నెలకొంది. వీటన్నింటిని పరిగణనలోకి తీసుకుంటే మునుగోడులో గెలిచినా టిఆర్ఎస్‌కు అంతర్గతంగా హెచ్చరిక సూచనలే కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో బిజెపిది బలం కాదని ప్రచారం చేయడానికి మాత్రం అనుకూల పరిస్థితులు కెసిఆర్ బృందానికి ఏర్పడ్డాయి. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఒక సీటు మాత్రమే గెలిచి ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్న బిజెపికి 2019లోక్‌సభ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా వీచిన మోడీ అనుకూల పవనాలతో నాలుగు లోక్‌సభ స్థానాలను గెలిచింది.దుబ్బాక, హుజురాబాద్ ఉపఎన్నికలు, గ్రేటర్ ఎన్నికల ఫలితాలు కలిసి వచ్చాయి. ఈ విజయాలతో దూకుడు ప్రదర్శించిన బిజెపి మరింత ఎదగాలనే భావనతో మునుగోడు ఎన్నికను ఏరికోరి తెచ్చుకుంది. నియోజకవర్గం అభివృద్ధికోసమే తాను రాజీనామా చేసినట్టు రాజగోపాల్‌రెడ్డి చెప్పినా కాంట్రాక్టులకోసమే ఆయన పార్టీమారారనే విషయాన్ని టిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలు ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి ఇవి అనవసర ఎన్నికలనే అభిప్రాయం ప్రజల్లో తీసుకురాగలిగాయి. గంపగుత్తుగా కాంగ్రెస్ నేతలు,ద్వితీయశ్రేణి నాయకులు పార్టీ మారుతారని బిజెపి భావించినా రాజగోపాల్‌రెడ్డి అనుచరులు, అభిమానులు తప్పపూర్తిస్థాయిలో కాంగ్రెస్ కార్యకర్తలు రాలేదు. టిఆర్ఎస్‌తో పోటీపడుతూ బిజెపి కూడా మద్యం, డబ్బు పంపిణీ చేసిందనే ఆరోపణలు వచ్చాయి. మునుగోడు ఎన్నికల్లో విజయం సాధిస్తేరాష్ట్రవ్యాప్తంగా టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలలోని అసంతృప్తి నేతలతోపాటు వివిధ సామాజిక వర్గనేతలు పార్టీలో చేరుతారని ఆ పార్టీ ప్రణాళికలు రూపొందించింది. కానీ తానొకటి తలిస్తే దైవం ఒకటి తలచినట్టు మునుగోడులో బిజెపి ఓటమి రాష్ట్రంలో ఆపార్టీ విస్తరణకు కాళ్లకు బంధాలేసినట్టు అయింది. బిజెపి ఓటమితో ఆపార్టీలోకి చేరుదామనుకునే నేతలు ఆలోచించుకోవాల్సిన పరిస్థితులుఏర్పడ్డాయి. బిజెపిలో చేరాలనుకునేవారు వేచిచూసే ధోరణిలో ఉన్నారు. అదీగాక ఆపరేషన్ ఫాంహౌస్ ఘటనతో కూడా జంకుతున్నారు.మునుగోడు ఎన్నికల్లో అన్ని విధాలా నష్టపోయింది నిస్సందేహంగా కాంగ్రెస్ పార్టీయే. గతంలో నియోజకవర్గంలో ఆరుసార్లు విజయంసాధించి కాంగ్రెస్ ఇప్పుడు డిపాజిట్ కోల్పోవడం స్వయంకృతాపరాధమే. రేవంత్‌రెడ్డి పార్టీ రాష్ట్ర పగ్గాలు చేపట్టి నుండి పార్టీలో మొదలైన వర్గపోరు మునుగోడు ఎన్నికతో పరాకాష్ఠకు చేరింది. అభ్యర్థి ఎంపిక నుండి ప్రచారం వరకూ అన్ని అంశాలలో అసంతృప్తులు బట్టబయలయ్యాయి. ఉమ్మడి నల్గొండ జిల్లాలో పార్టీకి కీలక నేతలున్నా మునుగోడులో ఘోర పరాజయం పార్టీకి కోలుకోలేని దెబ్బే. 2014లో ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన స్రవంతికి 27వేల ఓట్లురాగా ఇప్పుడు 23వేల ఓట్లే రావడం ఇక్కడ గమనార్హం. రేవంత్‌రెడ్డి విస్తృతంగా ప్రచారం చేసినా లాభం లేకుండాపోయింది. ఎన్నికలకు ముందే తనను,పార్టీని అణగదొక్కడానికి టిఆర్ఎస్, బిజెపి పార్టీలతో కొందరు కాంగ్రెస్ నేతలు చేతులు కలిపారని రేవంత్ కన్నీరు పెట్టారు. ఈ ఎపిసోడ్‌తో ఆయనకు ఎంత సానుభూతి వచ్చిందో అటుంచితే ఎన్నికకు ముందే ఆయన చెతులెత్తేశారనే సంకేతాలు వెళ్లడంతో పార్టీ అభిమానులు, తటస్థంగా ఉన్న ఓటర్లు, ప్రభుత్వ వ్యతిరేకుల ఓట్లు బిజెపికి బదిలీ అయి కాంగ్రెస్ ధరావత్తు కోల్పోవడానికి కూడా కారణమయ్యాయి. కాంగ్రెస్ నేతల అంతర్గత రాజకీయాలకు పార్టీఅగ్రనేత రాహుల్‌గాంధీ జోడోయాత్ర కూడా తోడయింది. ఎన్నికల ప్రచారంపై ఆసక్తి లేనివారు మునుగోడు కాకుండా జోడోయాత్ర సాకుతో పలాయనం చిత్తగించారు. దేశవ్యాప్తంగా పాదయాత్ర చేస్తున్న రాహుల్ గాంధీ రాష్ట్రంలో ఉన్నప్పుడే ఈ ఎన్నికల్లో ఆ పార్టీ డిపాజిట్ కోల్పోయిన ఫలితం రావడం యాదృచ్ఛికమే అయినా ఆయనకు ఇబ్బందికరమైన అంశమే. టిఆర్ఎస్‌లోని అసంతృప్తి నేతలకు రాష్ట్రంలో సంస్థాగతంగా బలంగాఉన్న కాంగ్రెస్ ఒక ఆశాజనకంగా ఉండేది.అయితే ఉపఎన్నికల్లో ఆ పార్టీవరుసగా పరాజయాలు పాలుకావడంతో కాంగ్రెస్‌ను ప్రత్యామ్నాయంగా భావిస్తున్న వారు మరోదారి చూసుకునే అవకాశాలున్నాయి. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ బలహీనపడుతున్న ప్రస్తుత దశలో బిజెపి వెంటఉంటే లాభదాయకమని తటస్థ నేతలు భావిస్తారు.మతతత్వ పార్టీ అయిన బిజెపిని అడ్డుకుంటామనే వామపక్షాలు ఎంఐఎంకు మిత్రపక్షంగా ఉన్నటిఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వడం అవకాశవాదమే.మునుగోడులో ఉప ఎన్నికలకు ముందు టిఆర్ఎస్ ఒక్కమారే గెలిస్తే,వామపక్షాలకు ఐదుసార్లు గెలిచిన చరిత్ర ఉంది. ఈవిజయాలను పరిగణనలోకి తీసుకొని ఇక్కడ వామపక్షాలే పోటీకి సిద్ధమై, కెసిఆర్ మద్దతు కోరుంటే మునుగోడు ఉపఎన్నిక చరిత్ర మరోలా ఉండేది. బిజెపి బలపకుండా ఉండడానికి టిఆర్ఎస్‌కు మద్దతిచ్చినట్లు వారు సమర్థించుకుంటారు. అయితే ఇంతకాలం కెసిఆర్ ప్రభుత్వంపై వారు చేసిన విమర్శలన్నీ ఒప్పుఅవుతాయా? టిఆర్ఎస్‌తో ఉంటూనే ప్రజాసమస్యలపై నిలదీస్తామంటారు. టిఆర్ఎస్‌తో జతకట్టినప్పటి నుండి వారురాష్ట్రప్రభుత్వ వైఫల్యాలపై కంటే కేంద్రప్రభుత్వ వైఫల్యాలనే ఎత్తిచూపిస్తున్నారనేది బహిరంగ రహస్యం.వచ్చే సాధారణ ఎన్నికల్లో కూడా టిఆర్ఎస్ వామపక్షాల మధ్య అవగాహన ఉంటుందనే వార్తలొస్తున్నాయి. అప్పుడు మళ్లీ ఈ వామపక్షాలు కొన్ని స్థానాలకే పరిమితమవడం ఖాయం. ●





# పోషకాహారలోపం మహిళలకు శాపం

ఐ.పి.రావు

పురాతన కాలంగా మనదేశం పితృస్వామిక కుటుంబ వ్యవస్థ. దీనిలో భాగంగానే దాదాపు ప్రతీఇంట్లో పురుషులు, ఇంట్లో పెద్దలు భోజనాలు అయ్యాక మాత్రమే, మహిళలు ఆఖరున భోజనం చేయడం అలవాటుగా వస్తున్నది. కుటుంబ పనిభారం అధికంగా ఉండుట జరుగుతుంది. దీంతో మిగిలిన ఆహారం భుజించడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు లభించకపోవడంతో తరచూ అనారోగ్యాలకు గురవుతున్నారు. ముఖ్యంగా మైక్రో న్యూట్రీషన్లు అనగా ఐరన్, జింక్, ఫోలిక్ వంటివి లభించక బలహీనత ఏర్పడుతుంది.దేశవ్యాప్తంగా మహిళలు, బాలికలు రక్తహీనతతో బాధపడుతున్నారు అని ఇటీవల జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వేతెలిపింది. ఇక కోవిడ్ కారణంగా చాలామంది ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోల్పోవడం వల్ల చాలా కుటుంబాల్లో మూడు పుటలా తిండిలేని స్థితిలో ఉండటంతో, మహిళలు ఆరోగ్యపరిస్థితి క్షీణిస్తుంది అని వైద్యనిపుణులు చెబుతున్నారు. సంపాదన లేమి కారణంగా మహిళలకు స్వయం సమృద్ధి లేకపోవడంవల్ల సరైన ఆహారం అందుటలేదు. చాలా కుటుంబాల్లో వేతన జీవులు మగవారే. దీంతో మహిళలు తమకు కావలసిన ఆహారం,ఆరోగ్య అవసరతలు తీర్చుకోవడానికి మగవారిపై తరచూ ఆధారపడి ఉండుట వలన వీరి జీవితాలు అసంపూర్ణంగా ఉండుట గమనార్హం. ఒకవేళ ఏ రకమైన ఉపాధి కార్యక్రమాల్లో పాల్గొన్నా, నేటికీ పురుషులతో సమానంగా మహిళల వేతనాలు సౌకర్యాలు పొందుట లేదు. అసంఘటిత రంగంలో, వ్యవసాయరంగంలో ఈ వివక్షత ఎక్కువగాకొనసాగుతోంది. నిరక్షరాస్యత, బాల్యవివాహాలు, కుటుంబ కట్టుబాట్లు, సామాజిక అంశాలు మహిళల విషయంలో పెద్దపాత్ర పోషించుటచే నేటికీ ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో మహిళలు, బాలికలు వెనుకంజలో ఉంటున్నారు.పురుషులతో సమానంగా మహిళలకు ఆస్తి విషయాల్లో సమాన హక్కులున్నా, సుప్రీంకోర్టు తీర్పులు ఉన్నా నేటికీ అవి అన్నియు నీటిమీదరాతలే అన్నట్లు ఉన్నది. మహిళలు, బాలికలు పట్ల వివక్షత కుటుంబస్థాయి నుంచి కొనసాగుతున్న వైనం. పురుషాధిక్య సమాజంలో మహిళలకు రక్షణ, విద్య,వైద్యం, స్వయం సమృద్ధి, స్వావలంబన సాధించాలంటే పురుషుల ఆలోచనాధోరణి మారాలి. మహిళలు విద్య అభ్యసించాలి. ప్రభుత్వాలు కోర్టులు కలిగించిన సౌకర్యాలు, ఉత్తర్వులు మహిళలు సాధ్యమైనంత త్వరగా అవగాహన చేసుకోవాలి. వారి జీవితాలు వెలుగుమయం చేసుకోవాలి. ప్రభుత్వాలు, పోలీసు, న్యాయవ్యవస్థ మహిళలు బాలికలకు రక్షణ భద్రత కల్పించాలి. ఇప్పటికే ఆరోగ్యం చికిత్సలు,అమ్మఒడి,బాలింతలకు పోషకాహారం, విద్యాసౌకర్యాలు,మధ్యాహ్నభోజన పథకం ద్వారా చిక్కీలు, గుడ్లు అందించడం శుభపరిణామం.అలాగే శానిటరీ నేపకిన్స్ వంటివి అందించుట జరుగుతుంది.ఎంత తిన్నాం అని కాకుండా ఏమితిన్నాం అనే భావన అందరిలోరావాలి. శరీరానికి అవసరమైన పోషకాలు ప్రాధాన్యంగా ఆహారం తీసుకోవాలి. అయితే ప్రస్తుతం ఉన్న అధికధరలు, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటివి కుంగదీస్తున్నాయి. పేదరికం రోజురోజుకు పడగ విప్పి నాట్యం చేస్తున్నది. వారానికి ఒక రోజు కూడా పని దొరకని పరిస్థితుల్లో అనేక కుటుంబాలు కొట్టుమిట్టాడుతున్న తరుణంలో ఉన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ముఖ్యంగా పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం ద్వారా మరెన్నో నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలి. భవిష్యత్తులో భారత్ జనరేషన్ తరం బలంగా ఉండాలంటే మహిళల ఆరోగ్యం, శక్తిమీదనే ఆధారపడి ఉంటుంది అనే విషయాన్ని మరువరాదు. లేనియెడల భవిష్యత్తు తరం బలహీనంగా మారుట తథ్యం. అనారోగ్యంతో బాధపడుతూ రోగాలతో, నిసత్తువతో నీళ్లేనమిలే పరిస్థితి ఏర్పడుతుంది. దీనినిఅధిగమించడానికి ముఖ్యంగా మహిళలు,బాలికలుఆరోగ్యం పట్ల కుటుంబ సభ్యులు ముఖ్యంగా ప్రభుత్వాలు సరైన చర్యలు చేపట్టాలి. విద్యవైద్యం మహిళాసంక్షేమ పథకాల పట్ల ఎక్కువ నిధులు మంజూరు చేయాలి. పురుషులు, మహిళలు సమానమే అనేభావన ఇంటి నుంచి ప్రారంభంకావాలి. ముఖ్యంగా గృహహింస విడనాడాలి.మహిళలు లేకపోతే పురుషులు మనుగడేలేదని గ్రహించాలి.సాటిమానవుల వలే మహిళలను చూసేవిధానం అందరిలోరావాలి.మహిళలను దేవతలువలే చూసే ఈ దేశంలో, మహిళలపట్లమగవారిలో ఉన్నవివక్షత ఇకనైనా తొలగిపోవాలి.●




# పరస్పర హనన విధానాలతో మానవాళికి ముప్పు

బి.లలితానంద ప్రసాద్

ప్రపంచ ఆర్థికం మరోమారు సంక్షోభం ఎదుర్కొంటుంది. ఈసారి ప్రచ్ఛన్న యుద్ధ అనంతరం ప్రపంచమంతా పరస్పర సహకార లోపం వలన ఇప్పటి వైఫల్యం మరింత క్లిష్ట పరిస్థితిగా మారింది. గతంలోలాగా సహకారానికి బదులు సంపన్న శక్తివంత దేశాలు ఇప్పుడు ఒకరినొకరు కుదించుకునే ప్రయత్నాలూ ఎంతకు ముగియని ఆర్థిక సంక్షోభాలకు కారణం అవ్వడం ఎంతైనా దురదృష్టకరం.ఇది మానవాళికి ఎంతో ముప్పు. ఎంతగానో అభివృద్ధి నిరోధకం. బహురూపాల ఈ రిణామాలు ప్రపంచ మానవాళి అందరికీ ప్రమాదకరం, ఆందోళనకరం.ఈ అవాంఛిత పరిణామాల్ని పీటర్సన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఎకనమిక్స్ ప్రెసిడెంట్ అయిన ఆడమ్ పోసిన 'ఆర్థిక అంశాలను ఒక స్థాయిలో ఇంతగా ఆయుధీకరించడం గత దశాబ్దాల్లో బహుశా ఎన్నడూ చూడలేదు' అన్నారు. "మనకు జీ-20 ఆర్థిక వ్యవస్థలు మరో జి-20 ఆర్థికవ్యవస్థలకు హాని కలిగించేవిగా ఉన్నాయి.ఇది ఒక విభిన్న ప్రపంచం' అని విపులీకరించారు. ఇటీవల ముగిసిన జీ-20 దేశాలసమావేశం వీటికి ఎలాంటి పరిష్కారాలు చూపించనున్నదో మన దేశ నేతృత్వంలో అని ఆసక్తితో వేచి చూస్తుంది ప్రపంచమంతా.యూరోప్ ఇప్పటికే ఆర్థిక మాంద్యంలో కొట్టుమిట్టాడుతోంది. అందుకు పెరిగిన ధరలతో పాటు రష్యా నుంచి తగ్గిపోయిన సహజ వాయువు సరఫరా రష్యా ఇంధన సప్లై పై యూరోపు నిషేధాల కారణమని ఆర్థికవేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఇదే సమయంలో యూరోపియన్ సెంట్రల్ బ్యాంకు కీలక వడ్డీరేట్లను 1.75 శాతం పెంచింది గతంలోని 0.75 శాతం నుండి. దీనికి ద్రవ్యోల్బణం నివారణ కారణంగా చెబుతున్నారు.ఇప్పుడు యూకేలో గత 41సంవత్సరాలలో ఎన్నడూ లేనంత అధిక ద్రవ్యోల్బణం ఉంది. ఈ వడ్డీల ప్రభావం ఉత్పత్తి వ్యయంపై మరింతగా చూపక మానదు. అమెరికా వాణిజ్య విభాగం గత నెల మొదటివారంలో ప్రకటించిన ప్రకారం ద్రవ్యోల్బణంతో సవరించిన జి.డి.పి.2.6 శాతం ఈ సంవత్సరం సెప్టెంబరులో ముగిసిన మూడోక్వార్టర్లో పెరిగినట్లు పేర్కొన్నారు. ఇది గత రెండు క్వార్టర్లో లేక తొలి అర్థ సంవత్సరంలో తగ్గిన జిడిపితో పోల్చినప్పుడు మెరుగుదల. కానీ అక్కడ వినియోగ వ్యయం కొనుగోలు శక్తితగ్గడంతో మందగించింది. ట్విట్టర్, అమెజాన్, మెటా లాంటి అనేక పెద్దసంస్థలు సైతం పెద్దసంఖ్యలో ఉద్యోగులను తొలగించే ప్రయత్నాలు ముమ్మరం చేయడంతో ఇవి అనేక దుష్పరిణామాలకు దారితీస్తున్నాయి. వేతనాలు లేక పెరగక అక్కడ హౌసింగ్ కుదించుకుపోయింది. ఈ పరిణామాలు అక్కడ మరోసారి ఆర్థిక బలహీనతలు చూపిస్తున్నట్లు ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఫెడరల్ రిజర్వ్ పెంచిన వడ్డీరేట్లు గృహ నిర్మాణంపై ప్రతికూలంగా ప్రభావితం గావిస్తుంది. అదే విధంగా చమురు ధరలు వేసవి అనంతరం తిరిగి పెరగడం ప్రారంభించాయి.ఈ సమస్యల్లో అంతర్లీనంగా సౌదీఅరేబియా ప్రమేయంఉంది.అమెరికా ఎంత మొరపెట్టుకున్నా వినకుండా మొహం చాటు చేసింది. వారి కోరిక మన్నించలేదు. పైగా వ్యతిరేకంగా వ్యవహరించింది. వారి చమురు ఉత్పత్తి పెంచకపోగా తగ్గించింది.పర్యవసానంగా అమెరికా తన ఆయిల్ ఉత్పత్తి పెంచుకోకతప్పలేదు. అది ద్రవ్యోల్బణానికి ఆజ్యం పోసింది. ఇప్పుడు అక్కడ ద్రవ్యోల్బణం గత నలభై సంవత్సరాలలో ఎన్నడూ లేనంతా ఉంది. ఈ పరిణామాలతో ఉభయ దేశాలు తమ దీర్ఘకాల వ్యూహాత్మక పొత్తుపై పునరాలోచన దిశగా పయనించడం తాజా పరిణామం. ఒకప్పటి అంతర్జాతీయ పరస్పర సహకార వికాసం అంతా కనుమరుగై పరస్పరం పరిహారించే కపట, స్వార్థ వ్యూహాలు తెర పైకి వచ్చి ద్వంద్వ ప్రమాణాల గజ్జె కట్టి నాట్యం చేస్తున్నాయి. పరస్పర హననం గావించుకునే ఈ ప్రయత్నాల్లో మానవాళి అంతాఅనుదినం అనంత విపత్కర పరిస్థితులను ఎదుర్కోక తప్పడంలేదు. వీటికి కారకులెవరయినా ఫలితం మాత్రం ప్రతిఒక్కరు నిత్యం ఏదో రూపంలో అనుభవిస్తూనే ఉన్నారు. వీటి కారణంగా ప్రతిచోట ఉత్పత్తి, లాభాలు తరిగిపోవడం, నిరుద్యోగం పెరగడం సర్వసాధారణమైంది. ఏక కాలంలో అనేక దేశాలలో ఈ పరిణామాలు వేతనాలతో పాటు స్టాక్ మార్కెట్ల పైన, పరోక్షంగా జన జీవనంపైనా పడటం గమనార్హం. ప్రపంచ ఆర్థిక ఉద్రిక్తతలకు మరో మూల కారణం 'ఫెడరల్ రిజర్వ్'. అది తన వాణిజ్య భాగస్వాముల్ని తక్కువ చేయకున్నా ప్రపంచ వ్యాప్తంగా వాటి వృద్ధికి దోహదపడింది తక్కువ.వడ్డీరేట్లు పెంచడం ద్వారా వినియోగ డిమాండ్ తగ్గడానికి కారణమైంది. దీంతో మూడోక్వార్టర్లో దిగుమతులు గణనీయంగా తగ్గాయి. అమెరికాతో పాటు ఈ ఫెడ్ రిజర్వ్‌వడ్డీరేట్లు పెంపు విశ్వవ్యాపిత పరిణామాలకు కారణమైంది. ఇతర దేశాల్లోని ఇంత కాలంగా ఉన్న ద్రవ్య పెట్టుబడులు ఇక ఆ దేశాలను వదిలి బాండ్లు, డిపాజిట్ల రూపంలో అమెరికాకి ప్రవహిస్తాయి. దీని పర్యవసానంగా ఆయా దేశాల కరెన్సీ మారకం విలువ తగ్గి డాలర్ విలువ పెరుగుతుంది. పర్యవసానంగా ఆయా దేశాలవారు ఇంతవరకూ చెల్లించే వాటికి అదనంగా ఇంధన, ఆహార, ఇతరఅవసరాలకి చెల్లించాల్సివస్తోంది. అందునా ఆ ధరలు డాలర్లపై ఆధారపడి ఉన్నప్పుడు మరింతగా. దీనితో కొన్ని దేశాల సెంట్రల్ బ్యాంకులు తమ మారకపు విలువ పతనం నిలుపుకునే ప్రయత్నంలో భాగంగా వారివడ్డీరేట్లనుపెంచుతున్నారు. అది అంతిమంగా వారివారి ఆర్థిక వ్యవస్థల పైన వివిధ రూపాలలో ప్రభావితమవుతుంది.ఏ రూపంలో, ఏ స్థాయిలో, ఎక్కడైనా, ఏ అంశానికి సంబంధించిన పరస్పర హనన ప్రయత్నాలూ ఉభయులకు ఉపయోగించవు. పైపెచ్చు వారితో పాటు మిగతా ప్రపంచానికి దీర్ఘకాల తీవ్రహాని కలుగజేస్తాయి. ఈ సదవగాహన, విజ్ఞత, వివేకాలు విధాన నిర్దేశకులకి తప్పనిసరిగా ఉండి తీరాలి. అప్పుడే వారు తమ ప్రజలకు నిజాయితీగా, సమర్థవంతంగా తగిన మేలు చేయగలరు. ఇక సరఫరా గొలుసులకు చెందిన ప్రతిబంధకాలు అనేకం. ఇప్పుడు సడలి మెరుగుదల కనిపిస్తుంది. ఈ కారణంగా విశ్వవ్యాప్త వాణిజ్యంలో ధరల పెరుగుదల ఒత్తిళ్లను తగ్గించే అవకాశం ఉంది. ●

# ఎన్నికల బాండ్ల చెల్లుబాటుపై విచారణకు సుప్రీం సమ్మతి

## అన్ని పెండింగ్ పిటిషన్లపై డిసెంబరు ఆరున విచారణ



న్యూఢిల్లీ, నవంబరు 22: ఎలక్టోరల్‌బాండ్ల జారీని సవాల్‌చేస్తూ దాఖలయిన పిటిషన్‌ను విచారించేందుకు సుప్రీంకోర్టు సమ్మతించింది. వచ్చేనెల ఆరవ తేదీ ఈ బాండ్లకు సంబంధించిన అన్ని పిటిషన్లను కలిపి విచారణచేయనున్నట్లుప్రకటించింది. అంతేకాకుండా ఎన్నికల బాండ్లజారీని మరో 15 రోజులు పొడిగిస్తూ జారీచేసిన నోటిఫికేషన్‌ను కూడా సవాల్‌చేస్తూ దాఖలయిన పిటిషన్‌ను కూడా అదేరోజు విచారణచేయనున్నట్లు బెంచ్‌ప్రకటించింది. చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ హిమాకోహ్లీ, జెబి పార్ధీవాలాలతోకూడిన బెంచ్ కాంగ్రెస్ నేత జయఠాకూర్ దాఖలుచేసిన పిటిషన్‌తోపాటు ఇతర పెండింగ్ పిటిషన్లు అన్నింటినీ కూడా విచారణచేస్తామని ప్రకటించింది. అలాగే 2018 ఎన్నికల బాండ్లపథకం విడుదలను, చెల్లుబాటును సవాల్‌చేస్తూ ఈ పిటిషన్లు దాఖలయ్యాయి. నగదు విరాళాలకు ప్రత్యామ్నాయంగా ఎలక్టోరల్ బాండ్లను రాజకీయ పార్టీలకు విరాళాలిచ్చేందుకు కేంద్రం నోటిఫైచేసింది. 2018 జనవరి రెండోతేదీని బాండ్ల జారీని కేంద్రం నోటిఫైచేసింది. ఈస్కీంలో ఎన్నికల బాండ్లను ఒక వ్యక్తి లేదా ఒక సంస్థ భారత ప్రభుత్వం గుర్తించినదై ఉండాలి. వ్యక్తి భారతీయ పౌరుడై ఉండాలి ఎవ్వరైనాసరే విరాళాలకు బాండ్లను కొనుగోలుచేయవచ్చని తేలింది. ప్రజాప్రతినిధ్య చట్టం 1951 సెక్షన్ 29ఎ కింద బాండ్లజారీని చట్టబద్ధంచేసింది. ఎన్నికలు జరగనున్న అసెంబ్లీలపరిధిలో ఈ బాండ్ల జారీ గడువును 18 నెలలపాటు పెంచింది. ఇటీవలే తాజా నోటిఫికేషన్‌జారీచేస్తూ కేంద్రం ఈ ఎన్నికల బాండ్లపథకం మరో 15రోజులపాటు పెంచింది. కాంగ్రెస్ నేత జయాఠాకూర్ ఈ నోటిఫికేషన్‌ను సవాల్‌చేసింది. జస్టిస్ బిఆర్ గవాయితోఉన్న మరో బెంచ్ పెండింగ్‌లో ఉన్న పిటిషన్లు ప్రజాప్రయోజన వ్యాజ్యాలను స్తంభింపచేసింది. స్వచ్ఛంద సంస్థ ఎడిఆర్‌తోపాటు సిపిఎం మరికొందరు పిటిషనర్లు ఈ నోటిఫికేషన్‌ను సవాల్‌చేసారు. గత అక్టోబరు 14వ తేదీ కేంద్రం బెంచ్‌కు ఈ ఎలక్టోరల్ బాండ్లపై వివరణ ఇచ్చింది. ఎంతో పారదర్శకంగా రాజకీయ విరాళాలకు ఈపథకం తెచ్చామని, దీనివల్ల ఎలాంటి నల్లధనం, లెక్కలు తేలని గుప్తధనం చట్టబద్ధం అయ్యే అవకాశం ఉండదని వివరించింది. విరాళాల స్వీకరణ కూడా ఎంతో పారదర్శకంగా ఉందని వివరించింది. దశలవారీగా అన్నింటినీ వివరిస్తామని చెప్పిన కేంద్రం ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎలాంటి విఘాతం ఉండదని వాదించింది. ప్రభుత్వం తరపున సొలిసిటర్‌జనరల్ తుషార్‌మెహతా వాదనలు వినిపించారు. ఎడిఆర్ తరపున న్యాయవాదిప్రశాంత్‌భూషణ్ తన వాదనలు వినిపించారు. పిటిషన్లనఅన్నింటినీ మొత్తం వచ్చేనెల ఆరవ తేదీ విచారిస్తామని చట్టబద్ధమా కాదా లేక పారదర్శకత ఉన్నదా లేదా అన్నది పరిశీలించనున్నట్లు వెల్లడించింది. అంతేకాకుండా ఈ బాండ్లస్కీం విచారణను విస్తృత ధర్మాసనానికి బదలీచేసింది. అంతకుముందు ప్రశాంత్‌భూషణ్ తాము దాఖలుచేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని అత్యవసర విచారణచేయాలనికోరారు. గత ఏడాది అక్టోబరు నాల్గవ తేదీ లిస్ట్ అయిందని, అత్యవసర విచారణచేయాలని కోరారు. సర్వోన్నత న్యాయస్థానం ఎన్నికల బాండ్లపథకంపై స్టే ఇచ్చేందుకు గతంలో నిరాకరించింది. ఈకేసును మరింత లోతుగా విచారణచేయాల్సి ఉందని, కేంద్రం, ఎన్నికల సంఘాలు కొన్ని కీలక అంశాలను లేవనెత్తినందున ఇప్పటికిప్పుడు స్టే ఇవ్వలేమని న2019 ఏప్రిల్‌నెలలోనే స్టేకు నిరాకరించింది. కేంద్రం, ఎన్నికలసంఘాలు రెండు కూడా విభిన్న వాదనలు వినిపించాయి.

# అసోం, మేఘాలయ సరిహద్దుల్లో హింస

## అటవీ గార్డు సహా ఆరుగురు మృతి

## సరిహద్దు జిల్లాల్లో హైఅలర్ట్



**షిల్లాంగ్, నవంబరు 22:** అస్సాం మేఘాలయ సరిహద్దుల్లో చెలరేగిన హింసలో ఒక అటవీశాఖ గార్డు సహా ఆరుగురు వ్యక్తులుచనిపోయారు. సరిహద్దుల్లోని పశ్చిమ కార్బిఇ ఆంగ్లాంగ్ జిల్లాలో ఈ తెల్లవారుఝామున హింస ప్రజ్వరిల్లిందని మేఘాలయ ముఖ్యమంత్రి కోన్రాడ్ సంగ్మా వెల్లడించారు. ఆరుగురిలో ఐదుగురు మేఘాలయ నివాసితులని ఒకరు అస్సాం అటవీశాఖ గార్డు అని తెలిపారు. అక్రమంగా కలపను తరలిస్తున్న ఒకట్రక్కును పట్టుకోవడంతోనే ఈ ఘర్షణ చెలరేగిందని తేలింది. ఈ సంఘటన తర్వాత అస్సాం పోలీసులు అన్ని జిల్లాల్లోను హై అలర్ట్‌ప్రకటించారు. మేఘాలయకు సరిహద్దుల్లో ఉన్న అన్ని జిల్లాల్లోనుశాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా గట్టిచర్యలు తీసుకున్నారు. అస్సాం అటవీశాఖ బృందం ముక్రు ప్రాంతంలో అక్రమ కలపను రవాణాచేస్తున్న ఒక ట్రక్కును నిలిపివేసారు. పశ్చిమ జైంతియా హిల్స్ జిల్లాకు వెళుతున్నట్లు గుర్తించారు. మేఘాలయలోని పశ్చిమ కార్బి ఆంగ్లాంగ్ ప్రాంతానికి వెళుతుండగా అస్సాం అటవీశాఖ అధికారులు గుర్తించ ఇపట్టుకున్నట్లు ఎస్‌పి ఇమాందాద్ ఆలి తెలిపారు. అయితే ట్రక్కును ముందుకు పోనిచ్చేందుకు ప్రయత్నించగా అటవీ శాఖ గార్డులు కాల్పులు జరిపారని, టైర్ల పంక్చరుతో నిలిచిందని అన్నారు. దీనితో వాహన డ్రైవర్, ఇతర సిబ్బంది మరొక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారని, మరికొందరు తప్పించుకున్నట్లు తెలిపారు. అటవీశాఖ గార్డులు జిరికెండింగ్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వడంతో పోలీసులు వెనువెంటనే ఆప్రాంతానికి చేరుకున్నారు. స్పాట్‌కువెళ్లినవెంటనే మేఘాలయనుంచి భారీ సంఖ్యలోప్రజలు డాగర్లతో వచ్చారు. ఉదయం ఐదుగంటల ప్రాంతంలో వీరంతా ఆప్రాంతానికి చేరుకున్నట్లు తెలిపారు.

ఈ మూకలు అటవీశాఖ గార్డులను ఘెరావ్‌చేసారని, అదుపులోకి తీసుకున్న అందరినీ వెంటనే విడుదలచేయాలని వారిపై దాడికి దిగారని ఎస్‌పి తెలిపారు. దీనితో పోలీసులు పరిస్థితిని అదుపుచేసేందుకు కాల్పులు జరపాల్సి వచ్చిందన్నారు. మేఘాలయలోని ఖాసి ఆతికి చెందిన ముగ్గురు, ఒక అటవీశాఖ హోంగార్డు ఈ సంఘటనలో చనిపోయారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉంది. అయితే అటవీగార్డు మిద్యాసింగ్ లేక్తే బుల్లెట్‌గాయంతో చనిపోయాడా మరే ఇతరకారణాలతోచనిపోయాడా అన్నది నిర్ధారణ కాలేదు. ఇరురాష్ట్రాలసరిహద్దుజిల్లాల్లోని పోలీసు స్టేషన్లు అన్నింటినీ అప్రమత్తంచేసి హై అలర్ట్ ప్రకటించారు. అయితే వాహనాల రాకపోకలకు మాత్రం ఎలాంటి ఆంక్షలు లేవు. అలాగే ప్రయాణీకుల రాకపోకలకు అంతర్‌రాష్ట్ర టసరిహద్దులవద్దకూడా ఎలాంటి ఆంక్షలు లేవు. అస్సాం మేఘాలయ సరిహద్దుప్రాంతంలో 12 ప్రాంతాలపై సుదీర్ఘకాలంగా వివాదం నడుస్తోంది. 884.9 కిలోమీటర్ల అంతర్రాష్ట్ర సరిహద్దు వివాదం ఇప్పటికీ కొనసాగుతోంది. ఈ రెండు ఈశాన్యరాష్ట్రాలు ఇప్పటికే గత మార్చిలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా సమక్షంలో ఒక ఒడంబడికను కూడా చేసుకున్నారు.

12 అంశాల్లో ఆరు అంశాలు పరిష్కరించుకోగలిగాయి. రెండురాష్ట్రాల్లోను మిగిలిన ఆరుప్రాంతాల్లో సమస్యలుపరిష్కారానికి సామరస్య వాతావరణంలో చర్చించుకునేందుకు కూడా అంగీకరించాయి. 1972లోనే మేఘాలయ అస్సాంనుంచి వేరుపడి ప్రత్యేకరాష్ట్రంగా ఆవిర్భవించింది. అంతేకాకుండా అస్సాం పునర్‌వ్యవస్థీకరణచట్టం 1971ని సవాల్‌చేయడంతో వివాదం అప్పటినుంచీ కొనసాగుతోంది.



# 268కి పెరిగిన ఇండొనేసియా భూకంప మృతులు

**సియాంజూర్, నవంబరు 22:** ఇండోనేసియాలోని జావా ద్వీపకల్పంలో సంభవించిన భూకంపంలో మృతులసంఖ్య 268కి పెరిగింది. శిథిలాలు, కూలిన ఇళ్లకింద చిక్కుకున్నవారి మృతదేహాలను ఇంకా వెలికితీస్తున్నారు. శిథిలాలనుంచి సేకరించినశవాలను మృతుల కుటుంబీకులు సేకరించి అంత్యక్రియలకు తరలిస్తున్నారు. రోడ్లపైకి అనేక అడ్డంకులు రావడంతో మృతదేహాలను వెలికి తీయడం మరింత కష్టం అవుతోంది. రిక్టర్‌స్కేలుపై 5.6 అయస్కాంతశక్తితీవ్రతతో నమోదయిన భూకంపం తక్కువ తీవ్రతతో ఉన్నప్పటికీ నష్టం అపారంగా ఉంది. సియాంజూర్ నగరంలోనే ఎక్కువమంది చనిపోయారు. వందలాదిమంది తీవ్ర గాయాలపాలయ్యారు. ఇప్పటికీ కొన్ని డజన్లమంది శిథిలాలకింద చిక్కుకుని ఉన్నట్లు తెలుస్తోంది. 162 నుంచి ఒక్కసారిగా 268కి మృతుల సంఖ్యపెరిగింది. ఇండోనేసియా ఉపద్రవ నివారణసంస్థ చీఫ్ సహార్యాంతోమాట్లాడుతూ ఇప్పటికి 151 మంది ఆచూకీ గల్లంతయిందని, వెయ్యిమందికిపైగా గాయపడినట్లు తెలిపారు. ముందు శిథిలాలకింద చిక్కుకున్నవారి మృతదేహాలను సేకరించడమే ప్రధాన లక్ష్యంగాపెట్టుకున్నట్లు చెప్పారు. అధ్యక్షుడు జోకో విడోడో మంగళవారం ఈప్రాంతం మొత్తం పర్యటించారు. బాధితులకు పరిహారం ప్రకటించారు. అదనపు సిబ్బందిని రప్పించి వెంటనే సహాయకార్యక్రమాలు ముమ్మరంచేయాలని ఆదేశించారు. ఆస్ట్రేలియా ప్రధాని అంథోని అల్బనీస్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌లు ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఇప్పటికే కెనడా, ఫ్రెంచ్ నేతలు భూకంపబాధితులకు తమ సంతాప సందేశాలుప్రకటించారు. పసిఫిక్ రింగ్ఆఫ్ ఫైర్‌లో ఉన్న ఇండోనేసియాలో తరచూ భూకంపాలు, భారీ వరదలు సంభవిస్తున్నాయి. 2021జనవరిలో సులవేసి ద్వీపంలో సంభవించిన భూకంపంతో వందమందికిపైగా చనిపోయారు. వేలాదిమంది నిరాశ్రయులయ్యారు. రిక్టర్‌స్కేలుపై 7.2తీవ్రతతో నమోదయింది.

### సాల్మన్ ద్వీపంలో

## భారీ భూకంపం

### సునామీ హెచ్చరికల జారీ

**హోనైరి, నవంబరు 22:** సాల్మన్ ద్వీపంలో మంగళవారం భారీ భూకంపం సంభవించింది. భూకంప లేఃనిపై దీని తీవ్రతను 7గా నిర్ధారించారు. దీంతో చుట్టుపక్కల ప్రాంతాలకు సునామీ హెచ్చరికలు జారీఅయ్యాయి. భూకంప సమయంలో ప్రజలు ప్రాణభయంతో పరుగులు తీశారు. రాజధాని హోనైరికి ఆగ్నేయంగా దాదాపు 56 కిలోమీటర్ల దూరంలో 13 కిలోమీటర్ల లోతుగా భూకంప కేంద్రం ఉందని అమెరికా జియోలాజికల్ సర్వే వెల్లడించింది. భూకంపం ధాటికి 20 సెకన్ల పాటు ప్రకంపనలు వచ్చినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఇళ్లు కదిలి, ఇంట్లోని టివి, ఇతర సామాన్లు కిందపడిపోయినట్లు పేర్కొన్నారు. ప్రజలు భయంతో ఇళ్లు, కార్యాలయాల నుంచి బయటకు పరుగులు తీసినట్లు వివరించారు. భూకంపం కారణంగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. భారీ సముద్ర అలు ఎగసిపడే ప్రమాదం ఉందని పసిఫిక్ సునామీ కేంద్రం నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాకపోతే భారీ స్థాయిలో ఈ సునామీ ఉండకపోవచ్చని పేర్కొన్నారు. ఈ భూకంపం మీటరు ఎత్తు అలలు సృష్టించే అవకాశం ఉందని పేర్కొన్నారు. దీంతో పాటు పపువా న్యూగినియా, వనవాటువంటి ప్రదేశాల్లో కూడా ఇటువంటి పరిస్థితి నెలకొని ఉండొచ్చని పేర్కొన్నారు. సాల్మన్ ద్వీపం పసిఫిక్ రింగ్ ఆఫ్ ఫైర్‌లో ఉంది. ఇక్కడ చాలా అగ్నిపర్వతాలు సముద్రం అడుగున ఉండడంతో ఇవి బద్ధలైనప్పుడు భూకంపాలు సంభవిస్తాయి.

# 64.36 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

## 66.28 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, నవంబరు 22:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. వ్యాక్సిన్ సక్రమంగా సరఫరా అందని చిన్న దేశాలకు ఈ వైరస్ పెరుగుదల మరింత ఆందోళనకు గురిచేస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా మంగళవారం నాటికి 64.36 కోట్లమందికిపైగా కరోనాబారినపడి 66.28 లక్షలమందిచనిపోయారు. మరో 36,139 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 72.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.42 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.69 కోట్లమందికికరోనాసోకి 19.56 లక్షల మంది చనిపోయారు. మరో 7650 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.14 కోట్లకుపైగా నమోదుకాగా మరో 35.65 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.88 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.61 లక్షలమందిచనిపోయారు. మరో 7932 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.43 కోట్లకు పైగా నమోదుకాగా మరో 29.43 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు.ఆసియా దేశాల్లో మొత్తం 19.75 కోట్లమందికి కరోనాసోకి 14.95 లక్షలమంది చనిపోయారు. మరో 9452 మంది పరిస్థితి సీరియస్‌గా ఉంది. రికవరీలు 18.94 కోట్ల కుపైగా నమోదుకాగా మరో 65.76లక్షల మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.48 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.34 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 6.30 కోట్లవరకూ రికవరీకాగా మరో 4.15 లక్షలమందివైరస్‌తోపోరాటం చేస్తు న్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకు పైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58, 023 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 4,26,792 మంది పరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఇక 19 ద్వీపకల్ప దేశాలపరంగాచూస్తే 1.28 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 22, 064 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.25 కోట్లకుపైగా 2,98, 364 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థకు నివేదికల ందాయి.

64.36 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

66.28 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, నవంబరు 22:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. వ్యాక్సిన్ సక్రమంగా సరఫరా అందని చిన్న దేశాలకు ఈ వైరస్ పెరుగుదల మరింత ఆందోళనకు గురిచేస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా మంగళవారం నాటికి 64.36 కోట్లమందికిపైగా కరోనాబారినపడి 66.28 లక్షలమంది చనిపోయారు. మరో 36,139 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 72.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.42 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.69 కోట్లమందికి కరోనా సోకి 19.56 లక్షలమందిచనిపోయారు. మరో 7650 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.14 కోట్లకుపైగా నమోదుకాగా మరో 35.65 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.88 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.61 లక్షలమందిచనిపోయారు. మరో 7932 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.43 కోట్లకు పైగా నమోదుకాగా మరో 29.43 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు.ఆసియా దేశాల్లో మొత్తం 19.75 కోట్లమందికి కరోనాసోకి 14.95 లక్షలమంది చనిపోయారు. మరో 9452 మందిపరిస్థితి సీరియస్‌గా ఉంది. రికవరీలు 18.94 కోట్లకుపైగా నమోదుకాగా మరో 65.76లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.48 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.34 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 6.30 కోట్లవరకూ రికవరీకాగా మరో 4.15 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగాకరోనాబాధితులుంటే వారిలో 2,58,023 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 4,26,792 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 22,064 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.25 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,98,364 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి.



# మంచుదెబ్బకు స్తంభించిపోయిన 72 రోడ్లు

## హిమాచల్‌ను వణికిస్తున్న చలిపులి

**సిమ్లా, నవంబరు 22:** శీతాకాలంలో మంచు విపరీతంగా కురుస్తుండటంతో మంచుదెబ్బకు 72 రోడ్లు స్తంభించిపోయాయి. రెండోవారంలోకూడా మంచు విపరీతంగా కురవడంతో రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి. సుమారు వంద రోడ్లకుపైగా ఈపరిస్థితి ఎదురవుతున్నదని, గతవారంలోనే వాహనాల రాకపోకలకు అనుమతించినా మళ్లీ మంచు విపరీతంగా కురుస్తుండటంతో రోడ్లపై పేరుకునిపోయి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగించింది. లాహౌల్, స్పితి ప్రనాంతాల్లో 61 రోడ్లు, కుల్లూలో ఐదు రోడ్లు, రోహతంగ్‌పాస్‌రూట్, కాంగ్రాలో మూడురోజడ్లు, చంబాలో రెండు రోడ్లు మంచుతో నిండిపోయాయి. సిర్మౌర్ జిల్లాల్లో ఇప్పటికీ ట్రాఫిక్ పూర్తిగా నిలిచిపోయిందని అధికారులు తెలిపారు. కనీస ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పడిపోతున్నాయి. ప్రతిరోజూ మైనస్ ఉష్ణోగ్రతలే నమోదవుతున్నాయి. రాత్రివేళల్లో మరింతగా చలిపులి వణికిస్తోంది. గిరిజనలాహౌల్, స్పిటి ప్రాంతాల్లోని కుకుమ్‌సేరి అత్యంత చలిప్రాంతంగా నమోదయింది. 3.5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

ఆ తర్వాత కేలాంగ్‌లోమైనస్ 3.2డిగ్రీలు, కల్పాలో 0.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మనాలి, నర్కండ, సిమ్లా, డల్హౌసీ, ధర్మశాల ప్రాంతాల్లోకూడా 3.2డిగ్రీల నుంచి 10.2 డిగ్రీల సెల్షియస్ ఉష్ణోగ్రతలున్నట్లు అధికారులుతెలిపారు. స్థానిక వాతావరణశాఖ అధికారులు మరో ఐదురోజులపాటు ఈ పరిస్థితి కొనసాగుతుందని తెలిపారు.

# గుజరాత్‌లో భూపేంద్రపటేల్ ఒక పప్పెట్ సిఎం

## ఎన్నికల ప్రచారంలో ఆప్ అధినేత కేజ్రీవాల్



**దేవ్‌భూమిద్వారక, నవంబరు 22:** గుజరాత్‌ముఖ్యమంత్రి భూపేంద్రపటేల్ ఒక కీలుబొమ్మ ముఖ్యమంత్రి అని ఆమ్ ఆద్మీపార్టీ సిఎం అరవింద్‌కేజ్రీవాల్ విమర్శించారు. ఆయన తన ప్యూనును కూడా తాను నియమించుకోలేడని అన్నారు.ఖంబాలియాలోజరిగిన ఎన్నికల ర్యాలీలోమాట్లాడుతూ బిజెపి, కాంగ్రెస్‌లమధ్య రహస్య ఒప్పందం ఉందని ఎన్నికల్లో లబ్ధికోసం కుమ్మక్కవుతున్నారని ఆరోపించారు. ఖంబాలియానియోజకవర్గంనుంచే ఆప్ సిఎం అభ్యర్థి ఇసుదాస్ గాధ్విపోటీలో ఉన్నసంగతి తెలిసిందే. గుజరాత్‌ఎన్నికల్లో ఇపుడు రెండు ముఖాలే కనిపిస్తున్నాయని, ఒకటి తమ పార్టీనుంచి ఇసుదాస్ గాధ్వి, రెండోది బిజెపినుంచి భూపేంద్రపటేల్ అన్నారు. మీరు ఎవరికి ఓటువేస్తారని, మీరు ఎవరిని ముఖ్యమంత్రిని చేస్తారని ఆయన ప్రశ్నించారు. నిరుపేదలకోసం తపనపడే వ్యక్తి గాధ్వి అని ఆయన కూడా ఒక రైతు కుమారుడేనని ఢిల్లీ సిఎం అన్నారు. టివిలో ఒక షో చేస్తున్న సమయంలోనే ఆయన రైతుల సమస్యలుప్రస్తావించారని, ఎప్పుడూ తూతూమైమై చర్చలునిర్వహించలేదని రైతులకోసం నిరంతరం శ్రమించారని అన్నారు. నిరుద్యోగ యువత, రైతులకోసమే తన జీవితం అంకితంచేసారని కేజ్రీవాల్‌పేర్కొన్నారు. అదే భూపేంద్రపటేల్‌ను చూస్తే ఆయనకు అధికారాలు లేవని, ఆయన ఒక పప్పెట్‌సిఎం అని పేర్కొన్నారు. ఆయన ఎంతో మంచివారని, చెడ్డవ్యక్తికాదని, ఆధ్యాత్మిక భావాలు ఎక్కువ ఉన్న వ్యక్తి అని తనకు తెలిసిందనిఅన్నారు. అయితే ఏం ప్రయోజనం ఏ ఒక్కరూ ఆయనమాట వినడంలేదన్నారు. విద్యావంతుడైన సిఎం కావాలా మీకు పప్పెట్‌సిఎం కావాలా అని ఆయన ప్రజలనుప్రశ్నించారు. ముందురోజు ఖంబాలాలో జరిగిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ర్యాలీకి ఖాళీకుర్చీలే ఉన్నాయన్న అంశం కూడా ఆయన ప్రస్తావించారు. కంభాలియా ప్రజలు ఆయన ర్యాలీకి హాజరుకాలేదని, మా అభ్యర్థి ఇసుదాస్‌ఖు మాత్రం హారతులు పట్టారన్నారు. బిజెపిని గద్దెదించేందకు ఇప్పటివరకూ ప్రజలకు ప్రత్యామ్నాయం కనిపించలేదని, ఇపుడు గుజరాత్‌ప్రజలు తమ భూమి పుత్రుడు ఇసుదాస్‌ను ముఖ్యమంత్రిని చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.


# ప్రతి 11 నిమిషాలకో మహిళ మృతి

## గుటెరస్ వ్యాఖ్యలు

**వాషింగ్టన్, నవంబరు 22:** ఐక్యరాజ్య సమితి చీఫ్ అంటోనియా గుటెర్రస్ కీలక వ్యాఖ్యలుచేశారు. ప్రపంచంలో ఏదో ఒక చోట ప్రతి 11 నిమిషాలకు ఒక మహిళ లేదా బాలిక భాగస్వామి లేదా కుటుంబసభ్యుల చేతిలో



చనిపోతున్నారని అన్నారు. వారిఐ హింస ప్రపంచంలో అత్యంత విస్తృతమైన మానవ హక్కుల ఉల్లంఘన అని పేర్కొన్నారు. దీనిని అధిగ మించేందుకు జాతీయ కార్యాచరణ ప్రణాళికలను అమలు చేయాలని ప్రభుత్వాలకు పిలుపునిచ్చారు. ఈ నెల 25 మహిళలపై హింస నిర్మూలన అంతర్జాతీయ దినోత్సవం నేపథ్యంలో గుటెర్రస్ ఈ వ్యాఖ్యలు చేశారు. కరోనా మహమ్మారి తర్వాత శారీరక, ఇతర దుర్వినియోగం పెరిగిందని పేర్కొన్నారు. స్త్రీలు, బాలికలు కూడా స్త్రీ ద్వేషపూరిత ప్రసంగం నుంచి లైంగిక వేధింపులు, ఫోటోల దుర్వినియోగంతో పాటు ఆన్‌లైన్ హింసను ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. మొత్తం మానవాళిలో సగం మందిని లక్ష్యం చేసుకున్న ఈ వివక్ష, హింసకు మూల్యం తప్పదని పేర్కొన్నారు. ఇలాంటి చర్యలతో అన్ని రంగాలలో మహిళలు, బాలికల భాగస్వామ్యాన్ని పరిమితం చేస్తుందన్నారు. వారి ప్రాథమిక హక్కులు, స్వేచ్ఛలను నిరాకరించడమే కాకుండా, మన ప్రపంచానికి ఆర్థిక పునరుద్ధరణ, స్థిరమైన వృద్ధిని అడ్డుకుంటుందని తెలిపారు. అయితే ప్రభుత్వాలు ఈ విపత్తును పరిష్కరించడానికి జాతీయ కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలని పిలుపునిచ్చారు. నిధులు సమకూర్చడం, నిర్ణయం తీసుకునే ప్రతి దశలోనూ అట్టడుగు వర్గాలు, పౌర సమాజ సమూహాలు పాల్గొనేలా చేయాలన్నారు. అంతేకాకుండా చట్టాలు అమలు విషయంలో పక్షపాత ధోరణి కూడదన్నారు.



# ఆర్టెమిస్ తొలి చిత్రం: జాబిల్లి చాటున నీలిపుడమి!

**న్యూఢిల్లీ, నవంబరు 22:** నాసా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆర్టెమిస్-1 యాత్ర విజయవంతంగా కొనసాగుతోంది. తాజాగా ఒరియన్ క్యాప్సుల్ చంద్రుడి ఉపరితలంపై 81 మైళ్ల ఎత్తులో దూసుకెళ్లి, పెద్ద కక్ష్యలోకి ప్రవేశిస్తోంది. ఇది గంటకు 5,102 మైళ్ల వేగంతో ప్రయాణిస్తోంది. ఈ క్రమంలో 34 నిమిషాలపాటు భూమితో సంబంధాలు తెగిపోయాయి. ఎందుకంటే చంద్రుడికి అవతలవైపు ఈ ప్రక్రియ జరగడంతో ఇలా జరిగినట్లు శాస్త్రవేత్తలు వెల్లడించారు. ఈ ఆర్టెమిస్-1 అనుకున్నదాని కంటే ఎక్కువ విజయం సాధించిందని నాసా వర్గాలు తెలిపాయి. అక్కడి నుంచి తీసిన చిత్రాలను ఒరియన్ క్యాప్సుల్ పంపింది. దీనిలో భూమి చిన్న నీలం చుక్కలా కనిపిస్తోంది. నాసా డైరెక్టర్ జెబులున్ స్కోవిల్లె మాట్లాడుతూ మీరు సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న, కలలుగంటున్న రోజుల్లో ఇదొకటి. త్వరలో మానవయాత్ర కోసం సిద్ధం చేస్తున్న వాహనాన్ని తీసుకెళుతున్న క్రమంలో మంగళవారం ఉదయం చంద్రుడి వెనుక ఉన్న భూమిని చూశాం అని పేర్కొన్నారు. నాసా కూడా ఒరియన్ పంపిన సెల్ఫీలను ఇటీవల షేర్ చేసింది. దాదాపు 50యేళ్ల తర్వాత తొలి స్పేస్ క్యాప్సుల్ చంద్రుడి మీదకు వెళ్లింది. రెండు నెలల పాటు వాయిదాపడిన నాసా ఆర్టెమిస్-1 ప్రయోగం ఎట్టకేలకు గత బుధవారం నుంచి మొదలైంది. రెండు హరికేన్లు, సాంకేతిక లోపాలను దాటు కొచ్చింది. ఫ్లోరిడాలోని కెనడీ అంతరిక్ష కేంద్రం నుంచి చరిత్రలోనే అత్యంత శక్తిమంతమైన రాకెట్‌ను ప్రయోగించారు.

# చైనా ఫ్యాక్టరీలో భారీ అగ్ని ప్రమాదం, 38మంది మృతి

**బీజింగ్, నవంబరు22:** సెంట్రల్ చైనాలోని ఓ ఫ్యాక్టరీలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 38మంది చనిపోగా, ఇద్దరు గాయపడ్డారు. సోమవారం సాయంత్రం హెనాన్ ప్రావిన్స్



అన్యాంగ్ నగరంలోని కాయిక్సిండా ట్రేడింగ్ కంపెనీకి చెందిన ఫ్యాక్టరీలో ఈ ప్రమాదం జరిగింది. విద్యుత్ పరికరాల్లో తలెత్తిన లోపాల వల్ల మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. ఈ సంస్థ పారిశ్రామిక వస్తువులు, రసాయనాల టోకు వర్తకం చేస్తుంది. ప్రమాదం అనంతరం ఆ ఫ్యాక్టరీ నుంచి అనుమానాస్పద పదార్థాలను చైనా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్థానిక అధికారుల ప్రాథమిక దర్యాప్తు ప్రకారం ఎలక్ట్రిక్ వెల్డింగ్ సమయంలో కార్మికులు భద్రతా నిబంధనలు పాటించకపోవడం వల్లే ప్రమాదం జరిగినట్లు గుర్తించారు. దీనికి సంబంధించి పలువురిని అరెస్ట్ చేసి విచారిస్తున్నారు. ఇటీవల చైనాలో జరిగిన అతిపెద్ద ప్రమాదాల్లో ఒకటిగా దీనిని పరిగణిస్తున్నారు. 2015లో టింజిన్‌లోని రసాయన గోదాముల్లో జరిగిన వరుస పేలుళ్లలో 175మంది మృతి చెందారు. గతేడాది షియాన్ నగరంలో జరిగిన గ్యాస్ పేలుడు వల్ల 25మంది చనిపోయారు.



## నేటి నుండి పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పో

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్‌మెంట్ మ్యానుఫ్యాక్చరింగ్ అసోసియేషన్ (ఐపీఈఎంఏ) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో 14వ పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పో జరగనుంది. ఈ నెల 23వ తేదీ నుండి మూడు రోజుల పాటు ఈ ఎక్స్‌పోను నిర్వహించనున్నారు. దక్షిణాసియాలోనే అతి పెద్దదైన ఈ ఎక్స్‌పోలో రికార్డు స్థాయిలో వివిధ కంపెనీలు పాల్గొనున్నాయి. ఈ ఎక్స్‌పోలో 331 కంపెనీలు, విదేశాల నుండి మరో 39 కంపెనీలు పాల్గొనబోతున్నారు. ప్రధానంగా భారత్‌తో పాటు, యూఎస్, యూరప్, ఆఫ్రికా, సార్క్ దేశాల నుండి 1,200 మందికి పైగా ప్రతినిధులు హాజరు కానున్నారు.

## తెలుగు వర్సిటీ విశిష్ట పురస్కారాలకు వీఏకే రంగారావు, సుజాతారెడ్డి ఎంపిక

**హైదరాబాద్ (నాంపల్లి), నవంబరు 22, ప్రభాతవార్త :** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ప్రతీ యేడాది సాహిత్యం, లలితకళలు, సాంస్కృతిక రంగాలకు చెందిన ప్రముఖులను విశిష్ట పురస్కారాల పేరిట ఘనంగా నిర్వహిస్తున్నట్లు విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేష్ తెలిపారు. 2019 సంవత్సరానికిగాను సాహిత్య రంగం నుండి ప్రముఖ సాహితీవేత్త, రచయిత డా. ముదిగంటి సుజాతారెడ్డిని, 2020 సంవత్సరానికిగాను సాంస్కృతిక రంగం నుండి ప్రసిద్ధ సంగీత రికార్డుల సేకర్త, కళావిమర్శకుడు బొబ్బిలి జమీందారీ వంశీయులు వి.ఎ.కె.రంగారావుకు తెలుగు విశ్వవిద్యాలయ ప్రతిష్టాత్మక విశిష్ట పురస్కారాలను అందజేయడానికి విశ్వవిద్యాలయ పురస్కార ఎంపిక సంఘం నిర్ణయించినట్లు వివరించారు. విశిష్ట పురస్కారం కింద లక్ష రూపాయల నగదు, ప్రత్యేక జ్ఞాపికలతో ఘనంగా సత్కరించే ఈ పురస్కారాల ప్రదానోత్సవాన్ని విశ్వవిద్యాలయం వ్యవస్థాపక దినోత్సవమైన డిసెంబరు 2న ప్రదానం చేయనున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేష్ పేర్కొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ పెండింగ్ అంశాలపై నేడు కేంద్ర కేబినెట్ సెక్రటేరియట్ భేటీ

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన పెండింగ్ అంశాలపై ఈ నెల 23వ తేదీన ఢిల్లీలో కేంద్ర కేబినెట్ సెక్రటేరియట్ భేటీ కానుంది. వివిధ మంత్రిత్వ శాఖల వద్ద ఉన్న పెండింగ్ అంశాల పరిష్కారానికి ఏర్పాటైన కేంద్ర, రాష్ట్ర సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ఇది జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టం 2014లో ఏపి కోసం ప్రత్యేకంగా ఇచ్చిన హామీలు, నెరవేర్చిన అంశాలు, ఇంకా పెండిగ్‌లో ఉన్న వాటిపై కేంద్ర క్యాబినెట్ సెక్రటేరియట్ తొలిసారిగా సమీక్ష జరుపుతోంది. ఈ సమావేశం అజెండాలో ఏపికి సంబంధించి వివిధ మంత్రిత్వ శాఖలకు చెందిన మొత్తం 34 పెండింగ్ అంశాలను కేంద్ర క్యాబినెట్ సెక్రటేరియట్ చేర్చింది. ప్రధానంగా ఉన్నత విద్యా సంస్థలు, ఎయిమ్స్, మౌలిక సదుపాయాలు, పోలవరం ప్రాజెక్టు, రైల్వే జోన్, ప్రత్యేక హోదా, రాజధానిని హైదరాబాద్‌కు అనుసంధానం చేయడం, కొత్త రాజధానికి ఆర్థిక సహకారం అందించడం వంటి అనేక అంశాలను ఈ అజెండాలో పొందుపరచింది.

## హుస్నాబాద్‌లో నాటుబాంబుల కలకలం

### ఐదు బాంబులు స్వాధీనం

**హుస్నాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** హుస్నాబాద్ బస్‌స్టాండ్‌లోని టూ వీలర్ పార్కింగ్ స్థలంలో మంగళవారం నాటుబాంబులు కలకలం రేపాయి. ఉదయం అటువైపుగా తోపుడు బండి పెట్టుకునే వ్యక్తి బండి పెట్టుకునే సమయంలో బాంబు పేలిన శబ్దం రావడంతో ఆర్టీసి సిబ్బందికి తెలియజేశారు. విషయం తెలుసుకున్న ఆర్టీసి సిబ్బంది పోలీసులకు సమాచారం అందించగా ఘటనా స్థలాన్ని చేరుకున్న హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీష్, ఎస్ఐ సజ్జనపు శ్రీధర్ బాంబ్ స్క్వాడ్‌తో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఐదు నాటుబాంబులను గుర్తించి స్వాధీనం చేసుకుని నాటు బాంబులు బస్టాండ్ వద్దకు ఎలా వచ్చాయి, ఎవరు తీసుకొచ్చారనే విషయంపై దర్యాప్తు చేస్తున్నారు. బస్టాండ్ ఆవరణలో ఉన్న సీసీ కెమెరాలను ఎస్ఐ సజ్జనపు శ్రీధర్ సిబ్బందితో కలసి పరిశీలిస్తున్నారు. ఈ విషయంపై 'ప్రభాతవార్త' లోతుగా విచారణ చేయగా ఈ నాటుబాంబుల తయారీదారులు హుస్నాబాద్ పట్టణ కేంద్రంలోనే ఉన్నారని, ఒక్కో నాటుబాంబుకు రూ 4 నుండి ఐదు వందలు తీసుకుంటూ విక్రయిస్తారని తెలిసింది. వీటిని అడవి జంతువుల వేటలతోపాటు వాటి బారినుండి పంటల రక్షణ కోసం రైతులు సైతం వాడుతుంటారని తెలిసింది. ఏదిఏమైనా నాటుబాంబుల విషయంలో పోలీసులతోపాటు సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువులు అభిప్రాయపడుతున్నారు.




ఢిల్లీ వెళ్లే బృందాలను జెండా ఊపి ప్రారంభిస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

## బిసి డిమాండ్ల సాధనకై 'చలో ఢిల్లీ' కార్యక్రమం

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఎంపి.ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** సుప్రీంకోర్టు రిజర్వేషన్లపై విధించిన గరిష్ఠ పరిమితి 50శాతాన్ని తొలగించినందున ఎలాంటి న్యాయపరమైన రాజ్యాంగపరంగా అవరోధాలు లేనందున బిసి,ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం పెంచాలని, బిసి రిజర్వేషన్లను విద్యా ఉద్యోగ రంగాల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24న ఛలో ఢిల్లీ కార్యక్రమం ఏర్పాటు చేసి పార్లమెంట్ ముట్టడి చేయనున్నట్లు బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి. ఆర్.కృష్ణయ్య తెలిపారు. అమేరకు మంగళవారం ఛలోఢిల్లీ కార్యక్రమంలో భాగంగా ఢిల్లీకి బయలుదేరిన వివిధ బిసి సంఘాల నేతలతో కూడిన బృందానికి కాచిగూడలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన బిసి రిజర్వేషన్లను కేంద్రంలో 27శాతం నుంచి 50శాతానికి పెంచాలని లేకుంటే దేశవ్యాప్తంగా ఆందోళన మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈపిలుపునందుకుని దక్షిణాధి రాష్ట్రాలైన ఏపీ, తెలంగాణ, కర్ణాటక ఒరిస్సా రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున బిసి సంఘాలు ఛలో ఢిల్లీకి తరలివస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే లోక్‌సభలో 94మంది సభ్యులు, 8బిసిపార్టీలు ఉన్నాయని వీరంతా పార్టీలకు అతీతంగా బిసిబిల్లుకు మద్దతివ్వాలని.. లేకపోతే బిసివర్గాలకు చెందిన లోక్‌సభ సభ్యులకు ప్రజలు గుణపాఠం నేర్పుతారని హెచ్చరించారు. ఢిల్లీకి వెళ్లిన వారిలో జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నీలం వెంకటేష్, అనంతయ్య, రాజ్ కుమార్, ఉదయ్, కృష్ణ, యాదగిరి, మల్లేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు సినిమాలకే ప్రాధాన్యత సరికాదు

- తమిళ ప్రాంతంలో తెలుగు సినిమాలకు మంచి మార్కెట్
- నిర్ణయాన్ని వెనుక్కి తీసుకోవాలన్న నిర్మాత అశ్వనీదత్
- మండలి ప్రకటనపై స్పందించని ప్రొడ్యుసర్ దిల్ రాజు





**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** సంక్రాంతి, ఉగాది పండుగులకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని థియోటర్లలో తెలుగు సినిమాలకే ప్రాధాన్యత ఇవ్వాలనే నిర్ణయాన్ని తమిళ చిత్ర పరిశ్రమ (కోలివుడ్)తో పాటు, తెలుగు చలన చిత్ర పరిశ్రమ (టాలీవుడ్)లోనూ వ్యతిరేకత వ్యక్తమవుతోంది. సంక్రాంతి, దసరా పండుగలకు స్ట్రెయిట్ చిత్రాలకే థియోటర్లు ఇవ్వాలని, ఆ తర్వాత మాత్రమే డబ్బింగ్ చిత్రాలకు అవకాశం కల్పించాలని తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి చేసిన ప్రకటన పట్ల తెలుగు చలన చిత్ర పరిశ్రమకు చెందిన సీనియర్ నిర్మాత సి అశ్వినీదత్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ ప్రకటనను ఉపసంహరించుకోవాలని మంగళవారం నిర్మాతల మండలికి విజ్ఞప్తి చేశారు. ఇలాంటి ప్రకటనలు చిత్ర పరిశ్రమను తప్పుదోవ పట్టించడంతో పాటు, పొరుగు రాష్ట్రాల్లోని చిత్ర పరిశ్రమలతో ఉన్న అనుబంధాన్ని, అదే సమయంలో మన మార్కెట్‌ను దెబ్బతినేలా చేస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. మన సినిమాలు తెలుగు రాష్ట్రాల్లో ఎలా ఆడుతున్నా డబ్బింగ్ రైట్స్ ఓటీటీ మార్కెట్ వల్ల కొంత వరకూ గట్టెక్కుతున్నాయన్నారు. తెలుగు సినిమాలకు తమిళంలో మంచి మార్కెట్ ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా భారీగా వసూళ్లను కూడా రాబడుతున్నాయని చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో డబ్బింగ్ చిత్రలకు ప్రాధాన్యత ఇవ్వకూడదని ఎలా చెబుతరంటూ నిలదీశారు. అలాంటి పరిస్థితి ఎదురైన మనల్ని మనమే దెబ్బ తీసుకున్నట్లు అవుతుందని హెచ్చరించారు. ఓ తెలుగు నిర్మాత, తెలుగు దర్శకునితో కలసి తమిళ నటుడితో సినిమా తీశారని, ఆ చిత్రాన్ని సంక్రాంతికి విడుదల చేస్తే తప్పేంటని ప్రశ్నించారు. మరో నిర్మాణ సంస్థ తీసిన రెండు చిత్రాలను ఒకేసారి విడుదల చేసుకోవచ్చా అని నిలదీశారు. తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి తీసుకున్న నిర్ణయాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. చిత్ర పరిశ్రమ గందరగోళంలో పడకుండా ఇప్పటికైనా ఈ నిర్ణయాన్ని వెనుక్కి తీసుకోవాలని అశ్వనీదత్ సూచించారు. కాగా తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి నిర్ణయంపై టాలీవుడ్ అగ్ర నిర్మాతల్లో ఒకరైన అల్లు అరవింద్ సైతం స్పందిస్తూ ఈ నిర్ణయం సరికాదని ఇటీవల అభ్యంతరం వ్యక్తం చేశారు. సినిమాలకు ఎల్లలు లేవని, సౌత్, నార్త్ అనే బేధాలను తొలగించామని తెలిపారు. సినిమా బాగుంటే ఎక్కడైనా ఆడుతుందని పేర్కొన్నారు. డబ్బింగ్ చిత్రాలను ఎవరూ అడ్డు కోలేరన్నారు. నిర్మాతల మండలి నిర్ణయం అమలు చేయడం కూడా సాధ్యం కాదని స్పష్టం చేశారు. ఇప్పుడు తాజాగా అశ్వనీదత్ కూడా ఈ నిర్ణయాన్ని వ్యతిరేకించడంతో నిర్మాతల మండలి వీటిపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది. అయితే ఈ వివాదానికి కారణమైన వారసుడు సినీ నిర్మాత మాత్రం ఇప్పటి వరకూ స్పందించక పోవడం విశేషం. టాలీవుడ్ టాప్ ప్రొడ్యూసర్ దిల్ రాజు, ప్రముఖ దర్శకులు పైడిపల్లి వంశీ నేతృత్వంలో తమిళ దళపతి విజయ్‌ను హీరోగా వారసుడు సినిమాను తీశారు. ఇందులో విజయ్ సరసన రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తోంది. సంక్రాంతికి ఈ సినిమాను విడుదల చేసేందుకు నిర్మాత దిల్ రాజు పెద్ద ఎత్తున థియోటర్లను సిద్ధం చేసుకున్నట్లు చిత్ర పరిశ్రమలో టాక్.

# కష్టాల్లో విద్యుత్ డిస్కంలు

**రూ.50,281 కోట్లకు చేరిన నష్టాలు**
**గత యేడాది 66 శాతానికి పెరిగాయి**

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా విద్యుత్ పంపిణీ సంస్థలకు ఏటా నష్టాలు పెరుగుతున్నాయి. గత యేడాది నాటికి నష్టం 66 శాతం పెరిగి 50,281 కోట్ల రూపాయలకు చేరాయి. అయితే విద్యుత్ ఉత్పత్తికి సంబంధించి వివిధ రాష్ట్రాలకు చెందిన 16 జన్‌కోలు మాత్రం గత ఏడాది 2,700 కోట్ల రూపాయల చొప్పున లాభాలు నమోదు చేశాయి. దేశ వ్యాప్తంగా 68 డిస్కంలు, 23 పవర్ జనరేషన్ యుటిలిటీలు, 22 పవర్ ట్రాన్స్‌మిషన్ యుటిలిటీలు, 4 పవర్ ట్రేడింగ్ యుటిలిటీలతో కూడిన విద్యుత్ సంస్థలు పనిచేస్తున్నాయి. వీటిలో డిస్కంల పనితీరు రెండేళ్ల క్రితం 20.73 శాతం మేర ఉండగా, అది గత ఏడాది నాటికి 22.32 శాతానికి క్షీణించిందని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ తాజా నివేదిక వెల్లడించింది. డిస్కంల మొత్తం నష్టాలు రెండేళ్ల క్రితం 30,203 కోట్ల రూపాయలు ఉండగా, అవి గత ఏడాది నాటికి ఒక్క సంవత్సరంలోనే 20 వేల కోట్ల రూపాయలు పెరిగి 50,281 కోట్ల రూపాయలకు చేరుకున్నాయి. డిస్కంల పునరుద్ధరణ పథకం అయిన ఉదయ్ స్కీమ్ కింద రెగ్యులేటరీ ఆదాయం, రెవెన్యూ గ్రాంట్ మినహా అందుకున్న టారిఫ్ సబ్సిడీపై మొత్తం నష్టాలు ఉన్నట్లు నివేదికలో పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలో డిస్కంల మొత్తం నష్టం 63,949 కోట్ల రూపాయల నుండి 88,500 కోట్ల రూపాయలకు పెరిగింది. ఈ డిస్కమ్‌ల కార్యాచరణ, ఆర్థిక పటిష్టత కల్పించే లక్ష్యంతో ఇప్పటికే కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ డిస్కమ్ అస్యూరెన్స్ యోజన (ఉదయ్) పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద వడ్డీ భారం, విద్యుత్ ఖర్చు, పంపిణీ రంగంలో విద్యుత్ నష్టాలను తగ్గించడం, విద్యుత్ పంపిణీ సంస్థల సామర్థ్యాన్ని మెరుగు పరచడం ధ్యేయంగా కలిగి ఉన్నట్లు ఆ నివేదికలో వెల్లడించింది. కాగా డిస్కంలు విక్రయించే స్థూల శక్తి రెండేళ్ల క్రితం 10,24,309 మిలియన్ యూనిట్లు ఉండగా, గత ఏడాది ప్రాతిపదికన 1.88 శాతం క్షీణతను నమోదు చేసింది. టారిఫ్ సబ్సిడీ బిల్లుతో సహా విద్యుత్ విక్రయం ద్వారా వచ్చే ఆదాయం రెండేళ్ల క్రితం 6,43,881 కోట్ల రూపాయలు ఉండగా, గత ఏడాది నాటికి 6,32,543 కోట్ల రూపాయలకు తగ్గి 1.76 శాతం క్షీణించిందని నివేదికలో వివరించింది. ఇక డిస్కంలు బిల్లు చేసిన టారిఫ్ సబ్సిడీ 1,20,828 కోట్ల రూపాయల నుండి 1,32,416 కోట్ల రూపాయలకు పెరిగింది. మొత్తం ఆదాయంలో యుటిలిటీల ద్వారా బిల్ చేయబడిన టారిఫ్ సబ్సిడీ 16.52 శాతం నుండి 18.53 శాతానికి పెరుగుదల నమోదైంది. ఉదయ్ కింద రెగ్యులేటరీ ఆదాయం, రెవెన్యూ గ్రాంట్‌ను మినహాయించి టారిఫ్ సబ్సిడీపై తేడా అదే కాలంలో కిలోవాట్ పర్ హావర్ (కెడబ్ల్యుహెచ్)కి 0.50 పైసలు నుండి 0.71 పైసలకు చేరుకుంది. మరోపక్క డిస్కమ్‌ల ద్వారా తీసుకున్న మొత్తం రుణాలు 5,05,246 కోట్ల రూపాయల నుండి 5,86,104 కోట్ల రూపాయలకు పెరిగినట్లు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ నివేదికలో పేర్కొంది.

## టిఎస్ ఎస్పీడిసిఎల్‌కు రెండు అవార్డులు

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టిఎస్ ఎస్పీడీసీఎల్)కు రెండు అవార్డులు వచ్చాయి. టెక్నాలజీ అడాప్షన్‌కు సంబంధించి కేటగిరి–డిలో మొదటి ర్యాంకు, ఫెర్ఫార్మెన్స్ ఇంప్రూవ్‌మెంట్ కేటగిరి–ఈలో మూడోవ ర్యాంకునకు అవార్డులు లభించాయి. ఈ రెండు అవార్డులను ఈ నెల 17, 18 తేదీల్లో ఢిల్లీలో ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన 16వ ఇండియా ఎనర్జీ సమ్మిట్, పదో ఇన్నోవేషన్ విత్ ఇంపాక్ట్ అవార్డ్స్ ఫర్ డిస్కమ్స్ కార్యక్రమంలో సంస్థ డైరక్టర్ టి శ్రీనివాస్ అందుకున్నారు.

**అసాధారణ ప్రతిభకు గుర్తింపు: ఎస్పీడిసిఎల్ సిఎండి రఘుమారెడ్డి**

ఈ అవార్డులను పురస్కరించుకుని ఎస్పీడీసీఎల్ సిఎండి జి రఘుమారెడ్డి మాట్లాడుతూ సంస్థ పరిధిలో వాడుతున్న ఉత్తమ ఐటీ సాంకేతికత, సంస్థ పనితీరు మెరుగుదలలో చూపిన అసాధారణ ప్రతిభకు గుర్తింపుగా జ్యూరీ ప్యానెల్ ఎస్పీడీసీఎల్‌ను ఈ అవార్డులకు ఎంపిక చేసిందన్నారు. వినియోగదారుల సౌకర్యార్థం సంస్థ వివిధ ఐటీ, మొబైల్ యాప్ ఆధారిత సేవలను అభివృద్ధి చేసినట్లు చెప్పారు. వీటి ద్వారా వినియోగదారులు విద్యుత్ అంతరాయం సమస్యల ఫిర్యాదు, బిల్లింగ్, కలెక్షన్ తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదుల నమోదు, నూతన సర్వీసుల మంజూరు, వాటి పర్యవేక్షణ వంటి సేవలను సులభంగా పొందగలరని వివరించారు.

# ధరణి పోర్టల్‌లో లోసుగులను తక్షణమే సరిచేయాలి

**సర్వే నెంబర్ల వారీగా డిజిటల్ సర్వే చేపట్టాలి**
**సిఎం కెసిఆర్‌కు కూనంనేని సాంబశివరావు లేఖ**

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** ప్రభుత్వం రెవెన్యూ శాఖలో తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌లోని లోసు గులను తక్షణమే పరిష్కరించాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. సర్వే నంబర్ల వారీగా డిజిటల్ సర్వే చేపట్టాలని కోరుతూ ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకు మంగళవారం లేఖ రాశారు. తెలంగాణ రాష్ట్రంలో 90 సంవత్సరాల క్రితం భూసర్వే చేయబడిందని.. ప్రస్తుతం చాలా చోట్ల సర్వేనంబర్ల హద్దు రాళ్ళు లేనందున భూవివాదాలు పెరిగిపోతున్నాయన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ, దేవాదాయ, వక్ఫ్‌బోర్డు, భూదానయజ్ఞభూములు అన్యాక్రాంతమవుతున్నాయన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సీఎంకి రాసిన లేఖలో పేర్కొన్నారు. సర్వే చేయిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి రెండు సంవత్సరాలు గడుస్తున్నా కార్యరూపం దాల్చలేదన్నారు. తక్షణమే భూసర్వే చేపట్టడానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని లేఖలో కోరారు. సాధాబైనామాలకు ఇప్పటికీ ధరణి పోర్టల్‌లో ఆప్షన్ పెట్టలేదన్నారు. విరాసతులు చేయాలని, అపరిష్కృతంగా మీ సేవాలో పెండింగ్‌లో ఉన్న అర్జీలను వెంటనే పరిష్కరించాలన్నారు. పట్టాపై ఆధార్‌కార్డు లాంటివి లింక్ కాకపోవడం, టెక్నికల్ సమస్యలతో నిరుపేద రైతులు వాస్తవ సాగుదారులు రైతు భీమా, రైతుబంధు పొందలేకపోతున్నారని లేఖలో పేర్కొన్నారు. సీలింగ్ భూముల వివరాలు సరిగా లేక పట్టా భూములుగా, కొన్ని ప్రభుత్వ భూములుగా, మరికొన్ని ల్యాండ్ సీలింగ్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పులు అమలు చేయక అట్టి భూములను అసైన్డ్ భూములుగా రికార్డు అవుతున్నం దున రైతులకు నష్టం జరగడమే కాకుండా .. వారు లావాదేవీలు జరుపుకొనుటకు వీలు లేకుండా పోయింద న్నారు. కాబట్టి ధరణి పోర్టల్‌లో జరిగిన లొసుగులు, అవకతవకలను సరిచేయాలని .. సర్వేనంబర్ వారీగా సమగ్ర సర్వే నిర్వహించాలని ముఖ్యమంత్రి కేసీఆర్‌కి రాసిన లేఖలో కూనంనేని సాంబశివరావు కోరారు.

## జాతీయస్థాయి క్రికెట్ జట్టుకు ఎంపికైన శ్రీచైతన్య స్కూల్ విద్యార్థిని త్రిష



**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాత వార్త:** శ్రీచైతన్య స్కూల్ ఈస్ట్ మారేడ్‌పల్లి బ్రాంచి(మెహదీపట్నం జోన్) నుంచి గొంగడి త్రిష జాతీయ స్థాయిలో ఇండియా అండర్–19 క్రికెట్ టీమ్‌లో స్థానం సంపాదించింది. ఈ నెల 27 నుంచి ప్రారంభమయ్యే టీ–20 సిరీస్‌లో ఆడనుంది. త్రిష ఈస్ట్‌మారేడుపల్లి బ్రాంచ్‌లో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదివిందని.. మరియు మేనేజ్‌మెంట్ సహాయంతో ప్రతిరోజూ ప్రాక్టీస్‌కు అనుమతి తీసుకొని పట్టుదలతో అటు క్రికెట్ ఆటను, ఇటు 10వ తరగతిలో 10–10 జీపీఏను సాధించింది. తన 8 సంవత్సరాల వయస్సులోనే జిల్లాస్థాయి అండర్–16 జట్టుకు ఆడింది. ఆపైన 12 సంవత్సరాల వయస్సులో అండర్–19 తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపిక అవడం ఒక విశేషం. అదేవిధంగా కళాశాల చదువును కొనసాగిస్తూ బీసీసీఐ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును కూడా గెలుచుకుంది. త్రిష ప్రధానంగ లెగ్ స్పిన్నర్‌గానే కాకుండా బ్యాటింగ్‌లోనూ తన ప్రతిభను కనబరుస్తూ ఆల్‌రౌండర్‌గా నిలిచింది. ఈ సందర్భంగా శ్రీచైతన్య స్కూల్ డైరక్టర్ సీమ మాట్లాడుతూ శ్రీచైతన్య స్కూల్- టెక్నో కరిక్యులమ్‌నందు విద్యార్థులు చదువుతోపాటు అనేక ఇతర అంశాలలో కూడా అత్యుత్తమ ప్రతిభను కనబరచవచ్చని దానికి త్రిష ఒక ఉదాహరణగా చెప్పారు. ఈ సందర్భంగా డైరక్టర్ సీమ త్రిషకు వారి తల్లిదండ్రులకు మరియు ఈస్ట్‌మారేడ్‌పల్లి బ్రాంచ్ అధ్యాపక బృందానికి అభినందను తెలియజేశారు.

# సంక్షేమ విద్యార్థుల విదేశీ విద్యకు ఉపకారవేతనాలు

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, ఈబిసి విద్యార్థుల విదేశీ విద్యకు తెలంగాణ ప్రభుత్వం ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం కింద 20 లక్షల వరకూ అందిస్తున్నట్లు రాష్ట్ర పౌర సంబంధాల శాఖ కమిషనర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వివరాల ప్రకారం ఈ ఎనిమిదేళ్లలో 4,919 మంది విద్యార్థులు లబ్ది పొందగా, వీరికి ప్రభుత్వం 885.99 కోట్ల రూపాయలను ఖర్చు చేసింది. వీటిలో ఎస్సీ కేటగిరిలో 935 మంది, ఎస్టీలో 208 మంది, బిసిలు 1,603 మంది, మైనార్టీలు 2,173 మంది ఉన్నారు. వీరంతా బ్రిటన్, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జర్మనీ, న్యూజిలాండ్, జపాన్, ఫ్రాన్స్, దక్షిణ కొరియా తదితర దేశాల్లోని ప్రఖ్యాత యూనివర్సిటీల్లో పిజి, పిహెచ్‌డి చేస్తున్నారు. ఎస్సీ విద్యార్థుల తరహాలోన మైనార్టీ విద్యార్థుల కోసం ఈ స్కాలర్ షిప్ పథకాన్ని 2015 మే 19న ప్రవేశపెట్టింది. వీరికి 10 లక్షల రూపాయల నుండి 20 లక్షల రూపాయలకు పెంచింది. ఆదాయ పరిమితిని కూడా 4.5 లక్ష రూపాయలకు పెంచారు. ఈ ఓవర్సీస్ స్కాలర్ షిప్ పథకం ద్వారా ఇప్పటి వరకూ 2,173 మంది విద్యార్థులకు 395 కోట్ల రూపాయలను విడుదల చేసింది. ఇక ప్రతిభావంతులైన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు గాను గతంలో ఒక్కొక్కరికి 10 లక్షల రూపాయలు ఇస్తుండగా, టిఆఎస్ ప్రభుత్వం దాన్ని 20 లక్షల రూపాయలు చేసింది. ఇందులో మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తూ 35 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నారు. ఇప్పటి వరకూ 935 మంది ఎస్సీలకు 167.71 కోట్ల రూపాయలు, 208 మంది ఎస్టీలకు 34.50 కోట్ల రూపాయల ఆర్థికసాయం అందించారు. ఇక బిసి విద్యార్థుల ని మిత్తం ఓవర్సీస్ స్కారల్ షిప్ పథకాన్ని 2016 అక్టోబరు 10వ తేదీన ప్రవేశపెట్టారు. ఇప్పటి వరకూ 1,603 మందికి 288.74 కోట్ల రూపాయలు ఖర్చు చేశారు.

## ప్రభుత్వ అధికారిపై దాడిచేసిన ఎమ్మెల్యేను కఠినంగా శిక్షించాలి

### యుఎస్‌పిసి స్టీరింగ్ కమిటీ డిమాండ్

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రభుత్వ అధికారిపై ఎమ్మెల్యే దాడి చేయడాన్ని యుఎస్‌పీసీ స్టీరింగ్ కమిటీ తీవ్రంగా ఖండించింది. మహాత్మాజ్యోతిబాపూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల విద్యా సంస్థల ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇన్‌ఛార్జ్ ఆర్‌సీవో నాగర్‌కర్నూల్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్‌రెడ్డిపై గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్‌రెడ్డి దౌర్జన్యాన్ని యుఎస్‌పీసీ స్టీరింగ్ కమిటీ నాయకులు జంగయ్య, చావ రవి, అశోక్ కుమార్, ముత్యాల రవీందర్, ఎస్ హరికిషన్, సోమయ్య, లింగారెడ్డి, పోచయ్య, సైదులు, పౌకత్ అలీ, రాజయ్య, జాడీ రాజన్న, కొమ్ము రమేష్ తీవ్రంగా ఖండించారు. విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ అధికారిపై దౌర్జన్యం చేసి, దుర్భాషలాడిన ఎమ్మెల్యేపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని యుఎస్‌పీసీ నాయకులు డిమాండ్ చేశారు.

# మానుకోట జిల్లా ప్రజాపరిషత్‌లో నిధుల గోల

- రెండు వర్గాలుగా విడిపోయిన అధికార పార్టీ సభ్యులు
- సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించిన జడ్పీటిసిలు

**మహబూబాబాద్ రూరల్, నవంబరు 22, ప్రభాతవార్త:** నూతనంగా మహబూబాబాద్ జిల్లాగా ఏర్పడిన తర్వాత తొలిసారిగా జిల్లా ప్రజాపరిషత్ పాలకమండలి కొలువుతీరిన నాటి నుండి నేటి వరకు జిల్లా ప్రజాపరిషత్‌కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మండలాల అభివృద్ధికి మంజూరు చేసే నిధులను జిల్లాలోని ఆయా మండలాల జెడ్పీటీసీలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మంత్రి సత్యవతి రాథోడ్, జిల్లా ప్రజాపరిషత్ చైర్‌పర్సన్ ఆం గోతు బిందు కుటుంబ సభ్యుల జోక్యంతో నిధులను ప్రైవేట్ వ్యక్తులకు విక్రయాలు జరుపుతున్నారని స్వయంగా జెడ్పీటీసీలే ఆరోపించారు. చైర్‌పర్సన్ కుటుంబ సభ్యుల జోక్యం రోజురోజుకు జిల్లా పరిషత్‌లో పెరిగిపోతుందని, ఇలాంటి సమయంలో ప్రభుత్వాలు మంజూరు చేసిన నిధులను అందరి జెడ్పీటీసీలకు సమానంగా మండలాల అభివృద్ధి కోసం మంజూరు చేయకుండా స్వంత మండలమైన బయ్యారం ప్రాంతానికే మంజూరు చేసుకోవటం జరుగుతుందన్నారు. పాలకమండలి ఏర్పాటైన నాటి నుండి జిల్లా పరిషత్‌లో జరుగుతున్న అనేక సమస్యలపై మంత్రులు సత్యవతి, దయాకర్ రావు, ఎమ్మెల్యేలు, జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. అయినా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆంగోతు బిందు మాత్రం తన పంథాన్ని అలాగే కొనసాగించుకుంటూ వస్తుంది. జిల్లాలో ఉన్న అన్ని మండలాలపై చైర్‌పర్సన్ సవతిప్రేమ చూపటం వలన అభివృద్ధి పనులు చేయలేక పోతున్నామని జడ్పీటీసీలు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశానికి మంత్రి సత్యవతి, ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్యేలు శంకర్ నాయక్, సీతక్క, కలెక్టర్ కె. శశాంక, అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్‌తోపాటు జిల్లా స్థాయి వివిధ శాఖల అధికారారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీలు చైర్‌పర్సన్ ఆంగోతు బిందు కార్యాలయంలో నిధుల కేటాయింపుపై సుమారు 2 గంటల పాటు చర్చలు జరిపినా ఎటూ తేలకపోవడంతో స్వయంగా మంత్రి ఎమ్మెల్యేలు, ఎంపీ వచ్చి జెడ్పీటీసీలుకు చెప్పినప్పటికీ మా సమస్యలను పరిష్కారం చేయాలని వారి దృష్టికి తీసుకెళుతూ వారు మాట్లాడుతూ ఇలాంటి సమయంలో జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం పెడితే ప్రయోజనం ఏముంటుందని, అందుకే ఈ సమస్యల పరిష్కారం చేయాలని ఉద్దేశంతో సర్వసభ్య సమావేశానికి హాజరు కాకుండా బహిష్కరించడం జరిగిందని తెలిపారు.



సమావేశమైన మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపి మాలోత్ కవిత తదితరులు

**సమస్యలను గాలికి వదిలేస్తున్న అధికార పార్టీ సభ్యులు: ఎమ్మెల్యే సీతక్క**

మహబూబాబాద్ జిల్లా ప్రజాపరిషత్‌లో అధికార పార్టీకి చెందిన జడ్పీటీసీలు ఇతర ప్రజా ప్రతినిధులు జిల్లా సమస్యలపై చర్చించకుండా నిధుల కేటాయింపులో న్యాయం జరగలేదని, సమావేశాన్ని వాయిదా వేయడం సరికాదని జిల్లా ప్రజల సమస్యలను ఇలాంటి సమావేశా ద్వారానే చర్చించి పరిష్కారం చేయాల్సింది పోయి వాళ్ల మధ్య ఉన్న వర్గ విభేదాలతో ఇలా చేయడం సరికాదన్నారు.



# కాశ్మీర్‌లో 300 మంది ఉగ్రవాదులున్నారు

## తెగింపు చర్యలకు పాల్పడనీయం

## లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేది

**పూంచ్, నవంబరు 22 :** జమ్మూకాశ్మీర్‌లో ప్రస్తుతం దాదాపు 300మంది ఉగ్రవాదులున్నారని, మరో 160మంది పాకిస్థాన్ ఎల్‌ఓసి వెంట పొంచి ఉన్నారని నార్తర్న్ కమాండ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేది తెలిపారు. అయితే, ఆ ఉగ్రవాదులను ఎలాంటి తెగింపు చర్యలకూ పాల్పడనీయమని ఆయన అన్నారు. మంగళవారం చారిత్రకో పూంచ్ లింక్ అప్ డ్షే ప్లాటినమ్ జూబ్లీకి హాజరైన సందర్భంగా ఆయన ఈ వివరాల్ని వెల్లడించారు.

2019 ఆగస్టులో కాశ్మీర్‌లో 370 అధికరణం రద్దు తర్వాత కేంద్రపాలిత ప్రాంతంలో గణనీయమైన మార్పులు వచ్చాయని, ఉగ్రవాద కార్యకలాపాలు చాలావరకు తగ్గాయని ఆయన తెలిపారు. పాకిస్థాన్ దురాక్రమణదారుల నుంచి సరిహద్దు జిల్లాను కాపాడేందుకు 1948లో భారత ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ ఈజ్లీ స్మారకార్థం పూంచ్ లింక్ అప్‌డే ప్లాటినమ్ జూబ్లీ నిర్వహిస్తున్నారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్(పిఒకె)ను వెనక్కి తెచ్చుకుంటామంటూ రక్షణశాఖమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఇటీవల చేసిన ప్రకటనపై అడిగినప్పుడు..ఆ విషయంలో పార్లమెంట్ తీర్మానం కూడా ఉన్నదని, అదేమీ కొత్త విషయం కాదని ద్వివేదీ అన్నారు. భారత ప్రభుత్వం ఏ ఆదేశాలిచ్చినా ఇండియన్ ఆర్మీ తప్పకుండా పాటిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

# 28 నుంచి ఐదో విడత ప్రజా సంగ్రామ యాత్ర

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 22:** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఐదో విడత ప్రజా సంగ్రామ యాత్రకు సిద్ధమయ్యారు. నవంబర్ 28న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పాదయాత్ర ప్రారభించనున్నారు. 28న బాసర సరస్వతి అమ్మవారి ఆలయంలో పూజలు చేసిన అనంతరం యాత్ర మొదలు పెట్టనున్నారు. అదే రోజున భైంసాలో ప్రజా సంగ్రామ యాత్ర ప్రారంభ సభ నిర్వహించనున్నారు. డిసెంబర్ 15 లేదా 16వ తేదీ వరకు బండి సంజయ్ యాత్ర కొనసాగే అవకాశం ఉంది.ఐదో విడుతలో కరీంనగర్‌లో ముగింపు సభ నిర్వహించనున్నారు. రాష్ట్ర సర్కార్‌కు వ్యతిరేకంగా బండి సంజయ్ ఇప్పటి వరకు 4 విడతలుగా పాదయాత్ర చేశారు. మొత్తం 21 జిల్లాల్లోని 13 లోక్‌సభ, 48 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 1,178 కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించారు. బండి సంజయ్ నాల్గో విడత పాదయాత్రను కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి ప్రారంభించారు. హైదరాబాద్ శివారులోని 9 నియోజకవర్గాలను కవర్ చేస్తూ 10 రోజుల పాటు పాదయాత్ర కొనసాగింది. ఇదే సమయంలో మునుగోడు ఉప ఎన్నిక షెడ్యూల్ రాడంతో ఐదో విడత ప్రజా సంగ్రామ యాత్ర ఆలస్యమైంది.

### 26 నుంచి ప్రజాగోస-బిజెపి భరోసా యాత్ర

ప్రజా సమస్యలను క్షేత్ర స్థాయిలో తెలుసుకునే ప్రయత్నంలో భాగంగా బిజెపి చేపట్టిన ప్రజా గోస-భరోసా యాత్ర ఈనెల 26 నుంచి ప్రారంభం కానుంది. డిసెంబర్ 14వ తేదీ వరకు యాత్ర కొనసాగనుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఒక్కో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఒకటి,రెండు అసెంబ్లీ సెగ్మెంట్లలో బైక్ ర్యాలీలు నిర్వహించనున్నారు. మెదక్,దుబ్బాక,ఆందోల్, జహీరాబాద్, గద్వాల్, నాగర్‌కర్నూల్, జడ్చర్ల,షాద్‌నగర్,చేవెళ్ల,పరిగి,నల్లగొండ,సూర్యపేట, తుంగతుర్తి,పరకాల, వర్ధన్నపేట, మహబూబాబాద్,ములుగు నియోజకవర్గాల్లో బైక్ ర్యాలీలు చేపట్టనున్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 200 బైక్‌లతో ర్యాలీ నిర్వహించనున్నారు. 10 నుంచి 15 రోజుల పాటు ఇవి కొనసాగనున్నాయి. నిత్యం నియోజకవర్గంలోని ఓ గ్రామంలో కార్నర్ మీటింగ్ నిర్వహించి స్థానిక సమస్యల గురించి నేతలు తెలుసుకోనున్నారు.

# తాటాకు చప్పుళ్లకు భయపడం

## మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 22:** తాటాకు చప్పుళ్లకు భయపడబోమని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. ఐటీ దాడులపై మంత్రి తలసాని మంగళవారంనాడు స్పందించారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలు టార్గెట్ చేస్తున్నాయని, వాటిని ఎదుర్కొంటామన్నారు. ఈ దాడులను ముందే ఊహించామని, సిఎం కెసిఆర్ ముందే చెప్పారని గుర్తు చేశారు. ఈ రోజు వ్యవస్థలు మీ చేతుల్లో ఉండొచ్చు, రేపు మా చేతుల్లో ఉండవచ్చన్న ఆయన... లక్ష్యం చేసుకొని దాడులు చేయడం సరికాదన్నారు. ఏదైనా ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలని, దేశ చరిత్రలో ఇలాంటి విధానాలను ఎప్పుడూ చూడలేదన్నారు. లక్ష్యంగా చేసుకున్న దాడులకు టిఆర్ఎస్ నాయకత్వం భయపడదని స్పష్టం చేశారు. జరుగుతున్న పరిణామాలను ప్రజాక్షేత్రంలోకి తీసుకెళ్తామని, ప్రజలను చైతన్యం చేసి ఎంటనేది వ్యవస్థలకు చూపిస్తామన్నారు. ఈనెల 27న టిఆర్ఎస్ జనరల్ బాడీ సమావేశం నిర్వహిస్తామని, 15 నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలతో నిర్వహించనున్నట్లు తెలిపారు.

# బీహార్‌లో పరిశుభ్రమైన తాగు నీరు

## ● అద్భుతమైన ప్రాజెక్టు పూర్తి చేసిన ఎంఇఐఎల్

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** అధ్యాత్మిక, పర్యాటక కేంద్రమైన బోధ్ గయా, గయా, రాజ్‌గిర్ నగరాలకు తాగు నీటి కష్టాలు తీరిపోనున్నాయి. శుద్ధి చేసిన గంగాజలాలు ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటాయి. ఇందుకు ఎంఇఐఎల్ సంస్థ మరో అద్భుతమైన ప్రాజెక్టును పూర్తి చేసింది. ఈ మేరకు దీనికి సంబంధించి ఎంఇఐఎల్ మంగళవారం ఒక ప్రకటనలో వీటి వివరాలను వెల్లడించింది. గంగా నదీలోని వరద నీటిని తాగు నీటిగా మార్చేందుకు బీహార్ సీఎం నితీష్‌కుమార్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. బీహార్‌లోని లక్షలాది మంది నివాసితులు, యాత్రికులకు తాగు నీటిని అందించేందుకు సీఎం కలల ప్రాజెక్టు హర్ ఘర్ గంగాజల్ మొదటి దశ పనులను ఆ రాష్ట్ర జలవనరుల శాఖ పూర్తి చేసింది. వర్షాకాలంలో ఇక్కడ మిగులు నదీ జలాలైన వరద నీటిని ఎత్తిపోతల ద్వారా 365 రోజులు ప్రజలకు తాగు నీరు సరఫరా చేసేలా ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. జల్ జీవన్ హరియాలీ మిషన్ కింద గంగాజల్ ఆపూర్తి యోజన ప్రాజెక్టును సీఎం ఈ నెల 27న రాజ్‌గిర్‌లో, 28న గయాలో ప్రారంభిస్తారు. దీంతో ఈ నగరాలకు ఇకపై తాగు నీటి కష్టాలు పూర్తిగా తీరనున్నాయి. ఈ సందర్భంగా బీహార్ జలవనరుల మంత్రి సంజయ్‌కుమార్ ఝూ మాట్లాడుతూ సీఎం దార్శనికత, స్థిరమైన సంకల్పంతో రికార్డు సమయంలో ఈ ప్రాజెక్టేను పూర్తి చేయడానికి సాధ్యపడిందన్నారు. రికార్డు వ్యవధిలో పూర్తి చేసి ప్రజలకు అందచేయడానికి మేఘా సంస్థ తన సామర్థ్యాన్ని ఉపయోగించిందని చెప్పారు. మొదటిదశలో ఇంటెక్ వెల్, పంప్‌హౌస్ నిర్మించారన్నారు. తదుపరి డిటెన్షన్ ట్యాంక్‌కు పైప్‌లైన్ నెట్‌వర్క్ ద్వారా నీరు పంపుతారని తెలిపారు. దీని కోసం వివిధ ప్రాంతాల్లో నాలుగు పంప్ హౌస్‌లు, మూడు భారీ రిజర్వాయర్లను నిర్మించినట్లు వెల్లడించారు. ఈ రిజర్వాయర్లలోకి వరద నీటిని నింపి అక్కడి నుండి మూడు నీటి శుద్ధి కర్మాగారాలకు పంప్ చేస్తారని పేర్కొన్నారు. దీనికోసం అదనంగా రెండు విద్యుత్ సబ్ స్టేషన్లు, 151 కిలోమీటర్ల పొడవు పైప్ లైన్‌ను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. నాలుగు



వంతెనలతో పాటు రైలు ఓవర్ బ్రిడ్జిని కూడా నిర్మించడం జరిగినట్లు ఆయన తెలిపారు.

# పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌పై

# స్థానిక కోర్టులో మొదలైన విచారణ

**ఇస్లామాబాద్, నవంబరు 22:** పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌పై మంగళవారం ఇక్కడి కోర్టులో విచారణ ప్రారంభమైంది. ఖరీదైన తోషఖానా బహుమతులకు సంబంధించిన సమాచారాన్ని దాచిపెట్టారని ఇమ్రాన్‌ఖాన్‌పై అభియోగాలపై కేసు దాఖలైన విషయం విదితమే. తోషఖానా అనే విభాగం కేబినెట్ డివిజన్ పరిపాలనా నియంత్రణలో ఉంటుంది. ఈ విభాగంలో దేశ పాలకులకు, పార్లమెంటేరియన్లు, ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు, అధికారులకు విదేశాల ప్రభుత్వాధినేతలు, విదేశీ ప్రముఖులు ఇచ్చే బహుమతులును భద్రపరుస్తారు. పాకిస్థాన్ ఎన్నికల కమిషన్ ఫిర్యాదు మేరకు పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌పై కోర్టులో విచారణ మొదలైంది. ఖాన్ తన నామినేషన్ పత్రాల సమర్పణ సందర్భంగా తప్పుడు ప్రతాలను వెల్లడించారని ఎన్నికల కమిషన్ గుర్తించి ఆయనపై ఫిర్యాదు చేసింది. తోషఖానా బహుమతులను మాజీ పిఎం ఖాన్ తన వద్దే ఉంచుకోవడమే కాకుండా వాటికి సంబంధించిన సమాచారాన్ని ఉద్దేశపూర్వకంగానే దాచిపెట్టారని, ముఖ్యంగా తాను అధికారంలో ఉన్న 2018, 2019 ఆర్థిక సంవత్సరాల్లో తనకు విదేశీ పర్యటనల సందర్భంగా వచ్చిన బహుమతుల వివరాలను వెల్లడించలేదని ఎన్నికల సంఘం తన ఫిర్యాదులో పేర్కొన్నది. ఇదిలా ఉండగా, మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ కోర్టులో విచారణకు హాజరుకాకపోవడంతో అదనపు సెషన్స్ జడ్జి జాఫర్ ఇక్బాల్ ఈ కేసు విచారణకు వచ్చే నెల 8వ తేదీకి వాయిదా వేశారు. కోర్టు ఎదుట హాజరు కావాల్సిందిగా పిటిఐ చైర్మన్, మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు సమన్లు పంపారు.



# యువత చేతిలోనే దేశ భవిష్యత్

## రోజ్‌గార్ మేళాలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



ఉద్యోగాలు పొందిన వారితో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తదితరులు

**పరవాడ,(విశాఖపట్నం) నవంబర్ 22, ప్రభాతవార్త** భారత దేశ భవిష్యత్ యువత చేతిలోనే ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఎన్టీపిసి సింహాద్రిలో రోజ్‌గార్ మేళాను నిర్వహించారు. ఈ మేళానుద్దేశించి దేశ ప్రధాని నరేంద్ర మోడీ పర్చువల్ సందేశాన్ని అందించారు. అనంతరం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్న వారినుద్దేశించి మాట్లాడుతు ప్రపంచంలోనే అత్యధిక యువశక్తిని కలిగిన భారత్ భవిష్యత్ ఎంతో బాగుండనుందని అన్నారు. జి20సదస్సును త్వరలో భారత్‌లో నిర్వహించనున్నామని అన్నారు.యువత భారత్ లక్ష్యం నెరవేర్చడానికి కృషి చేయాలని అన్నారు. కరోనా కష్టకాలంలో భారత్ కొంత మేర వెనుకంజ పడిన ప్రపంచ దేశాల్లో భారత్‌ను ప్రధాని నరేంద్ర మోడీ మెరుగైన దిశగా అడుగులు వేయ డానికి అనేక కఠిన నిర్ణయాలు కారణంగా కొవిడ్ మహమ్మారి నుండి ప్రజలందిరికి టీకాలు వేయించి ప్రజలకు భరోసా కల్పించారని అన్నారు. భారత్‌లో యువశక్తికి ప్రాధాన్యతనిస్తూ ఖర్మ భారత్ పేరుతో ఉపాధి అవకాశాలు కల్పిం చడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ఇందులో భాగంగానే ప్రతి నెల 70వేల మందికి కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగాలు కల్పిస్తున్నామని అన్నారు. యువతకు మౌలిక సదుపాయాల రంగంలో కూడా ముందజంలో ఉండడానికి స్కిల్ డెవలప్‌మెంటు కార్యక్రమాల ద్వారా వారికి శిక్షణనిస్తున్నామన్నారు. కరోనా సమయంలో వైద్య పరికరాలు,వేక్సిన్‌లు సైతం విదేశాలకు ఎగుమతి చేసేస్థాయికి భారత్ ఎదిగిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో అవినీతిలేని భారత్‌గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామన్నారు. 2014 నాటికి దేశంలో 723 యూనివర్సిటీలు ఉంటే ప్రస్తుతం 1050 యూనివర్సిటీలు దేశంలో ఉన్నాయని అన్నారు. విదేశీ యువతను విద్య కోసం ఆకర్షించే స్థాయికి భారత్‌ను చేర్చడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని అన్నారు.దేశంలో ప్రధాని జాతీయ రహదారుల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నారని అన్నారు. గ్రీన్ ఫీల్డు రహదారులు అభివృద్ధి పనులు ప్రారంభమైయ్యాయని అన్నారు. యువతకు ప్రభుత్వ రంగంలో ఉపాది కల్పించేందుకు రోజ్‌గార్‌మేళాను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ప్రస్తుతం అజాదికా అమృత మహోత్సవాలు జరుగుతున్నాయన్నారు. వచ్చే యేడాది ఆగస్టు నాటికి అన్ని రంగాల్లో కలుపుకుని ఉపాధి అవకాశాలు పెంపొందిచేందుకు కృషి చేస్తామని అన్నారు. 2047 నాటికి స్వాతంత్రంవచ్చి 100 ఎళ్లు పూర్తి అవుతుందని అన్నారు. అప్పటికి దేశ వ్యాప్తంగా 10 లక్షల ఉద్యోగాలు యువతకు అందిస్తామని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి నూతనంగా ఉద్యోగాలు పొందిన 70 మందికి నియామక పత్రాలు అందించారు. వీరు సిఐఎస్‌ఎఫ్, బ్యాంకింగ్, ఎఐఎంసి, బిఎస్‌ఎఫ్, ఐటిబిపి తదితర విభాగాల్లో నియమితులైయ్యారు. రోజ్‌గార్ మేళా ఉద్దేశాలతో కూడిన విడియె ప్రదర్శన ఆహుతులను అలరించింది. ఈ కార్యక్రమంలో ఎన్టీపిసి సిజియం రమేష్ చంద్ర,సిఐఎస్‌ఎఫ్ డిఐజి నందన్, ముఖేష్, బిజెపి రాష్ట్ర అద్యక్షులు సోము విర్రాజు,ఎమ్మెల్సీ మాధవ్,మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో ఎడబ్ల్యుఎస్ సెంటర్ ప్రారంభం

## స్వాగతించిన మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 22:** ప్రముఖ ఇంటర్నేషనల్ ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్‌కు చెందిన అమెజాన్ వెబ్ సర్వీసెస్ సెంటర్ హైదరాబాద్‌లో మంగళవారంనాడు ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ,పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఏడబ్లూఎస్ సెంటర్‌ను స్వాగతించారు. దేశంలోనే రెండో అతిపెద్ద అమెజాన్ వెబ్ సర్వీసెస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రీజియన్ సెంటర్‌ను ప్రారంభించినట్లు అమెజాన్ ఆసియా పసిఫిక్ రీజియన్ ప్రకటించింది. ఈ కొత్త సెంటర్ 2030 నాటికి సమారు రూ.36,300 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించింది. ఈ పెట్టుబడులతో సంత్సరానికి సగటును 48వేల ఉద్యోగాల కల్పన జరిగే అవకాశం ఉంది. హైదరాబాద్‌లో ప్రారంభించిన అమెజాన్ వెబ్ సర్వీసెస్ భవిష్యత్‌లో రూ.36,300 కోట్ల పెట్టుబడులు పెడతామని చెప్పిన ప్రకటనను స్వాగతిస్తున్నట్లు కెటిఆర్ పేర్కొన్నారు. ఈ సెంటర్ ఏర్పాటుతో దేశంలోనే ప్రగతి శీల డేటా సెంటర్ హబ్‌గా తెలంగాణ స్థానాన్ని బలోపేతం చేస్తుందని మంత్రి కెటిఆర్ తెలిపారు.

## నెత్తురోడిన జాతీయ రహదారి

# లారీని ఢీకొట్టిన బొలెరో

● అక్కడికక్కడే ఆరుగురు మృతి ● చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మరో ఇద్దరు మృతి ● ఇద్దరి పరిస్థితి విషమం

**చింతూరు, నవంబరు 22,ప్రభాతవార్త:** చిం తూరువద్ద జాతీయ రహదారిపై మంగళవారం మిట్ట మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం జరి గింది.ఈ ప్రమాదంలో ఘటనా స్థలం వద్ద ఆరుగురు అక్కడికక్కడే మృతిచెందగా, ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మరో ఇద్దరు మృతి చెందారు.దీంతో ప్రమాదంలో మృతుల సంఖ్య ఏనిమిదికి చేరింది. ఇద్దరు తీవ్రంగా గాయ పడ్డారు. క్షతగాత్రులను 108 వాహనంలో ఇడిపల్లి పిహెచ్‌సికి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. భద్రాచలం ఆసుపత్రిలో చికిత్స పొందతూ ప్రేమ్‌సింగ్(45),మనీషాటాగూర్(18) మృతి చెందారు. కార్తీక్ అనే యువకుడికి వెన్నుపూస విరగగా,మరో 7సం॥ వయస్సు ఉన్న బాబు దివ్యాన్ష క్షేమంగా ఉన్నాడు.ప్రభావార్త ప్రాథ మికంగా సేకరించిన సమాచారం ప్రకారం కొం డాగావ్‌జిల్లా దనోరా పోలీసు స్టేషన్‌లో పని చేస్తున్న ఒక కానిస్టేబుల్ నవంబర్ 14న ఆత్మ హత్య చేసుకున్నాడు.ఆ నేపథ్యంలో కీడుపోగోట్టుకోవటంలో భాగంగా కుటుంబ సభ్యులు భద్రాచలం వచ్చి కార్యక్రమాలు ముగించి,దైవ దర్శనం చేసుకొని వెనుతిరిగినట్టు తెలిసింది. తిరుగు ప్రయాణంలో అనుకోని ప్రమాదం జరిగి 8మంది ప్రాణాలు కోల్పోయారు. ఛత్తీస్ ఘడ్‌లోని బస్తర్‌జిల్లా పందిరిపాని కొందరిది కాగా, కొందరిది కొండాగావ్‌జిల్లా బీమిని గ్రా మం. మొత్తం 10మంది సిజి 17,కేజి 3630 నెంబరుగల బొలెరో పికప్ వాహనంలో భద్రా చలం దైవదర్శనానికి వెళ్లి,తిరిగి ఛత్తీస్‌ఘడ్ వెళ్తుండగా చింతూరు మండల కేంద్రానికి 20కిలోమీటర్ల దూరంలో ఉన్న బోడ్డుగూడెం గ్రామంలో ప్రమాదం జరిగింది. అత్యంత వేగంగా చింతూరు వైపు వస్తున్న బొలెరో వాహనం,చింతూరు వైపు నుండి భద్రాచలం వైపువెళ్తున్న సిజి18,హెచ్ 1660 నెం బరుగల లారీని ఎదురుగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బోల్లేరో వాహనం నుండి 8మంది ఎగిరి పడగా అక్కడి అక్కడే నలుగురు ప్రాణాలు కోల్పోయారు.నలుగురు గాయపడగా వారిని ఇడిపల్లి ఆసుపత్రికి తరలించారు.అక్కడి నుండిక్షతగాత్రులను భద్రాచలం తరలించగా చికిత్స పొందుతూ మరో ఇద్దరు మృతిచెందారు. దాంతో మృతుల సంఖ్య 8కి చేరింది.డ్రైవర్‌తో పాటు మరో వ్యక్తి మృతదేహాలు బోల్లేరోలో ఇరు క్కొని పోవటంతో స్దానికులు,పోలీసులు బోల్లేరు డోర్లను గడ్డపారలతో వంచి రెండు మృతదేహా లను బయటకు తీశారు.దాంతో ఘటన స్దలంలో మృతిచెందిన వారి సంఖ్య ఆరుకు చేరింది. మృతులకు సంబంధించి వివరాలు చెప్పే స్దితిలో ఎవరు లేరు. ఘటనా స్థలంలో దొరికిన ఆధార్ కార్డులను బట్టి గాయపడ్డ వారి పేర్లు మాత్రమే తెలిసే పరిస్దితి. క్షతగాత్రుల్లో 7సం॥వయస్సు ఒక్క బాలుడు దివ్యాన్ష తప్ప అందరి పరిస్దితి విషమంగానే ఉంది.గాయపడ్డ వారిలో దివ్యాన్ష అనే ఈ బుడతడు చెప్పిన వివరాల ప్రకారం వీరి కుటుంబాల ఆచుకి కొంత తెలిసింది..చింతూరు ఎయస్‌పి మహేశ్వర్‌రెడ్డి ఘటన స్దలానికి చేరుకొని మృత దేహాలను చింతూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. చింతూరు ఐటిడిఎ పివో ఘటన స్థలా న్ని సందర్శించి క్షతగాత్రులకు భద్రాచలంలో మెరుగైన వైద్యం అందిచేలా డిప్యూటీ డిఎం అండ్‌హెచ్‌ను ఆదేశించారు.

# శ్రద్ధాను నేనే హత్య చేశా

## కోర్టులో అంగీకరించిన అఫ్తాబ్

**న్యూఢిల్లీ, నవంబరు 22:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కాల్ సెంటర్ ఉద్యోగి శ్రద్ధా వాకర్ హత్య కేసులో నిందితుడు అఫ్తాబ్ అమీన్ పునావాలా తన నేరాన్ని అంగీకరించాడు. మంగళవారం నిందితుడు అఫ్తాబ్‌ను సాకేత్ కోర్టు ఎదుట హాజరుపర్చారు ఢిల్లీ పోలీసులు. తాను ఆవేశంలోనే శ్రద్ధాను హత్య చేసినట్లు నిందితుడు అఫ్తాబ్ కోర్టు ముందు అంగీకరించాడు. ఈ ఘటన జరిగి చాలా రోజులు అయినందున తనకు ఘటనకు సంబంధించిన చాలా విషయాలుగుర్తుకు రావడం లేదని అఫ్తాబ్ చెప్పడం విశేషం. ఈ కేసులో అఫ్తాబ్‌కు విధించిన ఐదు రోజుల కస్టడీ ముగియడంతో మంగళవారం అతడ్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సాకేత్ కోర్టు ముందు హాజరుపర్చారు. ఈ సందర్భంగా శ్రద్ధాను హత్య చేసింది తానేనని అఫ్తాబ్ ఒప్పుకున్నాడు. హత్య జరిగిన రోజు ఏం జరిగిందో, అదంతా ఘర్షణ వాతావరణంలో క్షణికావేశంలో జరిగిందని అఫ్తాబ్ చెప్పాడు. ఈ కేసు దర్యాప్తునకు తాను సహకరిస్తానన్నాడు అఫ్తాబ్. శ్రద్ధా శరీర భాగాలను విసిరేసిన ప్రాంతాల గురించి కూడా పోలీసులకు చెప్పినట్లు తెలిపాడు. అన్ని విషయాలు కోర్టుకు చెబుతానని, తాను చెప్పేవన్ని నిజాలేనని వెల్లడించాడు. పోలీసులను తప్పుదోవ పట్టించడం లేదని, తనకు చాలా విషయాలు గుర్తుకు రావడం లేదని కోర్టుకు అఫ్తాబ్ చెప్పాడని పోలీసులు వెల్లడించారు. కాగా శ్రద్ధాకు సంబంధించినవిగా చెబుతున్న 18 ఎముకలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అయితే అఫ్తాబ్ చెబుతున్న పలు ప్రాంతాల్లో శ్రద్ధా శరీరభాగాలు, హత్యకు ఉపయోగించిన పరికరాలు దొరక్కపోవడంతో అసలు అతడు నిజమే చెబుతున్నాడా? లేక తప్పుదోవ పట్టిస్తున్నాడా? అని పోలీసులు అనుమానిస్తున్నారు. నిందితుడికి నార్కో ఎనాలసిస్ పరీక్ష, పాలిగ్రాఫ్ పరీక్ష నిర్వహించనున్నారు. మరోవైపు అఫ్తాబ్ పోలీసులు కస్టడీని కోర్టు మరో నాలుగు రోజులు పొడిగించింది.

## ఫాం హౌస్ కుట్ర కేసు..

# ఇద్దరు నిందితుల సెల్‌ఫోన్లలో బడా నేతల ఫొటోలు

### కాల్ డేటాలో కీలక నేతలు, బడా బాబుల నంబర్లు

### ముగ్గురిని మరింతగా విచారించేందుకు సిద్ధమవుతున్న సిట్

**హైదరాబాద్, నవంబర్ 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫాం హౌస్ కుట్ర కేసులో అరెస్టయిన రామచంద్ర భారతి, సింహయాజులు సెల్‌ఫోన్లలో బడా రాజకీయ నేతలు, కేంద్రంలో కీలక హోదాలో వున్న నేతల ఫోటోలతో పాటు వారితో తరచూ సంభాషించినట్లుగా నంబర్లు వుండడం సిట్ అధికారులను షాక్ గురిచేయ సాగింది. ఈ కేసులో వీరితో పాటు అరెస్టయిన నందకుమార్ సెల్‌ఫోన్‌లో చోటటీ నేతల ఫోటోలు, ఫోన్ నంబర్లే వున్నా మిగతా ఇద్దరికి అనేక మంది బడా బాబులతో పరిచయాలు వున్నట్లు సిట్ విచారణలో తేలిందని తెలిసింది.

ఈ నేపథ్యంలో ముగ్గురిని మరోదఫా విచారించేందుకు సిట్ రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలోనే వీరిని కస్ట డీకి ఇవ్వాలని ఎసిబి కోర్టును కోరింది.

రాష్ట్రంలో టిఆర్ఎస్, బిజెపిల మధ్య రాజకీయంగా యుద్ధానికి దారితీసిన ఫాం హౌస్ కుట్ర కేసులో సిట్ విచారణ రాబోయే రోజుల్లో అనేక మలుపులు తిరిగే అవ కాశాలు కనిపిస్తున్నాయి. ఈ కేసులో ఇప్పటి వరకు బిజెపితో సంబంధాలున్నట్లు అభియోగాలు వస్తున్న రామచంద్ర భారతి, చిత్తూరు జిల్లాకు చెందిన ఓ చోటా స్వామి అలియాస్ చిన్నపాటి ఆశ్రమానికి పీఠాధిపతిగా చెబుతున్న సింహయాజులు, హైదరాబాద్‌కు చెందిన హోటల్ నిర్వాహకుడు నందకుమార్‌లు అరెస్టవడం తెలిసిందే. గత నెల 26వ తేదీన వీరిని మొయినాబాద్ పోలీసులు అరెస్టు చేసి చంచల్‌గూడ జైలుకు తరలించగా అప్పటి నుంచి వీరు జైల్లోనే వుండడం విదితమే. ఇదే సమయంలో ఈ కేసును విచారించేందుకు సర్కారు హైదరాబాద్ కమిషనర్ ఆనంద్ నేతృత్వంలో సిట్‌ను ఏర్పాటు చేసింది. దీని తరువాత కోర్టు అనుమతితో సిట్ అధికారులు అరెస్టయిన ముగ్గురు నిందితులను మూడు రోజుల పాటు విచారించి అనేక విషయాలను వెలుగులోకి తెచ్చారు. ఈ విషయాలను ఈ నెల 28వ తేదీన కోర్టుకు వెల్లడించాల్సి వుంది . ఈ కేసులో మరిన్ని విషయాలను వెలుగులోకి తెచ్చేందుకు బిజెపి కేంద్ర నాయకుడు బిఎల్ సంతోష్, కేరళకు చెందిన జగ్గుస్వామి అనే వైద్యుడు, తుషార్ అనే మరో వ్యక్తితో పాటు హైదరాబాద్‌కు చెందిన న్యాయవాది శ్రీనివాస్‌లకు సిట్ అధికారులు తాఖీదులు జారీ చేశారు. ఇందులో శ్రీనివాస్ విచారణకు రాగా మిగతా ముగ్గురు రా లేదు. ఈ విషయమై సిట్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. అయితే ఈ కేసులో సిట్ అధికారులకు రామచంద్ర భారతి, సింహయాజుల సెల్‌ఫోన్లలో అనేక మంది బడా నేతలు, కేంద్రంలో చక్రం తిప్పుతున్న కీలక నేతలతో వీరు కలిసి వున్న ఫోటోలు వున్నట్లు సమాచారం. బడా నేతలు, బడా బాబులతో రామచంద్ర భారతి, సింహయాజులు అత్యంత చనువుగా వుండడం సిట్ అధికారులకు షాక్‌కు గురిచేసినట్లు సమాచారం. ఇదే సమయంలో వీరిద్దరి సెల్‌ఫోన్‌ల కాల్ డేటాలో కేంద్రంలో కీలక హోదాలో వున్న వారి నంబర్లు, బడా రాజకీయ నేతల సెల్‌ఫోన్ నంబర్లు వుండడం సంచలనం రేపింది. వీరితో రామచంద్ర భారతి, సింహయాజులు అనేకసార్లు మా ట్లాడినట్లుగా సిట్ అధికారులు గుర్తించినట్లు తెలిసింది. ఇదే సమయంలో నందకుమార్ సెల్‌ఫోన్‌లో తెలుగు రాష్ట్రాలకు చెందిన బడా నేతల ఫోన్ నంబర్లు, వారితో కలి సి దిగిన ఫోటోలు వుండడం సిట్ అధికారులు గుర్తించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ఈ ముగ్గురిని మరోసారి విచారిస్తే ఫాం హౌస్ కుట్రో అనేక విషయాలు వెలుగు చూసే వీలుందని సిట్ అధికారులు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం సిట్ అధికారులు ఎసిబి కోర్టులో ప్రత్యేకంగా పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై బుధవారం నా డు విచారించనున్న ఎసిబి కోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో...? చూడాల్సి వుంది, ముగ్గురు నిందితులను మరోసారి కస్టడీలోకి తీసుకోవాలని సిట్ అధికారులు పట్టుదలగా వున్నారు. ఈ విషయంలో వారు అనేక అంశాలను కోర్టుకు తెలిపారు.

# 'ధమాకా' నుంచి డుడు.. సాంగ్



మాస్ మహారాజా రవితేజ, కమర్షియల్ మేకర్ త్రినాధరావు నక్కిన మాస్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ధమాకా.. రవితేజ సరసన టాలీవుడ్ హీరోయిన్ శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తున్న ఈచిత్రాన్ని టివి విశ్వప్రసాద్ భారీగా నిర్మి స్తున్నారు. ఇప్పటికే విడుదలైన ధమాకా పాటలు, టీజర్ అద్భుతమైన స్పందనతో సినిమాపై భారీ అంచనాలు పెంచాయి.. తాజాగా ఈ చిత్రం నుంచి డుడు సాంగ్‌ను నవంబర్ 25న విడుదల చేస్తున్నట్టు మేకర్స్ తెలిపారు.. ఈసందర్భంగా విడుదల చేసిన అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో రవితేజ లుక్ టెర్రిఫిక్‌గా ఉంది.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ , అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకాలపై రూపొందుతున్న ఈచిత్రానికి వివేక్ కూచిభొట్ల సహనిర్మాత.. ప్రసన్నకుమార్ బెజవాడ ఈచిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, సంభాషణలు అందిస్తున్నారు. బీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు.

# '18 పేజిస్' నుంచి 'నన్నయ్య రాసిన' లిరికల్ వీడియో...



జీఎ2 పిక్చర్స్, సుకుమార్ రైటిం గ్స్‌లో రాబోతున్న తదుపరి చిత్రం '18 పేజిస్'.. నిఖిల్ సిద్ధార్థ, అనుపమ పరమేశ్వరన్ నటిస్తున్న ఈ చిత్రాన్ని బన్నీవాసు నిర్మిస్తున్నారు. ఇదివరకే రిలీజైన ఈచిత్రం టీజర్ సినిమాపై మరిన్ని అంచాలను పెంచేసింది.. ఇటీ వలే కార్తికేయ2 సినిమాతో పాన్‌ఇండి యా హిట్ అందుకున్నారు. నిఖిల్ సిద్ధార్థ్, అనుపమ . ఈచిత్రం తర్వాత మళ్లీ ఇదే జంట ఈచిత్రంలో నటిస్తోంది.. ఈ చిత్రంపై ఇప్పటికే మంచి అంచనాలు ఏర్పడ్డాయి.. తాజాగా ఈచిత్రం నుంచి నన్నయ్య రాసిన.. అనే లిరికల్ వీడియో సాంగ్‌ను మేకర్స్ మంగళవారం విడుదల చేశారు. ఏ కన్నుకు ఏ స్వప్నమో నే రెప్పలైనా తెలిపేనా..అంటూ సాగి ఆకట్టుకుం టోంది.. ఈచిత్రానికి గోపీసుందర్ సంగీతం అందిస్తున్నారు.. కచ్చితంగా ఈపాట మెలొడీ హిట్ అవుతుంది.. పల్నాటి సూరప్రతాప్ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా డిసెంబర్ 23న క్రిస్మస్ కానుకగా విడుదల చేయనున్నారు.

# టైటాన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో బెస్ట్ ఫిల్మ్‌గా 'దహిణి-మంత్రగత్తె'

నేషనల్ అవార్డు విన్నింగ్ డైరెక్టర్ రాకేష్ టచ్ రివర్ తెరకెక్కించిన మరో విలక్షణ చిత్రం 'దహిణి- మంత్రగత్తె'.. ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్స్ వేదికలపై ఈసినిమా అద్భుతమైన స్పందనను , అవార్డులను రాబట్టుకుంటోంది.. తాజాగా రాజేష్ టచ్ రివర్ కీర్తి కిరీటంలో మరో వజ్రం వచ్చేసింది.. ఆస్ట్రేలియాలో జరిగిన టైటాన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో బెస్ట్ ఫీచర్ ఫిల్మ్‌గా దహిణి-ది విచ్ అవార్డును దక్కించుకుంది.. ఈ అవార్డును సోమవారం సిడ్నీలోని ప్యాలెస్ చౌవెల్ సినిమాలో ఘనంగా నిర్వహించబోతున్నారు. ఈ సంవత్సరం ప్రారంభంలో పసిఫిక్ బీచ్ ఇంటర్నేషనల్ ఫెస్టివల్ వేడుకల్లో బెస్ట్ ఫీచర్ ఫిల్మ్‌గా నిలిచింది.. స్వీడిష్ ఇంటర్నేషనల్ ఫిల్మ్‌ఫెస్టివల్ వేడుకల్లో బెస్ట్ ఫీచర్‌ఫిల్మ్‌గా నామినేట్ అయ్యింది.. దహిణి- మంత్రగత్తె మూవీ సోషల్ థ్రిల్లర్. భారతదేశం 17 రాష్ట్రాల అన్వేషణలో ఉన్న మంత్రగత్తె కథే ఈ సినిమా .ఇదొక క్రూరమైన వాస్తవికత. అంతర్జాతీయంగా పలు ప్రశంసలను అందకుంటునన దర్శకుడు రాజేష్ టచ్ రివర్ మంత్రగత్తె అన్వేష అనే విలక్షణమైన కాన్సెప్ట్‌తో సినిమాను తెరకెక్కించారు.. దీంతో ఇండియా సహా పలు దేశాలను పీడిస్తున్న మానవ హక్కులకు సంబంధించిన ఆందోళనను ప్రస్తావించారు. లింగ బేధమైన హింసకు సంబంధించిన రూపాల్లో మంత్రగత్తె అన్వేషణ అనేది ఒకటి.. ఈసినిమాతో అసలు ఎవరూ బహిరంగంగా మాట్లాడని విషయాలను స్క్రీన్‌పై చూపించే ప్రయత్నంచేశారు. సినిమాను పూర్తిగా ఒరిస్సాలో మంత్రగత్తెల అన్వేషణ ఎక్కువగా ఉండే మయూర్ భంజ్ జిల్లాలోచిత్రీకరించారు. తన్నిష్ట చటర్జీ ఇందులో ప్రధానపాత్రలో నటించారు. జెడి చక్రవర్తి ఇప్పటి వరకు ఎపుడూచేయని ఓ వైవిధ్యమైన పాత్రనుపోషించటం విశేషం.. ఇంకా ఆషికీ హుస్సేన్, బద్రూల్ ఇస్లామ్, అంగనా రాయన, రిజ్జు బజాజ్, జగన్నాథ్ సేత్, శ్రుతీ జయన్, దిలీఆప్ దాస్ వంటి వెర్సటైల్ ఆర్టిస్టులు సైతం ఇందులో కీలకపాత్రల్లో నటించి మెప్పించారు. ఒరియన్ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రై.లి , సన్‌టచ్‌ప్రొడక్షన్స్ బ్యానర్లపై పద్మశ్రీ అవార్డుగ్రహీత, మానవతా నాయకురాలు సునీత కృష్ణన్, ప్రదీప్ నారాయణ్‌తోకలిసి ఈచిత్రాన్ని నిర్మించారు.




# 'గాలోడు' సక్సెస్‌ను ముందే ఊహించా: రాజశేఖరరెడ్డి

సుడిగాలి సుధీర్ హీరోగా నటించిన పక్కా మాస్ ఎంటర్‌టైనర్ గాలోడు.. గెహ్నా సిప్పి హీరోయిన్‌గా నటించిది. ఈచిత్రానికి రాజశేఖరరెడ్డి పులిచర్ల దర్శకత్వంవహించారు. ఈచిత్రం ఈనెల 18న థియేటర్లలో విడుదలై సూపర్‌హిట్ టాక్ అందుకుంది. ఈసందర్భంగా దర్శకుడు రాజశేఖరరెడ్డి మీడియాతో మాట్లాడారు.. గాలోడు మంచి కమర్షియల్ కంటెంట్ కావటం తో ఈ విజయాన్నిముందే నేను ఊహించానని అన్నారు. తాను ఇది వరకు కమర్షియల్ డైరెక్టర్ల వద్ద పని చేశానని, తాను చేసిన చిత్రాలన్నీ కూడ దాదాపుగా హిట్ అయ్యాయన్నారు. అందుకే ఈసినిమా మీద ముందు నుంచి నమ్మకంగానే ఉన్నానన్నారు. తాను ముందు డైలాగ్ రైటర్‌గా పనిచేశానని, కాబట్టి కథలో ఎక్కడైనా స్లోగా అన్పిస్తే డైలాగ్స్ తో మ్యానేజ్ చేశానని, అది చాలా ప్లస్ అయ్యిం దన్నారు. నేను ఎక్కువగా ఘోస్ట్ రైటర్‌గానే పనిచేశానన్నారు.. కానీ ఎప్పటికైనా సక్సెస్ అవు తాను అనే నమ్మకంతోనే ఉన్నానన్నారు. తన వద్ద బౌండ్ స్క్రిప్టులున్నాయని, అవి సుధీర్‌గారికి సూట్ అవుతాయి కాబట్టే ఆయనతో సినిమాలు చేశానన్నారు.ఇపుడు గజ్జల గుర్రం అనేది కథగానే ఉందని, అందుకే కాస్త లేట్ అవుతుందన్నారు. ఎంత కొత్తదనంతో సినిమాలు వస్తున్నా కూడ అందులో ఎంటర్‌టైన్‌మెంట్ ఉండాల్సిందే అన్నారు. కంటెంట్ లేకుండా ఎంత బడ్జెట్ పెట్టినా కూడ వృథానే అన్నారు. అందుకే ఒక కమర్షియల్ డైరెక్టర్‌గా పేరు తెచ్చుకోవాలని ఉందన్నారు. గాలోడు సినిమాకు మంచి ప్రశంసలు , విమర్శలు వచ్చాయని, వాటిని సరిదిద్దుకుంటానన్నారు.



vaartha.com





# 'మెగాస్టార్' మూవీ సెట్‌లో 'పవర్‌స్టార్'


మెగాస్టార్ చిరంజీవి క్రేజీ ప్రాజెక్టు 'వాల్తేరు వీరయ్య' ..బాబీ కొల్లి దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రం సెట్‌లోకి ప్రత్యేక అతిఆతిథి విచ్చేశారు. పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ తన హరిహర వీరమల్లు చిత్ర దర్శకుడు క్రిష్, నిర్మాత ఏఎం రత్నంతో కలిసి హైదరాబాద్‌లోని సెట్స్‌ను సందర్శించారు. బుధవారం అధికారికంగా విడుదల కానున్న బాస్ పార్టీ పాటను చూసి పవన్‌కల్యాణ్ ఆనందించారు. దర్శకుడు కొల్లి బాబ్జీ ఈ మెగా మూమెంట్‌పై గొప్ప సంతోషం వ్యక్తం చేశారు. 'ఇది ఎప్పటికీ గుర్తుపెట్టుకునే గొప్ప క్షణం.. మా మోస్ట్ ఫేవరేట్ పర్సన్స్ మెగాస్టార్ చిరంజీవిగారు, పవన్‌కల్యాణ్‌గారు పక్కనే ఉన్నాను.. కళ్యాణ్‌గారు బాస్ పార్టీ.. పాటను చూశారు.. కళ్యాణ్‌గారికి చాలా నచ్చింది.. ఆయన గొప్ప పాజిటివ్ పర్సన్.. ఎన్నేళ్లు గడిచినా అదే ప్రేమ, వాత్సల్యం..' అని బాబీ ట్వీట్ చేశారు. ఈసందర్భంగా పవన్‌కల్యాణ్ షూటింగ్ స్పాట్‌కు వెళ్లి పాటను చూస్తున్న ఫొటోలను బాబీ షేర్ చేశారు. మంగళవారం విడుదలైన ఈ పాట ప్రోమోకు మంచి స్పందన లభించింది.. దేవిశ్రీ ప్రసాద్ చేసిన మాస్ నంబర్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.. బాస్ పార్టీలో చిరంజీవి సరసన ఊర్వశి రౌతేలా సందడి చేయబోతోంది. ఈచిత్రంలో శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ భారీస్థాయిలో ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. జికె మోహన్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. 2023 సంక్రాంతి కానుకగా ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

**త్రిగున్, మేఘా ఆకాష్ హీరోహీరోయిన్లుగా శ్రీకాంత్ సిద్ధం దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'ప్రేమదేశం'.. శ్రీ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై శిరీష సిద్ధం ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది.. మణిశర్మ సంగీతంలో రూపొందిన పాటలకు మంచి మార్కులు పడ్డాయి. డిసెంబర్ 2న ఈచిత్రం గ్రాండ్ రిలీజ్ కానుంది.. ఈ నేపథ్యంలో ఈచిత్రంలో ప్రాముఖ్యమైన పాత్రలో కన్పించనున్న సీనియర్ హీరోయిన్ మధుబాల మీడియాతో మాట్లాడారు. ఆమె మాటల్లోనే.**

## అదే నాకు ప్లస్..



నేను ఇదివరకు చాలా వరకు తల్లిపాత్రలు చేశాను. ఇపుడు హీరోయిన్‌గా చేయలేను కాబట్టి తల్లిపాత్రలు వస్తాయి.. ఆ పాత్రను నా కోసమే రాశానని దర్శకుడు అన్నారు. నేను ముందు నో చెప్పాను.. కానీ పదేపదే నన్ను కలవాలని ప్రయత్నిస్తూనే ఉన్నారు.. ఇన్ని సార్లు ప్రయత్నాలు చేస్తున్నారు కదా.. నేను చేయాలని ఫిక్స్ అయ్యా.. తల్లీ కొడుకల రిలేషన్ చాలా చక్కగా చూపించారు. ప్రేమ దేశం అనేటైటిల్ నాకు చాలా నచ్చింది.. ఈసినిమా లోని మ్యూజిక్ కూడ అద్భుతంగా ఉంటుంది. ఇండస్ట్రీలో ఎపుడూ పోటీ తత్వం ఉంటుంది.. హీరోయిన్‌గా చేసినపుడు అంతే ఇపుడు కూడ అంతే. .కానీ దాన్ని నేను కాంపిటీషన్‌లా ఎపుడూచూడను.. మనకు ఏపాత్ర దాసి ఉంటే.. ఆ పాత్రలు వస్తాయి.. సుహాసిని, చారు హాసన్ ఇలా అందరూ కలిసి ఓ వెబ్ సిరీస్ చేశారు. అలా మాకు కూడ ఫ్యామిలీ అంతా కలిసి నటించాలని ఉంది.. కానీ సరైన కథ దొరకాలి.. అయతే ఈ ప్రాజెక్టును మాత్రం మేం నిర్మించం కేవలం నటించాలని మాత్రమే ఉంది.. ప్రేమ దేశం సినిమా లో నేను కూడ ఒక హీరోయిన్‌లాంటి పాత్రలోనే కన్పిస్తాను.. నా పాత్ర కామెడీ యాంగిల్‌లో ఉండదు.. కానీ తమిళ్‌లో నేను స్వీట్ కార్న్ కాఫీ అనే వెబ్‌సిరీస్‌లో ఫుల్ కామెడీ రోల్ చేశాను. నేను మామూలుగానే సరదాగా ఉంటాను. ఆ వెబ్‌సిరీస్ చూశాక.. అందరూ నా కామెడీ టైమింగ్ బాగుందని అన్నారు. నాకు ఫుల్ లెంగ్త్ కామెడీ రోల్ చేయాలని ఉంది.. త్రిగుణ్ నాకు ఆదిత్ లానే తెలుసు.. ఫస్ట్‌సీన్ అతనితోనే ఉంది. కొత్త దర్శకుడు కొత్త కళా ఎలా కలిసి పోవాలని అనుకుంటూ ఉన్నానను.. ఆదిత్ పెర్ఫామెన్సన చూసి నాకు కాన్ఫిడెన్స్ వచ్చింది. ఎంతో సహజంగా నటించేశాడు.. మేఘా అయితే స్వీట్,, యాక్టివ్ పర్సన్.. తెలుగు, హిందీచాలా దగ్గరగా ఉన్నట్టు అన్పిస్తోంది.. తమిళ్, మిగతా భాషల్లో కాస్త డిఫరెంట్ అన్పిస్తుంది.. తెలుగులో అయితే దర్శకులతో చర్చించే అవకాశం ఉంటుంది.. తెలుగు భాష నాకు అంతగా తెలియకపోయినా మిగతా భాషల్లో నటించిన దానికంటే బాగా పెర్ఫామెన్స్ చేసినట్టుగా అన్పిస్తుంది.. నేను దేవాజు అనే ద్విభాషా చిత్రంలో నటిస్తున్నాను.తమిళ్ దేవాజులో కంటే తెలుగు దేవావులోనే చక్కగా చేసినట్టు అన్పిస్తోంది. నా కెరీర్ ప్రారంభంలో ఈ భాషలోనేచేయాలి.. ఆ భాషలోనే చేయాలని అనుకోలేదు.. అన్ని భాషల్లో సినిమాలు చేశాను.. ఈ మధ్యే నేను ఒక తెలుగు సినిమాను పూర్తిచేశాను.. గేమ్ ఆన్ అనే చిత్రం అద్భుతమైన కథతో రాబోతోంది.. ఇపుడు తెలుగులో పనిచేస్తేనే. ఎక్కువ రీచ్ వస్తుంది.. అందుకే నేను తెలుగు సినిమాలపై ఫోకస్ పెట్టాను. రోజా, జెంటిల్‌మెన్, అల్లరి ప్రియుడు, అన్నయ్య, యోధ ఇలా కొన్ని చిత్రాల్లో నాకు మంచి పేరు వచ్చింది. ఇవన్నీ నాకు నచ్చిన చిత్రాలే. గోవింద, హత్కడి అనే సినిమాల పెద్దగా ఆడకపోయినా కూడ అవి నాకు ఇష్టం.. ఆసినిమాల్లో నేను ఎక్కువగా కామెడీ రోల్స్‌చేశాను. ప్రస్తుతం నన్ను ఎవ్వరూ కూడ ముంబై అమ్మాయిగా చూడటం లేదు. రకుల్‌ప్రీత్ వంటి హీరోయిన్లు ఇక్కడకు వచ్చి తెలుగు నేర్చుకున్నారు. ఏ భాషలో సినిమా చేస్తే ఆ భాషకు చెందిన అమ్మాయిగా కన్పించేందుకు ప్రయత్నిస్తాను.. నేను అయితే ఎక్కువగా నార్త్ ఇండియన్‌లా కన్పించను.. సౌత్ ఇండియన్‌లా కన్పించను .అదే నాకు ప్లస్.. నేను ప్రస్తుతం హిందీలో కర్తమ్ హుక్తమ్ అనే సినిమాను సోనమ్ షాతో కలిసి చేస్తున్నాను. మరో సినిమా షూటింగ్ దశలో ఉంది.. జీ5లో ఓ వెబ్‌సిరీస్ చేస్తున్నాను. వివేక్ వర్మ దర్శకత్వంలో మరో సినిమాను చేస్తున్నాను. ఈ మధ్యే 'కలిబలి' అనే సినిమా వచ్చింది.



**నాకు కామెడీ రోల్స్ అంటే ఇష్టం.. నా వద్దకు వచ్చిన వాటిల్లో నచ్చిన కథలను మాత్రమే ఎంచుకుంటాను. నెగెటివ్ రోల్ అయినా కామెడీ రోల్ అయినా నేను చేసేందుకు రెడీ ..**

# 'ఇంటింటి రామాయణం'

తెలుగు ఓటిటి ఆహా..లో ఇంటింటి రామాయణం అనే చిత్రం రాబోతోంది.. ఇందులో నరేష్, రాహుల్ రామకృష్ణ, నవ్యస్వామి, గంగవ్వ, బిత్తిరి సత్తి నటించారు.. సురేష్ నాగెడ్ల ఈచిత్రాన్నితెరకెక్కించారు.. డీజే టిల్లు, భీమ్లానాయక్ వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలను నిర్మించిన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ సినిమా ద్వారా ఓటిటిలోకి ప్రవేశించనుంది.. మధ్యతరగతి కుటుంబాల్లో సహజంగా జరిగే సంఘటనల నేపథ్యంలో ఈచిత్రాన్ని తెరకెక్కించారు.. కరీంనగర్ ప్రాంతంలో నివసించే రాములు (నరేష్) కుటుంబం ఓ సమస్యల్లో చిక్కుకుంటుంది.. దీంతో కుటుంబ సభ్యు ల్లోనే ఒకరిపై మరొకరు అనుమానాలు పుట్టుకొస్తాయి.. వారిలో దాగి ఉన్న అసలు రూపాలన్నీ బయటకు వస్తాయి. త్వర లోనే ఈచిత్రం ఆహాలో స్ట్రీమింగ్ కానుంది.. నవం బర్21న ఈసినిమాకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఓటిటిలో ఇలా తొలిసారిగా ఎంట్రీ ఇస్తుం డటంపై సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ, ఈసినిమాలో ఎంతో మంది మంచి నటులున్నారని అన్నారు. ఎంతో గొప్ప టీం పనిచేసిందన్నారు. ప్రతిఒక్కరూ ఈసినిమాబాగా రావాలని కష్టపడ్డారన్నారు. ఆహాలో రాబోతున్న మా చిత్రం అందరికీ ఎల్లపుడూ గుర్తుండిపోయేలా ఉంటుందన్నారు. మానవ బంధాలు, సంబం ధాలు జీవిత గుణపాఠాలు ఇలా అన్నింటినీ చిత్రంలో చూపించామన్నారు.. అంతా మనకు తెలిసిన ప్రపంచంలా ఉంటుందన్నారు. కానీ కొత్తగా ఉంటుందన్నారు.



# ఎన్‌సి 22 ప్రీలుక్ రిలీజ్



అక్కినేని నాగచైతన్య, వెంకట్ ప్రభు క్రేజీ కాంబినేషన్‌లో తెలుగు,తమిళ ద్విభాషా చిత్రం రెండు నెలల క్రితమే సెట్స్‌పైకి వెళ్లింది.. ఎన్‌సి 22 అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈచిత్రంలో కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. నాగచైతన్య కెరీర్‌లో అత్యంత భారీ చిత్రాల్లో ఎన్‌సి 22 ప్రాజెక్టు ఒకటి.. మంచి తారాగణం, అద్భుతమైన సాంకేతిక విభాగం ప్రకటనలతో ఈచిత్రం భారీ బజ్‌ను క్రియేట్ చేసింది.. ఇపుడు మేకర్స్ స్టన్నింగ్ ప్రీలుక్‌తో అభిమానులు, సినీ ప్రేమికులను సర్‌ప్రైజ్ చేశారు. ప్రీలుక్‌లో నాగచైతన్య పోలీసు అవతార్‌లో ఫెరోషియస్ లుక్‌లో కన్పించారు. నాగచైతన్య తోటి అధికారులు చేతుల్లో లాక్ చేయ బడినట్టు తెలుస్తోంది. అతని ఆవేశాన్ని అదుపు చేయటానికి తుపాకీలను కూడ గురిపెట్టటం చూడవచ్చు. ఈ ఇంటెన్స్‌లుక్, ఫస్ట్‌లుక్‌పై అంచనాలను పెంచేసింది.. ఫస్ట్‌లుక్ ఈనెల 23న ఉదయం 10.18 గంటలకు చైతన్య పుట్టినరోజుసర్‌ప్రైజ్‌గా విడుదల కానుంది.. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. ఈచిత్రానికి దిగ్గజ తండ్రీకొడుకులు సంగీత ద్వయం ఇళయరాజా, యువన్‌శంకర్ రాజా సంగీతం అందిస్తున్నారు. వి.పవన్‌కుమార్ ఈచిత్రాన్ని సమర్పిస్తున్నారు.

# 'మీట్ క్యూట్' ప్రీస్ట్రీమింగ్ సెలబ్రేషన్స్



నాచురల్ స్టారన నాని సమర్పణలో వాల్ పోస్టర్ సినిమా బ్యానర్‌పై ప్రశాంతి త్రిపురనేని నిర్మిస్తున్న ఎంథాలజీ 'మీట్ క్యూట్'.. నాని సోదరి దీప్తి గంటా ఈచిత్రంతో దర్శకురాలిగా పరిచయం అవుతున్నారు. సత్యరాజ్, రోహిణి, ఆదాశర్మ, వర్ష బొల్లమ్మ, ఆకాంక్షిసింగ్, రుహానిశర్మ, సంచిత పూనాచా, అశ్విన్‌కుమార్, శివ కందుకరి, దీక్షిత్‌శెట్టి, గోవింద్ పద్మ, సూర్య, రాజా ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈనెల 25న సోనీలివ్‌లోస్ట్రీమింగ్ కానుంది.. ఈనేపథ్యంలో ప్రీస్ట్రీమింగ్ ఈవెంట్‌ను నిర్వహించారు. హీరో నాని మాట్లాడుతూ, మీట్ క్యూట్ చాలా క్యూట్ ఎంథాలజీ అన్నారు. అందరూ చాలా ఎంజాయ్ చేస్తారనే నమ్మకం ఉందన్నారు. ఇందులో అయిదు కథలు ఉన్నాయన్నారు. సందేశంలా కాకుండా చాలా చిన్న విషయాలను చాలా సెటిల్డ్‌గా అందంగా ప్రజెంట్ చేసే కథ అన్నారు. ఈ కథలో చాలా బ్యూటిఫుల్ మూమెంట్స్ ఉన్నాయ

# సందడిగా 'బేబీ' టీజర్ రిలీజ్ ఈవెంట్

ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్య నటిస్తున్న కొత్త చిత్రం 'బేబీ'.. ఈ చిత్రాన్ని మాస్ మూవీ మేకర్స్ పతాకంపై ఎస్కేఎన్, దర్శకుడు మారుతి సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. సాయి రాకేష్ దర్శకత్వం వహిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈసినిమా త్వరలో విడుదలకు సిద్ధమవుతోంది.. తాజాగా ఈచిత్రం టీజర్‌ను హైదరాబాద్‌లో విడుదల చేశ్శారు. ప్రముఖ దర్శకులు అనిల్ రావిపూడి, హరీశ్ శంకర్, వశిష్ట, వెంకటేష్‌మహా, విఐ ఆనంద్‌పాల్గొన్నారు. అనిల్ రావిపూడి మాట్లాడుతూ, మంచిసినిమా చేయాలనే ప్యాషన్ ఉన్న టీం అంతా కలిస్తే ఎలాంటి అవుట్ పుట్ వస్తుందో బేబీ సినిమా టీజర్ చూపించిందన్నారు. ఆటోల వెనుక ప్రేమ గురించి మంచి మంచి కొటేషన్స్ రాస్తుంటారు. ఆ భాషలో తప్పులున్నా, భావం చాలా బాగుంటు ంది. అలాంటివి ఈ సినిమా టీజర్‌లో వాల్ మీద పెట్టారు. ఐడియా చాలా బాగుంద న్నారు. ఆనంద్ కెరీర్‌లో బేబీ మంచి సినిమాగా నిలిచిపోతుందన్నారు. టీం అందరికీ ఆల్‌ది బెస్ట్ అన్నారు. దర్శకుడు మారుతి మాట్లాడుతూ, ప్రేక్షకులకు నచ్చేలా ఈ కథ ఉంటుందన్నారు. ఆనంద్, విరాజ్ ఇద్దరి నటన ఆకట్టుకుంటుందన్నారు ఈసినిమా మేం చూసుకున్నాక చాలా సంతృప్తిగా అన్పిం చిందన్నారు. బడ్జెట్‌కు రాజీపడకుండా క్వాలిటీగా సినిమాను చేశామన్నారు. మనపై వచ్చే విమర్శలే గొప్ప చిత్రాలు చేసే స్ఫూర్తనిస్తాయన్నారు. కార్యక్రమంలో దర్శకుడు సాయి రాజేష్, నిర్మాత ఎస్కేఎన్, హీరో ఆనంద్ దేవరకొండ, హీరోయిన్ వైష్ణవి, హీరో విరాజ్ అశ్విన్,తదితరులు మాట్లాడారు.



# ఈ నొప్పులతో జాగ్రత్త !



సాధారణంగా మహిళల్లో నెలసరి సమయంలో పొత్తికడుపులో నొప్పి వస్తూ ఉంటుంది. కేవలం పిరియడ్స్ అప్పుడే కాకుండా మరికొన్ని సందర్భాల్లో కూడా కడుపునొప్పి రావడం మనం గమనిస్తూనే ఉంటాం. దీనికి సరైన కారణమేంటో చాలామందికి తెలియకపోవచ్చు. పైగా ఇది చిన్ని సమస్యే కదా అని దాన్ని అశ్రద్ధ చేయడం లేదా ఇంటి చిట్కాలు పాటించడం.. అదీ కాదంటే మాత్రలు వేసుకోవడం.. ఇలా దాన్నుంచి ఏదోలాగా ఉపశమనం పొందుతుంటాం. అయితే ఇలా చేసే ముందు నొప్పి వస్తున్న విధానాన్ని బట్టి అది ఎలాంటి ఆరోగ్య సమస్యలకు సూచనో తెలుసుకోవచ్చంటున్నారు నిపుణులు. తద్వారా నొప్పిని గుర్తించి, దాన్ని వైద్యులకు వివరించి సరైన చికిత్స పొందే అవకాశం కూడా ఉంటుంది.

**ఇన్ఫెక్షన్ కావచ్చు....** మూత్రనాళంలో మొదలై పొత్తికడుపు వరకు నొప్పి చేరుకొంటే దాన్ని మూత్రనాళ సంబంధిత ఇన్ఫెక్షన్లకు సూచనగా భావించాలి. కడుపు నొప్పితో పాటు యూరిన్‌కి వెళ్లేటప్పుడు మంట, నొప్పి కూడా యూరిన్ ఇన్ఫెక్షన్లు వచ్చినప్పుడు సాధారణంగా కనిపించే లక్షణాలు, కొన్ని సందర్భాల్లో మూత్రంతో పాటు రక్తం కూడా పడే అవకాశాలుంటాయి. దీన్ని నిర్లక్ష్యం చేస్తే.. ఇన్ఫెక్షన్ ప్రభావం కిడ్నీల వరకు వ్యాపిస్తుంది. అప్పుడప్పుడూ మూత్ర వ్యవస్థలో కణితులు ఏర్పడటం వల్ల కూడా ఇలా నొప్పి వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి ఇలా మూత్రనాళం నుంచి పొత్తికడుపు వరకు నొప్పి వస్తున్నట్లయితే వెంటనే సంబంధిత వైద్యులను సంప్రదించడం మంచిది. మూత్రపరీక్ష చేయడం ద్వారా వైద్యులు మూత్ర సంబంధిత ఇన్ఫెక్షన్ ఉందో లేదో తెలుసుకొని ఆ తర్వాత చికిత్స చేయడం ప్రారంభిస్తారు. అంతేకానీ.. చిన్న సమస్యే కదా అని వదిలేస్తే అది క్రమంగా ప్రాణాల మీదకు వచ్చే అవకాశమూ లేకపోలేదు.

**పొత్తికడుపు మధ్యభాగంలో...** కొంతమంది మహిళల్లో పొత్తికడుపు మధ్య భాగంలో తరచూ నొప్పి వస్తున్నట్లుగా అనిపిస్తుంది. దీనికి గర్భాశయం, ఫెలోపియన్ ట్యూబ్స్,



అండాశయాల్లో ఏదో ఒకదానిలో నొప్పి వస్తున్నట్లు భావించాలి. ఇది మహిళల్లో ప్రత్యుత్పత్తి వ్యవస్థకు సంబంధించి ఎండో మెట్రియోసిస్, ఫైబ్రాయిడ్స్, పెల్విక్ ఇన్‌ఫ్లమేటరీ డిసీజ్, అండాశయాల్లో సిస్టులు.. వంటి ఆరోగ్య సమస్యలకు సూచనగా భావించాలి. వీటిని నిర్లక్ష్యం చేస్తే.. గర్భస్రావం జరగడం లేదా ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ (ఫెలోపియన్ ట్యూబ్స్‌లో బిడ్డ పెరగడం) వంటి క్లిష్టమైన సమస్యలు ఎదురుకావచ్చు. కాబట్టి పొత్తికడుపు మధ్య భాగంలో తరచూ నొప్పి వస్తుంటే వైద్యులను సంప్రదించడం మంచిది.

**బొడ్డు దగ్గర మొదలై...** కొన్ని సందర్భాల్లో కడుపు నొప్పి బొడ్డు దగ్గర మొదలై ఛాతీ వరకు పాకుతుంది. దాంతో పాటు కడుపులో మండుతున్నట్లుగానూ అనిపిస్తే అది పెప్టిక్ అల్సర్‌కి సూచనగా భావించవచ్చు. ముఖ్యంగా ఇది రాత్రివేళల్లో ఇబ్బంది పెడుతూ ఉంటుంది. దీనితో పాటు ఒక్కసారిగా బరువు తగ్గడం, ఆహారం జీర్ణం కాకపోవడం, వాంతులవడం, ఛాతీ నొప్పి వంటి ఇతర లక్షణాలు కూడా కనిపిస్తాయి.

**కడుపు ఉబ్బరంతో పాటు..** కడుపు ఉబ్బినట్లుగా అనిపించడంతో పాటు ఎక్కువ నొప్పి వస్తే.. అది ఉదర సంబంధిత క్యాన్సర్లకు సూచన కావచ్చు. కాబట్టి సత్వరమే వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలి.

**కంటిభాగంలో...** కొంతమంది స్త్రీలలో కంటిభాగంలో చాలా తక్కువ స్థాయిలో నొప్పి వస్తూ ఉంటుంది. నొప్పి తీవ్రత తక్కువగా ఉంది కదా అనే ఉద్దేశంతో చాలామంది దీన్ని పెద్దగా పట్టించుకోరు. కానీ ఆరు నెలలకు మించి ఈ నొప్పిని భరిస్తున్నట్లయితే.. దాన్ని పెల్విక్ కంజెషన్ సిండ్రోమ్‌కి సూచనగా భావించాలి. దీనిని సత్వరమే చికిత్స తీసుకోవడం తప్పనిసరి. కాబట్టి నొప్పి తీవ్రస్థాయికి చేరుకోకముందే వైద్యులను సంప్రదించడం ఉత్తమం. ❑

# బరువు తగ్గించే పియర్ !



▶ .చర్మం, కురుల ఆరోగ్యానికి విటమిన్ ఎ తప్పనిసరి. ఇది ఈ పండులో సమృద్ధిగా లభిస్తుంది. దీనిలోని జీక్సాంథిన్, లుటీన్ ముడతలు, మచ్చలను దూరంచేసి చర్మం యవ్వనంగా ఉండేలా చేస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్‌తో పోరాడతాయి. కాపర్, కాల్షియం, ఫాస్పరస్, మాంగనీరస్, మెగ్నీషియం ఎముకల ఆరోగ్యానికి సాయ పడతాయి. ఆస్టియోపోరోసిస్ ఉన్న వారు దీన్ని రోజూ తీసుకుంటే సమస్య నుంచి త్వరగా బయట పడొచ్చు.

▶. వేగంగా బరువు తగ్గాలా? రోజువారీ ఆహారంలో పియర్‌ని చేర్చుకోమంటున్నారు నిపుణులు. దీనిలో పీచు ఎక్కువ. తిన్నాక చాలాసేపు ఆకలనిపించదు. కెలోరీలూ తక్కువే. పండులో నీటిశాతం ఎక్కువుండటంతో జీర్ణక్రియను మెరుగుపరచి బరువు తగ్గడంలో సాయపడుతుంది.


▶. దీనిలోని గుణాలు మెటబాలిజంను మెరుగు పరుస్తాయి. విటమిన్ సి, కె ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. మధుమేహం, గుండెజబ్బులనూ దరి చేరనివ్వవు. ఐరన్, కాపర్ గుణాలెక్కువ. తరచూ తీసుకుంటే అనీమియాను రానివ్వదు. తరచూ నీరసపడుతున్నా, అలసిపోతున్నా దీన్ని రోజూ తీసుకోండి. ఫలితం త్వరగా కనిపిస్తుంది.

▶ విటమిన్ సి, ఎలు గాయాలను త్వరగా మాన్పడమే కాదు.. రోగనిరోధకతనూ పెంచుతాయి. పిల్లల్లో తరచూ జలుబు, ఆరుగుదల లేకపోవడం వంటివి కనిపిస్తే ఈ పండుని ఇవ్వండి. సమస్యలు దూరమవుతాయి. దీనిలోని ఫ్లావనాయిడ్లు, సినమిక్ ఆసిడ్లు క్యాన్సర్‌ని దరి చేరనివ్వవు. యాంథోసియానిన్ టైప్2 మధుమేహాన్ని అడ్డుకుంటుంది. ❑

# సత్యోపదేశమే సత్యసాయి సందేశం



సత్యధర్మశాంతి ప్రేమ అహింసలకు ఓ ఆకారం వస్తే ఆకారం భగవాన్ శ్రీ సత్యసాయి బాబా అనేది బాబా భక్తుల విశ్వాసం. తాను ఆచరించిందే తన సందేశంగా 'నా జీవితమే నా సందేశం' అని చెప్పిన మహనీయుడు స్వామి. స్వామి నెలకొల్పి నిర్వహించిన విద్యాలయాలు వినూత్న పద్ధతిలో నడపబడు తుంటాయి. ఆ విద్యాలయాలలో మామూలు విద్యతో పాటు మనిషి మనిషిగా మారేందుకు అవసరమైన మహోన్నత విద్యను కూడా అందిస్తారు. విలువల ఆధారిత విద్యను అందించటంలో ఆ విద్యాలయాలది ఓ ప్రత్యేకత. తరగతి గది పాఠాలతోపాటు గురుశిష్యుల అనుబంధం నేపథ్యంలో, అత్యున్నత స్థాయి ఆధ్యాత్మిక విద్యను కూడా నేర్పుతారక్కడ. మహోన్నతమైన విషయాలను మామూలు విషయాలతో సమనవ్వయం చేస్తూ వివరించటం ఆ విద్యాలయాల ప్రత్యేకత. సత్యసాయి భగవానుని 'అందరినీ ప్రేమిచు అందరినీ సేవించు' అనే తత్వాన్ని అన్నింటా ఆచరిస్తుంటారు. ఆ విద్యాలయలలో. అతి క్లిష్టమైన ఆధ్యాత్మిక విషయాలను, సరళంగా ఆసక్తికరంగా అక్కడి గురువులు ఉదాహరణ పూర్వకంగా వివరిస్తుంటారు. విద్యార్థులు మంత్రముగ్ధులై వింటుంటారు. గురువుల బోధనా తీరు విద్యార్థులను బాగా ఆకట్టుకుంటుంది.



అక్కడ చదువుతున్న విద్యార్థులను చాలా అమితంగా ప్రేమించేవారు సత్యసాయిబాబా, ' నా విద్యార్థులే నా నిజమైన ఆస్తి' అనేవారు బాబా. విద్యార్థులకు అన్నింటిలోను ఎంతో ప్రాధాన్యత యిచ్చేవారు. ఓ పర్యాయం స్వామి విద్యార్థులతో మాట్లాడుతున్నారు. తాను చెప్పదలచుకున్నది చెప్పుకుంటూ పోయే పద్ధతికి భిన్నంగా, చెబుతున్న విషయాన్ని మధ్యలో ఆపి, మధ్య మధ్యలో విద్యార్థులను ప్రశ్నలు అడుగుతుంటారు స్వామి. చెబుతున్న విషయం అర్థమవుతోందో లేదో తెలుసుకోవడానికి స్వామి ఆచరించే పద్ధతి అది. ఘాఢత బాగా ఉన్న లోతైన విషయాన్ని, స్వామి ఆ రోజు వివరిస్తున్నారు. చెప్పటం ఆపి ఓ విద్యార్థిని ఓ ప్రశ్న అడిగేరు 'ఒకటికి ఒకటి కలిస్తే ఎంత బంగారు?. అని, ప్రతి ఒక్కరిని బంగారు అని సంబోధించడం స్వామి అలవాటు. ఏ మాత్రం తడుము కోకుండా 'రెండు' అని సమాధాన మిచ్చేడు ఆ విద్యార్థి. మిగిలిన విద్యార్థులను కూడా అడిగేరు స్వామి. అందరూ మూకుమ్మడిగా 'రెండు' అనే వంతపాడేరు. 'ఆహా అలాగా బంగారు! అయితే మీ అందరి సమాధానం శుద్ధ తప్పు.' అన్నారు స్వామి. 'అదెలాస్వామీ' అని అడిగేరు విద్యార్థులు. 'అవును బంగారూ, ఒకటికి ఒకటి కలిస్తే, మీరన్నట్లు రెండు అయితే అది గణితం. ఒకటికి ఒకటి కలిస్తే, ఒకటే అయితే అది ఆధ్యాత్మికం.' అని అసలు నిజం బయట పట్టెరు స్వామి. విద్యార్థులకు ఏమీ అర్థం కాక అయోమయంగా అమాయకంగా చూస్తున్నారు. అప్పుడు స్వామి చెప్పారు. 'అవును బంగారు జీవాత్మ పరమాత్మలో కలిస్తే పరమాత్మే కదా'. అని వివరించేరు స్వామి. ఆనందంతో విద్యార్థులు చప్పట్లు కొట్టేరు. అవును! ఉన్నది ఒక్కటే, రెండోది లేదు. ఆధ్యాత్మికం లెక్కవేరు. అది భౌతికానికి అందదు. ఓ పర్యాయం స్వామి విద్యార్థులతో సంభాషిస్తున్నారు. ఒక విద్యార్థి. 'స్వామీ! అందరూ అనుకునేట్లు మీరు భగవంతుడేనా?' భయపడుతూనే అడిగేడా విద్యార్థి. 'ఇంత గొప్ప మహాడౌటు నీకెందుకు వచ్చింది బంగారూ?' అన్నారు స్వామి. స్వామి ఎంతో ప్రశాంతంగా, మరెంతో ఆప్యాయంగా యిలా చెప్పేరు. 'అవును బంగారూ! నేను భగవంతుడినే. ఏ మాత్రం సందేహం అక్కర్లేదు. నిజానికి నేనేకాదు. నువ్వూ భగవంతుడివే.' అని నవ్వుతూ సమాధానమిచ్చేరు స్వామి. కంగుతిన్నాడా విద్యార్థి బాగా తెలివైనవాడు. ధైర్యం కూడగట్టుకుని' నేను కూడా భగవంతుడినేనా? నేనూ కూడా భగవంతుడినే అయితే, ఈ భజనలు నాకెందుకు? పూజలెందుకు? వ్రతాలెందుకు? ఆరాధనలెందుకు? అర్చలెందుకు? ఇవన్నీ నాకెందుకు స్వామీ?' అని అడిగేడా విద్యార్థి ధైర్యంగా. స్వామి అప్పుడిలా చెప్పేరు. 'నేను భగవంతుడిని అని నాకు తెలుసు బంగారూ. నువ్వు భగవంతుడుని అని నీకు తెలీదు. అదే మనిద్దరికీ తేడా. నువ్వు భగవంతుడుని అని నువ్వు తెలుసుకునేందుకు నువ్వు చేయవలసిన సాధనా మార్గంలో, నీకు ఉపయోగపడే సాధనాలు నువ్విప్పుడు చెప్పినవన్నీ. నువ్వు భగవంతుడుని అని నీకు తెలిసిపోయిన తర్వాత, భజనలు, అర్చనలు వగైరా నువ్వన్నవన్నీ అవసరం లేనివే.' అని చెప్పారు స్వామి ఎంతో ఆధ్యాత్మిక లోతులున్న, బాగా ఘాఢత గలిగిన వివరాణాత్మక సందేశమది. అరటి పండుని ఒలిచి, ఆధ్యాత్మికాన్ని అరచేతిలో పెట్టి అందించే స్వామిక స్వామే సాటి! హేట్సాఫ్ టు స్వామి !! స్వామిని అనుకరిద్దాం. స్వామిని అనుసరిద్దాం. స్వామి మార్గాన్ని ఆచరిద్దాం. ఆధ్యాత్మి కాన్ని అర్థం చేసుకుందాం. ఆధ్యాత్మికాన్ని అనుభవిద్దాం. జీవితాలను ఫలవంతం చేసుకుందాం.

**- రమాప్రసాద్ ఆదిభట్ల**

ఆధ్యాత్మికం

# తనలాంటి వికలాంగులను నడిపిస్తోంది!



పోలియో వల్ల తాను పడిన బాధలు ఇతరులు పడకూడదనుకుందామె. ఒక ట్రస్ట్ ఆరంభించింది. ఆ మార్గంలో వారిని నడిపించడమే కాదు, ఆ దారి తన వృద్ధికి దారితీసి అపూర్వ ఆత్మవిశ్వాసాన్ని నింపింది. సేవాపథంలో సంతృప్తి పొందుతూ మరెందరికో మార్గగామి నిలిచింది మధుమైఖురీ.

అందాకా ఆడుతూపాడుతూ తిరుగుతున్న చిన్నారి మధుకు పన్నెండేళ్ల వయసులో రెండు కాళ్లకూ ఒక చేతికీ పోలియో వచ్చింది. ఆ బాధను దిగమింగడం ఒక ఎత్తయితే సాటివారు చూపించే సానుభూతి మరీ దుర్భరమనిపించేది. స్వతంత్రంగా నిలబడి, ఈ జాలికబుర్లు వినిపించనంత ఎత్తుకు ఎదగాలి అనుకుంది. దాన్ని సాకారం చేసుకుంది. ఉత్తరాంచల్ గ్రామీణ బ్యాంకులో ఉన్నతాధికారిగా పదవీ విరమణ చేసిన మదుమైఖురీ.

'నా వైకల్యం నాకెన్నో అవకాశాలను కల్పించినట్లయింది. నేనెం చేయొచ్చు, చేయాలి అనుకున్నాను. ఘర్వాల్‌కు చెందిన క్రియాశీలి మోహన్ జాగుడి నాకు ఆదర్శం. ఆమె ప్రభావంతో 1997లో గోకుల్ సంస్థను ఆరంభించాను. ఈ పాతికేళ్లలో పదివేలమంది వికలాంగులకు సాయం చేయగలిగాను. సంస్థ నెలకొల్పి మూడేళ్లయిన సందర్భంగా 2000 సంవత్సరంలో భారీ ఎత్తున మెడికల్ క్యాంప్ నిర్వహించాం. 800 మందికి మూడు చక్రాల సైకిళ్లు, వీల్‌చెయిర్లు, ఊతకర్రలు ఇచ్చాం. 2007లో ఆరంభించిన ఫిజియోథెరపీ సెంటర్‌లో 4 వేల మందికి పైగా లబ్ధి పొందుతున్నారు. 2010లో మొదలైన కృత్రిమ అవయవాలను అమర్చే ప్రోస్థెసిస్ సెంటర్‌లో 502 మంది లబ్ధి పొందారు.

**రామాయణం సూర్తి...**

నా చిన్నతనంలో అమ్మ రోజూ నాన్నమ్మకు రామాయణం చదివి వినిపించేది. రాముడి దుఃఖవర్ణన విన్నప్పుడు నా శారీరక బాధ చాలా చిన్నదనిపించింది. పోలియో వ్యాధి నుంచి ఎలా నెట్టుకురావాలని అమ్మానాన్నల్ని అడిగాను. వాళ్లకీ ఏం చెప్పాలో తోచలేదు. అయితే కొన్నేళ్ల తర్వాత ఎడమచేతికి సర్జరీ చేశారు. నేనున్న స్థితిలో పెళ్లి వద్దనిపించింది. అమ్మానాన్నా నా నిర్ణయాన్ని గౌరవించి ఒత్తిడి చేయలేదు. నేను ఒంటరిగా ఉన్నా ఎందరో వికలాంగులకు పెళ్లిళ్ల చేసే అదృష్ట కలిగింది. గోగుల్ సంస్థ సేవానిరతి, లక్ష్యాలను విశ్వసించిన ప్రభుత్వం ఎంతగానో సహకరిస్తోంది. మా ఉద్యమ స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా 252 మంది వికాలాంగులైన చిన్నారులకు ప్రభుత్వం సాయం చేసింది. ఆరోగ్యపరంగానే కాకుండా పిల్లలూ పెద్దలకు తర్ఫీదిచ్చేందుకు రుద్రప్రయాగ్ జిల్లాలో కంప్యూటర్ ట్రెనింగ్ కేంద్రాన్ని నెలకొల్పాం. సేవా సంస్థలన్నీ ఏకతాటిమీద నడిస్తే మరింత ఎక్కువమందికి ప్రయోజనం చేకూరుతుంది' అంటారీమె. ❑

# నలుగురిలో చులకన చేయొద్దు !



పిల్లలంతా ఒకేలా ఉండరు. కొందరు చదువుల్లో వెనకబడితే, మరికొందరు.. ఇతర విషయాల్లో మందకొడిగా ఉంటారు. అయినంత మాత్రాన ఇతరుల కంటే తీసిపోయినట్లు కాదు. అది ఆత్మన్యూనతకు దారి తీయకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే. అందుకేం చేయాలంటే..

- తల్లిదండ్రులుగా పిల్లల భవిష్యత్తు ఉన్నతంగా ఉండాలని కోరుకోవడం మంచిదే కానీ.. మీ ఆలోనల్నీ, ఆశయాల్నీ వారి మీద రుద్దకండి. మీ అంచనాలకు తగ్గట్లు వారు లేకపోతే.. అందుకు విమర్శించడం, అందరి లోనూ చులకన చేయడం సరికాదు. ఇది వాళ్లని ఆత్మన్యూనతకి గురిచేస్తుంది. అలాకాకుండా ముందు పిల్లల ఇష్టాలనూ, ఆరిని ఇబ్బంది పెట్టే అంశాలనూ తెలుసుకోండి. వారిలో లోపాలకు అవి ఎంత వరకూ కారణమో గమనించండి. వాటిని పరిహరించడానికి కృషి చేయండి. అప్పుడు వారు లక్ష్యాన్ని చేరుకోగలరు.
- ఎప్పుడూ ఇతర పిల్లలతో పోల్చవద్దు. ముఖ్యంగా తోబుట్టువులతో అసలు పోల్చకండి. పోలిక ఆత్మన్యూనతకి దారితీసి, వారి ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. ఎవరి వ్యక్తిత్వాలు వారివి. ఎవరి ప్రత్యేకతలు వారివి అన్నది గుర్తుంచుకోండి. వారి వారి తత్వాల ఆధారంగా వారికి లక్ష్యాలు నిర్దేశించండి.
- మీ భయాల్ని, అనుమానాల్ని పిల్లల ముందు బయటపెట్టకండి. ధైర్యాన్ని నూరి పోస్తూ, సానుకూల అంశాల్ని ప్రస్తావించండి. మీ జీవితంలో జరిగిన సంక్లిష్ట సంఘటనల్ని చెబుతూ వాటినుంచి మీరెలా బయటపడ్డారో.. ఎలా పరిస్థితుల్ని అధిగమించారో వాళ్లకి చెప్పాల్సిందే అలాగని.. అదే పనిగా నీకోసం అది చేశా.. ఇది చేశా అనడం వల్ల మీపై ప్రతికూల భావం ఏర్పడే ప్రమాదం ఉంది.
- పిల్లలు పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకుంటే ప్రశంసించండి. వాళ్లే సాధించినా మెచ్చుకోండి. చిన్నారుల గెలిచిన బహుతులను నలుగురికి చూపించి వాళ్ల ముందు గొప్పగా చెప్పండి. ఒక ప్రశంస వాళ్లలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుంది. అలానే ఏదైనా ప్రయత్నించి ఓడిపోతే నీకేమీ రాదని తిట్టకండి. ఓటమిని కూడా గెలుపుతో సమానంగా అంగీకరించాలని చెబుతూ వెన్ను తట్టి ప్రోత్సహించండి. ఓటమిని సానుకూల దృక్పథంతో విశ్లేషించుకుని గెలుపు దిశగా సాగడం ఎలానో నేర్పించండి. ❑

## చెలి చిట్కా



కాఫీ పొడి నిల్వ చేసిన డబ్బాలో రెండు బిర్యానీ ఆకులు వేయండి. ఎక్కువ రోజులు తాజాగా ఉంటుంది.

# కీరా పుడ్డింగ్



**కావలసినవి**

... బియ్యం : అరకిలో, కీరాదోస: పావుకిలో, కొబ్బరికాయ్ ఒకటి, బెల్లంతురుము : 400గ్రా, ఉప్పు: చిటికెడు

**తయారు చేసే విధానం :** బియ్యం నాలుగు గంటలపాటు నాననివ్వాలి. కొబ్బరి తురమాలి. కీరా తొక్కు తీసి సన్నగా తురమాలి. బియ్యంలో నీళ్లు వంపేసి మిక్సీలో వేయాలి. అందులోనే తురిమిన కొబ్బరి, కీరాదోస తురుము తగినన్ని నీళ్లు వేసి మెత్తగా దోసెపిండిలా రుబ్బాలి. విడిగా ఓ గిన్నెలోకి బెల్లంతురుము, ఉప్పు వేసి అది కరిగేవరకూ కలపాలి. ఇప్పుడు రుబ్బిన మిశ్రమాన్ని వేసి బాగా కలపాలి. ఇడ్లీ కుక్కర్‌లో అడుగున నీళ్లు పోసి మరిగించాలి. ఓ మంద పాటి గిన్నెలో అడుగున నెయ్యిరాసి, ఈ మిశ్రమాన్ని వేసి మూతపెట్టి ఆవిరిమీద సుమారు 30 నిమిషాలపాటు ఉడికించాలి. చల్లారాక బయటకు తీసి కావలసిన సైజుల్లో ముక్కలుగా కోసుకుంటే సరి. ఇది బలవర్థకమైన ఆల్పాహారం . ❑

# కెరియర్‌లో గెలవాలంటే..

ఇద్దరు అమ్మాయిలలో ఒక అమ్మాయి కెరియర్‌లో అడుగు పెట్టినప్పటి నుంచి లక్ష్యాలను సాధిస్తుంటే మరో అమ్మాయి మాత్రం వెనుకబడుతోంది. కెరియర్‌లో నైపుణ్యాలను పొందాలంటే కొన్ని అలవాట్లను తప్పనిసరిగా పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు. ఉదయం త్వరగా నిద్రలేవడం అలవరుచుకోవాలి. అలా లేవాలంటే రోజూ రాత్రి ఒకే సమయానికి నిద్రపోవాలి. ధ్యాననం, యోగా వంటి వాటికి ప్రాధాన్యత నిస్తే, భావోద్వేగాలను అదుపులో ఉంచే నైపుణ్యం అలవడుతుంది. మనసు ప్రశాంతంగా ఉంటుంది. చల్లని లేదా గోరు వెచ్చని నీటిలో 20 నిమిషాల ఈత మెదడును రోజంతా చురుకుగా ఉంచుతుంది. సమయపాలనతో చేసే ఈ వ్యాయామాలన్నీ ఆరోగ్యాన్నిస్తాయి. కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడానికి మెదడును చురుకుగా మారుస్తాయి.



**ప్రణాళిక....** రాత్రి నిద్రపోయే ముందు ఆ రోజు చేసిన పనులన్నింటినీ ఓసారి పరిశీలించుకోవాలి. మరుసటి రోజు పూర్తిచేయాల్సిన వాటిని డైరీలో పొదుపరుచుకోవాలి. పనుల ప్రాముఖ్యతను బట్టి వరుసక్రమంలో రాసి, వాటిని పూర్తిచేసేలా ప్రణాళిక వేసుకోవాలి. ఆ రోజు జరిగిన సంతోషకరమైన క్షణాలను గుర్తుకు తెచ్చుకుంటే మనసంతా సానుకూలంగా మారుతుంది. అనుకున్నట్లుగా రోజును పూర్తిచేసినందుకు హాయిగా నిద్రపడు తుంది. కంటినిండా నిద్రతో శరీరం, మెదడు ఆరోగ్యవంత మవుతాయి. ఉదయానికి మనసంతా ఉల్లాసంగా ఉంటుంది.

**సమన్వయం...** కెరియర్ గురించి మాత్రమే కాకుండా స్వీయ సంరక్షణకూ ప్రాముఖ్యతనివ్వాలి. శారీరక మానసికా రోగ్యం ఉంటేనే కుటుంబ ఆరోగ్యాన్నీ పరిరక్షించగలం. పోషకాహారానికి ప్రాధాన్యతనివ్వడం, ఆరేడు గ్లాసుల నీటిని తీసుకోవడం అలవరుచుకోవాలి. లక్ష్యాలను సాధించగలననే ఆత్మవిశ్వాసాన్ని వీడకుండా ఉంటే, అది ముఖంలోనూ ప్రతిఫలించి మరింత అందంగా కనిపించొచ్చు. కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడానికి సిద్ధంగా ఉంటేనే, నిత్యం అభివృద్ధి చెందుతున్న సాంకేతికతను అనుసరించొచ్చు. మల్టీ టాస్కింగ్‌తోనే కెరియర్, కుటుంబ సమన్వయం సాధ్యం. కుటుంబంతో కలిసి గడిపే సమయం బంధాలను బలపరుస్తుంది. వ్యక్తిగత సంతోషం బయటి ప్రపంచాన్ని గెలవడానికి కావాల్సినంత శక్తినిస్తుంది. ❑

# మూడో టి20మ్యాచ్ టై
# సిరీస్ భారత్ కైవసం




**నేపియర్(న్యూజిలాండ్):** న్యూజిలాండ్ జట్టుతో జరిగిన మూడో టి20 మ్యాచ్ టైగా ముగిసింది. నేపియర్ వేదికగా జరిగిన ఈమ్యాచ్‌లోముందు బ్యాటింగ్‌చేసిన కివీస్‌జట్టు 19.4 ఓవర్లలో 160 పరుగులకు ఆలౌట్‌కాగా వర్షం కారణంగా మ్యాచ్‌నిలిచిపోయే సమయానికి భారత్ తొమ్మిది ఓవర్లలో నాలుగు వికెట్లనష్టానికి 75 పరుగులు చేసింది. ఎంతకూ వర్షం తగ్గకపోవడంతో

## భారీ వర్షం మ్యాచ్‌కు అడ్డంకి

డక్‌వర్త్‌లూయిస్ నిబంధనల ప్రకారంభారత్ విజయానికి 76 పరుగులు అవసరం కాగా మ్యాచ్‌టైగా ముగిసిందని అంపైర్లు ప్రకటించారు. తొమ్మిదో ఓవర్ చివరి బంతికి న్యూజిలాండ్ మిస్‌ఫీల్డింగ్ కారణంగా సింగిల్‌రావడంతో భారత్ మ్యాచ్‌ను టైగా ముగించగలిగారు. 8.6 ఓవర్లలో మిస్ ఫీల్డింగ్ తమ ఓటమికి కారణమయిందని మ్యాచ్ అనంతరం మిచెల్ శాంట్నర్ అన్నాడు. వర్షం పడితే ఎన్నిపరుగులు అవసరమనే విషయమై తమకు అవగాహనలేదని కివీస్ క్రికెటర్ అన్నాడు. మరో వికెట్‌పడితే మ్యాచ్ మావైపే ఉండేదన్నాడు. అంతకుముందు బ్యాటింగ్‌లో కాన్వే 49 బంతుల్లో 59, గ్లేన్‌ఫిలిప్స్ 33 బంతుల్లో 54తో రాణించడంతో 15 ఓవర్లలో రెండు వికెట్లనష్టానికి 129 పరుగులుచేసిన కివీస్ సులువుగా 180 పరుగులుచేసింది.

చివరిలో మహ్మద్‌సిరాజ్, అర్షదీప్‌సింగ్ చెలరేగడంతో 160 పరుగులకే ఆలౌట్ అయింది. సిరాజ్, అర్షదీప్ చెరోనాలుగు వికెట్లుతీసారు. 161 పరుగుల లక్ష్యంతో బరిలోకి వచ్చిన భారత్ 2.5 ఓవర్లలో 21పరుగులకే మూడు వికెట్లు నష్టపోయింది.

జట్టుస్కోరు 60 పరుగులవద్ద సూర్య 13పరుగులకే ఔట్ కావడంతో భారత్ ఇబ్బందుల్లోపడింది. వికెట్లు పడుతున్నా కెప్టెన్ హార్దిక్ పాండ్య 18 బంతుల్లో 30 పరుగులుచేసి నాటౌట్‌గానిలిచాడు. దీపక్ హుడా తొమ్మిదిపరుగులుచేసాడు.

తొమ్మిది ఓవర్లలో నాలుగు వికెట్లనష్టానికి 74 పరుగులుచేసింది. అప్పుడే వర్షంకురవడంతో మ్యాచ్ నిలిచిపోయింది. తొలి టి20 వర్షం కారణంగారద్దుకావడం, మూడోటి20 డక్‌వర్త్ లూయిస్ నిబంధనలతో టైగా ముగియడం, రెండో టి20లో 65 పరుగులతేడాతో విజయం సాధించిన భారత్ సిరీస్‌ను 1:0తో కేవసంచేసు కుంది. చివరి ఓవర్‌లో భారత్ ఒక్కపరుగు తక్కువచేసినా సిరీస్ సమం అయ్యేది.



## సౌదీచేతిలో అర్జెంటీనా ఓటమి
### లియోనల్‌మెస్సీ గోల్‌చేసినా తప్పని షాక్

**దోహా:** ఫిఫా ప్రంచకప్ 2022 పోటీల్లో హాట్‌ఫేవరేట్‌గా బరిలోకి దిగిన లియోనల్‌మెస్సీ సార్థ్యంలోని అర్జంటీనాకు ఊహించని షాక్ ఎదురయింది టోర్నీ ఆరంభ మ్యాచ్‌లోనే ఆజట్టుకు ప్రపంచ 51వ ర్యాంకర్ సౌదీ ఆరేబియా షాక్ ఇచ్చింది. లుసాలీ స్టేడియంలో మంగళవారంజరిగిన మ్యాచ్‌లో సౌదీ జట్టు 2:1 తేడాతో అర్జంటీనాను ఓడించింది. ఫుట్‌బాల్‌చరిత్రలోనే అర్జంటీనాపై సౌదీ అరేబియాకు ఇదే తొలి విజయం. ఈమ్యాచ్‌కుముందు ఇరుజట్లు నాలుగుసార్లుపోటీపడినా రెండుసార్లు అర్జంటీనా గెలిచింది. రెండుమ్యాచ్‌లు డ్రా అయ్యాయి. ఇక అర్జంటీనా స్ట్రైకర్ లియోనల్ మెస్సీ మెరిసినా ఆజట్టుమాత్రం విక్టరీ సాధించలేకపోయింది. గ్రూప్‌సిలోభాగంగాజరిగిన ఈమ్యాచ్‌లో అర్జంటీనా విజయం సాధిస్తే ఇటలీ రికార్డునుసమంచేసింది. 2019నుంచి తాజా మ్యాచ్‌వరకూ వరుసగా 36 మ్యాచ్‌లు గెలిచిన అర్జంటీనా చివరకు తమకంటే తక్కువస్థాయి ఉన్న సౌదీచేతిలో ఓడింది. మ్యాచ్ ప్రారంభం అయిన తొమ్మిదవ నిమిషంలోనే అర్జంటీనా గోల్‌కొట్టింది. దిగ్గజప్లేయర్ లియోనల్ మెస్సీ పెనాల్టీకిక్‌ను గోల్‌గా మలిచి అర్జంటీనా ఖాతాతెరిచాడు. తర్వాతకూడా పూర్తి పట్టుసాధించిన అర్జంటీనా ఫస్టాఫ్‌లో 1:0తో లీడ్‌లోనిలిచింది. సెకండాఫ్‌లో సౌదీ గట్టి ప్రతిఘటన ఇచ్చింది. 467వ నిమిషంలో సౌదీ ప్లేయర్ అల్‌షెహ్రీ గోల్‌కొట్టి స్కోరును సమంచేసాడు. 57వ నిమిషంలో సౌదీప్లేయర్ సలీమ్ ఆల్ దవాసరి మరోగోల్‌కొట్టి 2:1తో ఆధిక్యం తెచ్చాడు. తర్వాత అర్జంటీనా ఎంత చేసినా సౌదీ ఆటగాళ్లు ఛాన్స్ ఇవ్వలేదు. సౌదీ డిఫెన్స్ కట్టడిచేసింది. గోల్‌చేసే ఛాన్స్ ఇవ్వలేదు. ఈమ్యాచ్‌లో మెస్సీగోల్‌ద్వారా ప్రపంచకప్‌లోక్రిస్టియానో రొనాల్డో గోల్స్‌ను సమంచేసాడు. రోనాల్డో ఏడుగోల్స్‌చేసాడు. 2006నుంచి ప్రపంచకప్ ఆడుతున్న మెస్సీకి ఇది 20వ ప్రపంచకప్‌మ్యాచ్. అర్జంటీనా తదుపరి మ్యాచ్ ఆదివారం మెక్సికోతో ఆడుతుంది.

## టి20 విజేతకు వన్డేసిరీస్ ఓటమి పరాభవం
### మూడు వన్డేలను క్లీన్‌స్వీప్‌చేసిన ఆస్ట్రేలియా




**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్ విజేత ఇంగ్లండ్ ఆస్ట్రేలియా పర్యటనను ఓటమితో ముగించింది. టి20 ప్రపంచకప్‌కోసం వచ్చిన ఇంగ్లండ్ టి20 సిరీస్‌తోపాటు టి20 ప్రపంచకప్‌ను గెలిచింది. కానీ మూడు వన్డేసిరీస్‌లో మాత్రం ఘోరపరాజయం చవిచూసింది. మూడు మ్యాచ్‌ల్లో చిత్తుగాఓడింది. మూడు వన్డేల్లో ఆస్ట్రేలియాకు కనీసపోటీ ఇవ్వలేకపోయింది. మంగళవారం జరిగిన చివరి వన్డేలో సమిష్టిగా విఫలం అయిన ఇంగ్లండ్ డక్‌వర్త్‌లూయిస్ పద్దతిలో 221 పరుగుల భారీ తేడాతో ఓటమి పాలయింది. ఈమ్యాచ్‌కు వర్షం అంతరాయం కలగడంతో 48 ఓవర్లకు అంపైర్లు మ్యాచ్‌కుదించారు. టాస్‌ఓడి బ్యాటింగ్‌చేసిన ఆసీస్ 48 ఓవర్లలో ఐదు వికెట్లకు 355పరుగులుచేసింది. ఓపెనర్లుట్రావిస్ హెడ్ 130 బంతుల్లో 16 ఫోర్లు నాలుగు సిక్సలతో 152చేస్తే, డేవిడ్ వార్నర్ 102 బంతుల్లో 8 ఫోర్లు రెండు సిక్సలతో 106 పరుగులుచేసాడు. ఈ సెంచరీతో వార్నర్ రెండున్నరేళ్ల నిరీక్షణకు తెరపడింది. ఇంగ్లండ్ బౌలర్లలో ఓలిస్టోన్ ఒక్కడే నాలుగు వికెట్లుతీసాడు. లియామ్‌డాసన్ ఒక వికెట్‌తీసాడు. లక్ష్యఛేదనలో ఇంగ్లండ్ 31.4 ఓవర్లలో 142 పరుగులకు ఆలౌట్ అయింది. జేసన్‌రాయ్33, జేమ్స్ విన్స్ 22 టాప్ స్కోరర్లుగా నిలిచారు. ఈ సక్సెస్‌తో ఆసీస్ 3:0తో సిరీస్‌ను కైవసంచేసుకుంది సెంచరీ హీరోట్రావిస్ హెడ్‌కు మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్ దక్కగా డేవిడ్‌వర్నర్‌కు మ్యాన్ ఆఫ్‌ది సిరీస్ లభించింది.

## ఐపిఎల్ వేలం తేదీ మార్చాలని
# బిసిసిఐపై ఒత్తిడి

**కొచ్చి:** ఐపిఎల్‌ఫ్రాంచైజీలు మినీవేలానికి సిద్ధం అవుతున్నాయి. ఇప్పటికే ఆటగాళ్ల రిటైన్, రిలీజ్ ప్రక్రియను పూర్తిచేసిన పది ఫ్రాంచైజీలు వేలంలో ఎవరిని సొంతంచేసుకోవాలనే విషయమై కసరత్తులుచేస్తున్నాయి. మినీవేలం డిసెంబరు 23న కొచ్చిలో జరుగనుండగా మెజార్టీ ఫ్రాంచైజీలు ఇపుడు వేలం తేదీని మార్చాలని బిసిసిఐని కోరనున్నాయి. 25న క్రిస్మస్ ఉండటంతోఫ్రాంచైజీలకు విదేశీ సహాయక సిబ్బంది 23వ తేదీ అందుబాటులోకి రారు. అందువల్ల వేలం తేదీ రీషెడ్యూలుచేయాలని ఫ్రాంచైజీలు బిసిసిఐని కోరతాయని సమాచారం. మినీ వేలం తేదీని మారిస్తే తమ సహాయక సిబ్బందిలో ఎక్కువగా అందుబాటులో ఉంటారని, ఫ్రాంచైజీలు చెపుతున్నాయి. వేలం తేదీ మార్పు విషయమై ఫ్రాంచైజీలు అభ్యర్థిస్తే బోర్డు సానుకూలంగా స్పందించే అవకాశం ఉంది. వేలాన్ని కాస్తముందుకానీ జనవరి తొలివారాంలోకానీ నిర్వహించాలని కోరుతున్నారు. ఐపిఎల్ వేలంలో సామ్‌కరన్, కేన్ విలియమ్సన్, బెన్‌స్టోక్స్, అలెక్స్ హేల్స్, ఆదిల్‌రషీద్ లాంటి స్టార్ ఆటగాళ్లు తమ అదృష్టం పరీక్షించుకోనున్నారు. ఇంగ్లండ్ టి20 ప్రపంచకప్ గెలవడంలో కీలకంగా ఉన్న సామ్‌కరన్‌కోసం ఫ్రాంచైజీల్లో పోటీ తప్పదు. 163 మందినిరిటైన్‌చేసుకున్న ఐపిఎల్ ఫ్రాంచైజీలు 85 మందిని వేలానికి విడుదలచేసాయి. గత ఏడాదిరెండురోజులు జరిగిన వేలం ఈసారి ఒక్కరోజులోనే జరుగుతుంది. వచ్చేసీజన్‌లో హోంగ్రౌండ్ అడ్వాంటేజ్ దేశీయ జట్లకు మేలుచేస్తుంది.

## టి20 ప్రపంచకప్‌కు ఇకపై 20 జట్లు పోటీ



**న్యూఢిల్లీ:** టి20 ప్రపంచకప్ మరోసారి వార్తల్లోనిలిచింది. వచ్చే టి20 ప్రపంచకప్‌లో మొత్తం 20 జట్లు పాల్గొంటున్నాయి. 20 జట్లను నాలుగుగ్రూపులుగా వేరుచేసి టోర్నీని నిర్వహిస్తారు. ఐసిసి కొత్తఫార్మాట్ వివరాలను వెల్లడించింది. టి20 ప్రపంచకప్‌కోసం 12 జట్లు ఇప్పటికే బెర్తులు ఖరారుచేసుకున్నాయి. మిగిలిన 8 జట్లను రీజినల్‌క్వాలిఫయింగ్ మ్యాచ్‌ల ద్వారా ఎంపికచేస్తారు. 2021, 2022లోజరిగిన టి20 కప్‌ల్లో క్వాలిఫయర్ మ్యాచ్‌ల అనంతర ంసూపర్12 దశను నిర్వహించారు. వచ్చే టి20 టోర్నీలో మరో దశకూడా చేర్చారు. మొత్తం 20 జట్లను నాలుగు గ్రూపులుచేస్తారు. ఒక్కోగ్రూపులో తొలిరెండుస్థానాల్లోనిలిచినజట్లు సూపర్8 దశకు చేరతాయి. ఇక్కడినుంచి సిసలైన పోరు కొనసాగుతుంది. సూపర్ 8 స్టేజిలో ఎనిమిది జట్లు నాలుగేసి చొప్పున రెండుగ్రూపులుగా విడిపోయి తలపడతాయి. ఈ రెండుగ్రూపుల్లో తొలిరెండుస్థానాల్లోనిలిచినజట్లు సెమీస్‌కువెళతాయి. సెమీఫైనల్‌లో గెలిచేరెండుజట్లు ఫైనల్‌లో ఉంటాయి. ఇప్పటివరకూ 12 జట్లు బెర్త్‌లు ఖరారుచేసుకున్నా, ఆతిథ్య దేశాలుగా వెస్టిండీస్, యుఎస్‌ఎలు తొలిరెండుస్థానాల్లో ఉన్నాయి. ఇటీవల ముగిసిన టి20 ప్రపంచకప్‌సూపర్12 స్టేజ్‌నుంచి టాప్ ఎనిమిదిజట్లు 2024 వరల్డ్‌కప్‌కు నేరుగాచోటు దక్కించుకున్నాయి. ఐసిసి టి20 ర్యాంకింగ్స్ ఆధారంగా ఆఫ్ఘనిస్తాన్ బంగ్లాదేశ్‌జట్లు కూడా ఈ టోర్నీలో స్థానం సాధించాయి. మిగిలిన 8 స్థానాలు కోసం జట్లను రీజినల్ క్వాలిఫయింగ్ మ్యాచ్‌లద్వారా ఎంపికచేస్తారు. మొన్నటి టి20 ప్రపంచకప్‌లో వెనుకబడ్డజట్లు మరికొన్ని జట్లు క్వాలిఫైరౌండ్‌లో పనితీరు ఆధారంగా టోర్నీకి ఎంపికవుతాయి.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 22:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. చైనాలో మరోసారి కరోనా విస్తరణ, ఆసియా మార్కెట్ల ప్రతికూల సంకేతాలతో దేశీయ ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. మరోవైపు చమురు ధరలు 90 డాలర్ల దిగువకు చేరడం కూడా సానుకూలంశంగా మారింది. అయినప్పటికీ గత మూడు రోజుల నష్టాలకు చెక్ పెట్టి సెన్సెక్స్ ఆరంభంలో లాభాలతో ట్రేడయింది. అదే ధోరణి రోజంతా పటిష్టంగా కొనసాగి చివరికి సెన్సెక్స్ 275 పాయింట్లు లాభపడి 61,419 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 85 పాయింట్లు పెరిగి 18,244 పాయింట్ల వద్ద ముగిసింది. ఐటి, మెటల్, ప్రభుత్వ రంగ బ్యాంకులతో పాటు దాదాపు అన్ని రంగాల సూచీలు లాభపడ్డాయి. రియాల్టీ రంగం ఒత్తిడిని ఎదుర్కొంది. ఇండస్ ఇండ్ బ్యాంకు, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎన్‌టిపిసి, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, అల్ట్రాటెక్ సిమెంట్, గ్రాసిం ఇండియా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. నెస్లే ఇండియా, బిపిసిఎల్, కోటక్ మహీంద్రా బ్యాంకు, భారతీఎయిర్‌టెల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ 12 పైసలు పెరిగి రూ.81.67 వద్ద స్థిరపడింది. కేన్సర్ ఔషధం నిమిత్తం ఫైజర్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు గ్లెన్‌మార్క్ ఫార్మా వెల్లడించింది. దీంతో ఈ సంస్థ షేరు 2.68 శాతం పెరిగి రూ.422.70 వద్ద నిలిచింది. పేటీఎం షేరు విలువ మంగళవారం కూడా 11.44 శాతం క్షీణించి రూ.475.55 వద్ద నిలిచింది.




భవిష్యత్తులో జియోఫైనాన్స్ నుంచి ఫిన్‌టెక్ సంస్థలు తీవ్ర పోటీ ఎదుర్కొనే అవకాశం ఉండదన్న వార్తలే ఈ నష్టాలకు కారణమనినిపుణులు వెల్లడించారు.

## ఒటిటిలకు లైసెన్స్ ఉండాలి: కోయ్

**న్యూఢిల్లీ, నవంబరు 22:** వాట్సాప్, సిగ్నల్, టెలిగ్రామ్ వంటి కమ్యూనికేషన్ ఒటిటిలకూ లైసెన్స్ ఉండాలని టెలికం ఆపరేటర్ల సంఘం కోయ్ కోరింది. ఆయా కమ్యూనికేషన్ సర్వీసులు టెలికం కంపెనీలకు పరిహారం చెల్లించేలా నిబంధనలు ఉండాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు టెలికం ముసాయిదా బిల్లు రూపకల్పనలో భాగంగా ఒటిటి కమ్యూనికేషన్ సేవలను ఎలా నిర్వచించాలన్న దానిపై కొన్ని సూచనలు చేసినట్లు కోయ్ డైరెక్టర్ జనరల్ ఎస్‌పి కొచ్చర్ తెలిపారు. ఆదాయంలో వాటా పంపకం విషయంలో నిబంధనలు రూపొందించాలని కోరినట్లు తెలిపారు. డేటా వినియోగం ఆధారంగా ఆదాయ పంపకాన్ని భవిష్యత్తులో అన్ని కేటగిరీల ఒటిటిలకూ వర్తించచేయాలని విన్నవించినట్లు చెప్పారు. ఒటిటిలు కూడా నెట్‌వర్క్ ఆపరేటర్లలానే వాయిస్, విడియో, టెక్ట్స్ సేవలను అందిస్తున్నాయని, కానీ వాటికి ఎలాంటి లైసెన్స్ గానీ, లైసెన్స్ నిబంధనలు గానీ వర్తించడం లేదని కాయ్ వాదిస్తోంది. వాటికీ టెలికం కంపెనీల తరహాలో లైసెన్స్ ఉండాలం



టోంది. పన్నులు, సుంకాల రూపంలో 30శాతం ఆదాయాన్ని తాము ప్రభుత్వానికి చెల్లిస్తుండగా, ఒటిటి ప్లేయర్లు నయా పైసా కూడా చెల్లించడం లేదని చెబుతోంది. కాబట్టి ఒకే తరహా సేవలందిస్తున్న వాటన్నింటికీ ఒకే తరహా నిబంధనలు ఉండాలని ముందు నుంచీ చెబుతోంది. ప్రైవేట్ టెలికం ఆపరేటర్లు అయిన జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా కాయ్‌లో సభ్యులుగా ఉన్నాయి.

## ఉద్యోగులకు గూగుల్ ఉద్వాసన!

**ముంబై, నవంబరు 22:** ప్రస్తుత క్లిష్ట వ్యాపార వాతావరణంలో గూగుల్ 6శాతం మంది ఉద్యోగులను వదులుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ఈ క్రమంలో దాదాపు 10వేల మంది తమ ఉద్యోగాలను కోల్పోనున్నారు.




తొలగించాల్సిన ఉద్యోగులను ఎంపిక చేసేందుకు గూగుల్ ర్యాంకింగ్ సిస్టమ్‌ను ఉపయోగిస్తుంది. ఇది ఉద్యోగుల పనితీరును కంపెనీ ఇచ్చే ర్యాంకింగ్ విధానం. ఆల్ఫాబెట్ ఎదుర్కొంటున్న టఫ్ మార్కెట్ పరిస్థితుల కారణంగా ఉద్యోగులను తగ్గించాలనే ఒత్తిడి ఆర్థికంగా పెరుగుతోంది. పేలవంగా పని చేస్తున్న ఉద్యోగులను గుర్తించి తొలగించాలని గూగుల్ నిర్ణయించింది. దీని కోసం ర్యాంకులు ఇవ్వాల్సిందిగా గూగుల్ తన మేనేజర్లను కోరినట్లు సమాచార నివేదిక పేర్కొంది. పనితీరు ఆధారంగానే తొలగింపులు చేయాలని ఉన్నత అధికారులు నిర్ణయించారు. గూగుల్ గత త్రైమాసికంలో నియామకాల్లో భారీ పెరుగుదలను నమోదుచేసింది. అయితే నిపుణులు మాత్రం పెరిగిన వర్క్‌ఫోర్స్‌తో పాటు జీతాల గురించి గూగుల్‌ను హెచ్చరిస్తున్నారు. బిలియనీర్ యాక్టివిస్ట్ ఇన్వెస్టర్ క్రిస్టోఫర్ హోన్ మాట్లాడుతూ, మిగిలిన పరిశ్రమలతో పోలిస్తే గూగుల్ ఉద్యోగులకు చాలా ఎక్కువ జీతం ఇస్తోందని పేర్కొన్నారు. వాస్తవ అవసరాన్ని మించి నియామకం జరిగిందని ఆయన అన్నారు. ఈ యేడాది చివరి త్రైమసికంలో నియామకాలు నెమ్మదిస్తాయిన ఇప్పటికే గూగుల్ వెల్లడించింది. అయితే ప్రస్తుత ఆర్థిక వ్యవస్థలోని వాస్తవ పరిస్థితులు కంపెనీ సాధారణంగా ఊహించిన దాని కంటే మూడు రెట్లు అధికంగా తొలగింపులు ఉంటాయని తెలుస్తోంది.

## ఆన్‌లైన్ గేమింగ్‌పై 28% జిఎస్‌టి

**న్యూఢిల్లీ, నవంబరు 22:** ఆన్‌లైన్ గేమింగ్‌పై 28శాతం జిఎస్‌టి విధించాలని ఆర్థిక మంత్రులతో కూడిన ప్యానెల్ మరోసారి సిఫారును చేయనుంది. నైపుణ్యంతో కూడిన ఆటైనా, ఛాన్స్ మీద ఆధారపడే గేమ్ అయినా సరే గరిష్ట జిఎస్‌టి విధించాలని మంత్రి మండలి ప్రతిపాదించనుందని సంబంధిత



వర్గాలు తెలిపాయి. అలాగే జిఎస్‌టి లెక్కింపు విధానంలోనూ కొన్ని మార్పులు చేసినట్లు తెలిపింది. మంత్రుల బృందం నివేదిక దాదాపు ఫైనల్‌అయ్యిందని, త్వరలోనే జిఎస్‌టి కౌన్సిల్‌కు సమర్పించనున్నారని తెలి సింది. ఆన్‌లైన్ గేమింగ్‌పై ప్రస్తుతం 18శాతం జిఎస్‌టి విధిస్తున్నారు. ఆన్‌లైన్ గేమింగ్‌లో పాల్గొనే ఆటగాడు చెల్లించే ప్రవేశ రుసంతో పాటు పూర్తి విలువపై జిఎస్‌టి వర్తిస్తోంది. అయితే జిఎస్‌టి 28శాతానికి పెంచాలని జూన్‌లో మేఘాలయ ముఖ్యమంత్రి కన్రాడ్ సంగ్మా నేతృత్వంలోని బృందం సిఫారసు చేయగా, నివేదికను పునః సమీక్షించాలని జిఎస్‌టి మండలి మంత్రుల బృందానికి సూచించింది. దీంతో అటార్నీ జనరల్‌తో పాటు ఆన్‌లైన్ గేమింగ్ ఇండస్ట్రీకి చెందిన భాగస్వామ్యపక్షాల నుంచి అభిప్రాయాలను సేకరించింది. అందుకు అనుగుణంగా నివేదిక రూపొందించింది. ఈ నివేదికలో ఆన్‌లైన్ గేమింగ్‌ను గేమ్స్ ఆఫ్ స్కిల్, గేమ్స్ ఆఫ్ ఛాన్స్‌గా మంత్రుల బృందం వర్గీకరించింది. అయినప్పటికీ రెండు రకాల గేమింగులపైనా 28శాతం జిఎస్‌టి విధించాలని నివేదికలో పేర్కొన్నట్లు తెలిసింది. అయితే లెక్కింపు విషయంలో కొంతమేర ఊరట కల్పించినట్లు మాత్రం విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

## వాణిజ్యం

**ముంబై, నవంబరు 22:** ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ కేన్స్ టెక్నాలజీ షేర్లు మంగళవారం విజయవంతంగా లిస్టయ్యాయి. భారీ ఒడుదుడుకుల్లో అరంగేట్రం చేసిన ఐపిఒ మార్కెట్ అస్థిరతలను పక్కనబెట్టి మంచి లాభాలను తెచ్చిపెడుతోంది. ఈ క్రమంలో స్టాక్ తన ఇష్యూ ధర అయిన రూ.587 కంటే 32శాతం ప్రీమియంతో లిస్ట్ చేయబడింది. ప్రీమియం ధరకు లిస్ట్ అయిన స్టాక్ ఎన్‌ఎస్‌ఇలో 778 రూపాయల వద్ద, బిఎస్‌ఇలో 775 రూపాయల వద్ద తన ట్రేడింగ్ ప్రారంభించింది.

## కేన్స్ టెక్నాలజీ లిస్టింగ్ ఖేష్

గడచిన నెలరోజుల్లో దాదాపు అరడజను కంపెనీలు తమ ఐపిఒలను మార్కెట్లోకి తీసుకురాగా అందులో విజయవంతంగా నిలిచిన వాటిలో ఇది కూడా ఒకటి. మైసూరుకు చెందిన కంపెనీ రూ.858 కోట్ల ఐపిఒ 34.16 సార్లు సబ్‌స్క్రైబ్ చేయ బడింది. కేన్స్ టెక్నాలజీ దేశవ్యాప్తంగా కర్ణాటక, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, తమిళనాడు, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో ఎనిమిది మాన్యుఫ్యాక్ష రింగ్ కేంద్రాలను కలిగి ఉంది. 2021లో ఎలక్ట్రానిక్స్ సిస్టమ్ డిజైన్, తయారీ మార్కెట్ దాదాపు 2.65 లక్షల కోట్ల రూపాయలుగా ఉంది. అయితే ఇది 2026లో 9,96,300 కోట్ల రూపాయలకు చేరుకుంటుందని అంచనా. అందు వల్ల కంపెనీ వ్యాపారానికి భవిష్యత్తులో మరింత డిమాండ్ పెరుగుతున్నందున కంపెనీ ముఖ్య బలం దాని పోర్ట్‌ఫోలియోతో కూడిన విభిన్న వ్యాపార నమూనా, పరిశ్రమ నిలువు, ప్రత్యేకించి రక్షణ, మార్క్యూ కస్టమర్ బేస్‌తో దీర్ఘకాలిక సంబంధాలని మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. ఇవి కంపెనీకి




మంచి లాభాలను తెచ్చిపెట్టడంతో పాటు వ్యాపారాన్ని మరింతగా పెంచుతుందని తెలుస్తోంది.

## బ్రెజిల్‌లో 'కూ' యాప్ దూకుడు

**ముంబై, నవంబరు 22:** గత కొన్ని రోజులుగా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్విట్టర్‌లో గందరగోళం నెలకొంది. ఈ కారణంగా దానికి దూరమవుతున్న వినియోగదారులు భారతీయ కంపెనీకి దగ్గరవుతున్నారు. ఇప్పుడు 'కూ' విదేశాల్లో కూడా బాగా పాపులర్ అవుతూ ప్రజలకు బాగా దగ్గరవుతోంది. కూ యాప్ బ్రెజిల్ మార్కెట్లో లాంచ్ అయిన 48 గంటల్లోనే 10 లక్షల మంది డౌన్‌లోడ్ చేసుకోవడం దీనికి నిదర్శనంగా నిలుస్తోంది. అంతర్జాతీయ కంపెనీకి మేమేం తక్కువకాదంటూ ముందుకు సాగుతోంది. అనేక ప్రపంచ భాషల్లో ప్రారంభించడం ద్వారా అంతర్జాతీయంగా తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని కూ లక్ష్యంగా పెట్టుకుంది. భారతదేశంలోని బహుభాషా మైక్రో-బ్లాగింగ్ ప్లాట్‌ఫారమ్ అయిన కూడా యాప్ బ్రెజిల్‌లో పోర్చుగీస్ భాషతో ప్రారంభించబడిందని కంపెనీ తెలిపింది. ప్రస్తుతం యాప 11 ఒరిజినల్ భాషల్లో తన సేవలను అందిస్తోంది. తమ సేవలకు విశేష స్పందనరావడంపై కూ సిఇఒ, సహ వ్యవస్థాపకుడు అప్రమేయ రాధాకృష్ణ హర్షం వ్యక్తం చేస్తున్నారు. గూగుల్ ప్లే స్టోర్, ఆపిల్ స్టోర్‌లో యాప్ అందుబాటులో ఉంది. స్థానిక భాషల్లో మాట్లాడే ప్రజల సమస్యలకు రానున్న కాలంలో




పరిష్కరించేందుకు కంపెనీ ప్రయత్నాన్ని కొనసాగిస్తుందని తెలిపారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.